నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
ఆదివారం 23 జూలై 2023

ఓటర్లలో చైతన్యాన్ని పెంపొందించండి : కమిషనర్ షేక్‌రిజ్వాన్‌బాషా

నవతెలంగాణ-వరంగల్



ఓటర్లలో చైతన్యాన్ని పెంపొందించాలని ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో బిఎల్ఓ సూపర్‌వైజర్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు సంబంధ అంశాలైన ఫిర్యాదులు, పరిష్కారాలకు ఈ నెల 27 లోపు చివరి గడువని వాటిని పూర్తి చేసి సమర్పించాలని,పోలింగ్ శాతం పెరగడానికి ఓటర్లను చైత న్యం చేస్తూ ఓటు విలువను తెలియజేసేలా ప్రచారం కల్పించాలన్నారు. గత ఎన్నికల్లో తక్కువ పోలింగ్ శాతం నమోదైన కేంద్రాల ను గుర్తించి పోలింగ్ శాతం పెరిగేలా చూడాలఅన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ రవి పాల్గొన్నారు.

సెకండ్ల వ్యవధిలో బైక్ అపహరణ

నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా




హన్మకొండ ఎక్సైజ్ కాలనీ సర్క్యూట్ గెస్ట్ హౌస్ క్రాస్ రోడ్ వద్ద సెకండ్ల వ్యవధిలో బైక్ అపహరణకు గురైన సంఘటన చోటు చేసుకుంది. హన్మకొండ భవానీనగర్‌కు చెందిన గూడెపు స్వామి ఈ నెల 10వ తేదీన సాయంత్రం ఎక్సైజ్ కాలనీ రోడ్ సర్క్యూట్ గెస్ట్ హౌస్ మీదుగా హన్మకొండకు వెళుతూ మూత్ర విసర్జనకు బైక్ రోడ్ ప్రక్కకు ఆపి ఫోన్ మాట్లాడుతుండగా గుర్తు తెలియని వ్యక్తి సెకండ్ల వ్యవధిలో ఏపీ 36 ఆర్ 6257 బైక్ అపహరించి హన్మకొండ వైపు వెళ్లడం జరిగింది. ఈ సంఘటన ఏసీపీ ఆఫీస్‌కు కూతవేటు దూరంలోనే జరిగింది. బాధితుడి ఫిర్యాదు మేరకు సుబేదారి సీఐ ఎంఏ.షుకురు ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలో సీసీ పుటేజ్ పరిశీలిస్తున్నట్లు సుబేదారి ఎస్ఐ రాజు, కానిస్టేబుల్ ఉమేష్‌లు తెలిపారు.

బీఆర్ఎస్‌లో అసహనం..

పార్టీశ్రేణుల్లో ఆందోళన

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి :

అధికార బిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలు, నేతల్లో అసహనం పెరుగుతుందా? అంటే నిజమే.. పెరుగుతుందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సిట్టింగులు తరుచూ ఆగ్రహం వ్యక్తం చేస్తుండడం పలు వివాదాలకు కేంద్రంగా మారింది. వరంగల్ ఉమ్మడి జిల్లాలో వరంగల్ తూర్పు, పరకాల ఎమ్మెల్యేలు ఇటీవలి కాలంలో వివాదాలకే కేంద్రబిందువుగా మారిన విషయం విదితమే. మీడియాపై ఆగ్రహం వ్యక్తం చేయడం పరిపాటిగా మారింది. ఎమ్మెల్యేలు చేస్తున్న వ్యాఖ్యలు సహజంగానే పార్టీ శ్రేణులపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. మీడియా ప్రతినిధులపై రంకెలు వేయడం వల్ల అదే శైలిలో వారి అనుచరులు సైతం వీరంగం చేసే అవకాశాలు కల్పిస్తున్నారు. దీని ప్రభావం ఇప్పుడు తెలియకపోయినా సమీప భవిష్యత్తులో పార్టీపై ఈ ప్రభావం పడుతుందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో అసమ్మతి నేతలు ఎమ్మెల్యేపై ఫిర్యాదు చేసిన క్రమంలో జరిగిన చర్చల అనంతరం మీడియా వక్రీకరించిందని నెపం మోపడం చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అధికార బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతల వ్యవహారశైలి పార్టీ శ్రేణులకు మింగుడుపడడం లేదు. సిట్టింగ్ ఎమ్మెల్యేలు, బిఆర్ఎస్ నేతల్లో అసహనం పెరగడం, ఎదుటివారిపై అకారణంగా ఆరోపణలు చేయడం పరిపాటిగా మారింది. సిట్టింగ్ ఎమ్మెల్యేలు ప్రధానంగా మీడియాపై వేస్తున్న రంకెలు వివాదాలకు దారితీస్తున్నాయి. శాసనసభ ఎన్నికలు



సమీపిస్తున్న కొద్ది బిఆర్ఎస్ నేతల్లో అసహనం పెరగడం దేనికి సంకేతం ? అనేది చర్చనీయాంశంగా మారింది. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఒక ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి సెల్‌ఫోన్ గుంజి పడేసే ప్రయత్నం చేయడం వివాదంగా మారిన విషయం విదితమే. ఈ విషయం మంత్రి, పార్టీ అధిష్టానం వరకు వెళ్లి అక్కడి నుండి వెంటనే సమస్యను పరిష్కరించాలని వచ్చిన ఆదేశాల మేరకు బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ నేతృత్వంలో సమస్యను పరిష్కరించిన విషయం తెలిసిందే. తాజాగా వర్ధన్నపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు పార్టీ టికెట్ ఇవ్వొద్దంటూ అసమ్మతి నేతలు మంత్రి దయాకర్‌రావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌లకు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారం వెనుక పెద్దల హస్తం వుందన్న ప్రచారం జరగడంతో ఈ వ్యవహారానికి తెరదింపడానికి వెంటనే మంత్రి స్పందించి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని రంగంలోకి దింపి చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని కోరడంతో 'పెద్ది' వ్యవహారాన్ని చక్కదిద్దారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఇటీవల ఆత్మకూరు మండలంలో ఒక కార్యక్రమంలో వృత్తిరీత్యా పాల్గొన్న విలేకరి పట్ల అనుచితంగా మాట్లాడడం వివాదంగా మారింది. సదరు విలేకరి సెల్‌ఫోన్ లాక్కొండి అంటూ ఎమ్మెల్యే వ్యాఖ్యానించడం పట్ల అక్కడున్న విలేకరులు ఖంగుతిన్నారు. దీంతో ఎమ్మెల్యే అనుచరులు లాక్కొనే ప్రయత్నం చేయడం విస్మయాన్ని కలిగించింది. ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో ఎమ్మెల్యే వ్యవహారశైలి చర్చనీయాంశంగా మారింది.

మీడియా వక్రీకరించింది..

వర్ధన్నపేట నియోజకవర్గంలోని అసమ్మతి వర్గ నేతలంతా మూకుమ్మడిగా సిట్టింగ్ ఎమ్మెల్యే, వరంగల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు అరూరి రమేష్‌కు పార్టీ టికెట్ ఇవ్వొద్దని మంత్రి దయాకర్‌రావుకు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌లకు ఫిర్యాదు చేసిన విషయం విదితమే. పార్టీ నాయకత్వం హెచ్చరించిన నేపథ్యంలో జిల్లా మంత్రి దయాకర్‌రావు సూచన మేరకు ఎమ్మెల్యే 'పెద్ది' రంగంలోకి దిగి ఇరు వర్గాలతో చర్చలు జరిపి పరిస్థితిని చక్కదిద్దారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేకు, మాకు ఎలాంటి విభేధాలు లేవని, బిఆర్ఎస్‌లో ఐక్యతకు భంగం కలిగించేలా కొందరు కుట్ర చేస్తున్నారని, మీడియా వక్రీకరించిందని వ్యాఖ్యానించడం గమనార్హం. అసమ్మతి నేతలు నేరుగా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన విషయాన్ని మీడియా ప్రచురించడం కూడా తప్పేనన్నట్లుగా బిఆర్ఎస్ నేతలు వ్యవహరించడం చర్చకు దారితీసింది. రోజురోజుకు అధికార బిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలు, నేతల నోటి దురుసుతనం ప్రతిపక్షాలకు అందించే అస్త్రాలుగా మారనున్నాయి. సంయమనం పాటించాల్సిన ఎమ్మెల్యేలే నోరు జారితే పరిస్థితి చేయి దాటే అవకాశాలుంటాయని రాజకీయ పండితులు చెబుతున్నారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు తమ పరిధిలో తాము వుంటేనే భవిష్యత్తులో వాతావరణం తమకనుకూలంగా మారే అవకాశముంటుందని అంచనా వేస్తున్నారు.

వర్గ పోరాటాలే దేశానికి దిక్సూచి

సీపీఎం రాష్ట్ర నాయకుడు బండారు రమేష్



నవతెలంగాణ-హసన్‌పర్తి

భారతదేశంలోని ఉన్న సకలసమస్యల పరిష్కారానికి వర్గపోరాటాలే పరి ష్కార మార్గమని సీపీఎం రాష్ట్ర నాయకుడు బండారు రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని శుభమస్తు గార్డెన్‌లో సీపీఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు పార్టీ జిల్లా కన్వీనర్ బోట్ల చక్రపాణి ప్రిన్సిపాల్ గా వ్యవహరించగా రమేష్ 'భారతకమ్యూనిస్టు పార్టీ చరిత్ర-సీపీఎం విశిష్టత' అనే అంశంపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1920లో ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో మొట్టమొదటిసారిగా భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని తీర్మానం చేసి బ్రిటిష్ వారి నుండి భారతదేశాన్ని స్వతంత్రం రావడంలో కీలకపాత్ర పోషించారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన అనేక పోరాటాలఫలితంగా భూసంస్కరణ చట్టం, పంచాయతీరాజ్ చట్టం, అటవీ హక్కుల చట్టం, సమాచారహక్కు చట్టం, గ్రామీణ ఉపాధి హామీ చట్టం వంటి అనేకపథకాలు పేద ప్రజల కోసం తీసుకురావడంలో కమ్యూనిస్టులు చేసిన పోరాటం చొరవ మరువలేనిదన్నారు. పెట్టుబడుదారి సమాజంలో పేదరికం, నిరుద్యోగం, కటిక దారిద్రం లాంటి సమస్యలు నిత్యం ఉంటాయన్నారు. నేడు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిందన్నారు. విదేశాలలో ఉన్న నల్ల డబ్బు తీసుకొచ్చి ఇక్కడున్న పేదల అకౌంట్లో 15 లక్షల రూపాయలు వేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు. దేశంలో నేడు నిరుద్యోగం, ఆకలి, రైతు ఆత్మహత్యలు, మహిళలపై ఆకతాయిలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఈ సమస్యలకు పరిష్కారం చూపకుండా ప్రజలను పక్కదారి పట్టించడం కోసం మతం, కులం, ఆచార, సంప్రదాయాల పేరుతో ప్రజల మధ్య వైశాల్యాలు సృష్టిస్తూ ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన ప్రధాన హామీలైన నిరుద్యోగ భృతి, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితబంధు, బీసీబంధు, రైతు రుణమాఫీ హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఈ సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగే వర్గ పోరాటాల ద్వారానే పరిష్కారం అవుతాయన్నారు. ఈ శిక్షణ తరగతులలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గాదె ప్రభాకర్ రెడ్డి, ఎం.చుక్కయ్య టి.ఉప్పలయ్య, వాంకుడోత్ వీరన్న, గొడుగు వెంకట్, గుమ్మడి రాజుల రాములు, దొగ్గల తిరుపతి, మంద సంపత్, కాడబోయిన లింగయ్యతో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేయాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు వివిధ శాఖలకు చెందిన అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని కలెక్టర్ పీ ప్రావీణ్య తెలిపారు. హరితహారం కార్యక్రమం లో భాగంగా ఈరోజు కలెక్టరేట్ ఆవరణలో కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు 25,95, 150 మొక్కలను నాటే టార్గెట్ ఉందని, ఇందుకు అనుగుణంగా వివిధ శాఖల అధికారులు వారి శాఖ పరిధిలో మొక్కలను నాటించే ప్రక్రియను వేగవంతం చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు జిల్లా లో వివిధ శాఖల ద్వారా 12, 43,170 మొక్కలను నాటడం జరిగిందన్నారు. ఫారెస్ట్ నర్సరీలు 12 జీ పీ నర్సరీలు 323 ఉన్నా యని ఇందులో 43,96,265 మొక్కలను పెంచార న్నారు. ఈ సీజన్ కి అలాగే వచ్చే సీజన్ కు కూడా సరిపడా మొక్కలు జిల్లా లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ వర్షాకాలం పూర్తయ్యే లోపు లక్ష్యానికి అనుగుణంగా మొక్కలను నాటడం పూర్తి అవుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకా డే, డీఆర్ డి ఓ సంపత్ రావు, ఆర్డీవో వాసు చంద్ర, తదితరులు పాల్గొన్నారు.



మంగపేట పోలీస్ స్టేషన్ సందర్శించిన ఐజి

నవతెలంగాణ-మంగపేట

మంగపేట పోలీస్ స్టేషన్‌ను మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి శనివారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఏటూరు నాగారం సబ్ డివిజన్ ఏఎస్పి సిరిశెట్టి సంకీర్త్, సిఐ రాజులు ఐజీ చంద్రశేఖర్ రెడ్డికి పుష్ప గుచ్చాలను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాంతి భద్రతలు మావోయిస్టుల కార్యకలాపాల గురించి తెలుసుకుని వారిని ఏ విధంగా ఎదుర్కోవాలో సూచించారు. వచ్చే సాధారణ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు పోలీసు సిబ్బంది సంసిద్ధంగా ఉండాలని తగిన సూచనలు ఇచ్చారు. నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలవల్ల గోదావరి ఉప్పొంగి ప్రవహిస్తున్నందున మండలంలోని ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేరవేసి ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చూసుకోవాలన్నారు. వరద తీవ్రతను గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలి అని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు తిరిగి పరిశీలించారు. ఎస్ఐ తాహిర్ బాబా, సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ-2 జి.రవికుమార్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ముందుగా ఏటురునాగరం ఏఎస్పి సిరిశెట్టి సంకీర్త్ స్వాగతం పలికారు. అనంతరం మంగపేట ఎస్ఐ తాహిర్ బాబా గౌరవ వందనం సమర్పించారు. అనంతరం స్టేషన్లోగల అన్ని వర్టికల్ పనితీరును ఐజి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి సిరిశెట్టి సంకీర్త్, సిఐ ఏటూరునాగారం రాజు, ఎస్ఐ మంగపేట తాహీర్ బాబా పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులకు చిక్కిన గంజాయి స్మగ్లర్లు

నవతెలంగాణ-ఖానాపురం

ద్విచక్ర వాహనంలో గంజాయి తరలిస్తూ ఇద్దరు వ్యక్తులు పోలీసులకు పట్టుబడిన సంఘటన మండల కేంద్రంలోని అశోక్ నగర్ లో చోటుచేసుకుంది. ఎస్సై పిట్టల తిరుపతి అందించిన వివరాల ప్రకారం శనివారం ఉదయం అశోక్ నగర్ లో పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహించగా.. అనుమానస్పదంగా ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ పోలీసులను చూసి తప్పించుకునే ప్రయత్నం చేశారని తెలిపారు. వెంటనే వెంబడించి పట్టుకొని ఆరా తీయగా స్కూటీలో రెండు కిలోల గంజాయి ఉన్నట్లు తెలిపారు. అశోక్ నగర్ లోని గుర్తుతెలియని వ్యక్తులకు సరఫరా చేస్తున్నట్లు విచారణలో తేలినట్లు తెలిపారు. అనంతరం తాసిల్దార్ సుభాషినితో పంచనామా నిర్వహించి సదరు వ్యక్తులు ములుగు మండలానికి చెందిన జంగిలి రమేష్, బీహార్ రాష్ట్రానికి చెందిన ప్రణవ్ కుమార్ గా గుర్తించినట్లు తెలిపారు. వారి వద్దనున్న రెండు కిలోల గంజాయి, ప్రయాణానికి వినియోగించిన ద్విచక్ర వాహనాన్ని, ఇద్దరి సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. అడ్డదారిలో వెళ్లి డబ్బు సంపాదనే ధ్యేయంగా మార్చుకొని అక్రమంగా గంజాయి సరఫరాకు పాల్పడుతున్నట్లు వారు తెలిపారు.



ఫాదర్ కొలంబో వైద్య కళాశాలను ఆశీర్వదించిన పోప్ దూత





నవతెలంగాణ-మట్టెవాడ

హంటర్ రోడ్డు లోని ఉరుసు గుట్ట సమీపంలో ఉన్న ఫాదర్ కొలంబో వైద్య కళాశాల, మెడికేర్ ఆసుపత్రిని క్రైస్తవ ఆధ్యాత్మిక గురువు ఇటలీ పోప్ దూత, భారత్, నేపాల్ దేశాల అంబాసిడర్ లియోపోల్డ్ జీరెల్లి శనివారం సందర్శించారు. కాజీపేట నుండి ర్యాలీగా బయలుదేరిన ఆయనకు కళాశాల వద్ద బిషప్ పీఠాధిపతి ఉడుముల బాల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. కళాకారుల నృత్యాలతో కోలటాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఫాదర్ కొలంబో వైద్య కళాశాలను ఆశీర్వదించి జ్యోతిప్రజ్వలనచేసి ప్రార్ధనలు చేశారు. కళాశాల ఆవరణలో ఏర్పాటు చేయబోయే పారామెడికల్ కలశాలకు భూమి పూజను చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఫాథర్ కొలంబో కలలుగన్న ఆశయాలను నేడు సాకారం చేస్తూ సువిశాల మైన మైదానంలో వైద్యవిద్యతోపాటు వైద్యం అందించడమే లక్ష్యంగావైద్య కళాశాల, ఆసుపత్రి సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఉడుముల బాల కష్టాన్ని మెచ్చుకున్నారు. కొలంబో ఆశయాల సాధనకోసం పనిచేయాలని పేదప్రజలు ఆసుపత్రిలో చేరితే నయంచేసి ఆరోగ్యవంతంగా చేయాలన్నారు. పేదలకు విద్యవైద్యం అందించడమే సేవ తాత్పర్యంగా పనిచేస్తూ ఫాదర్ కొలంబో ఆశలను నేరావేర్చాలన్నారు. మనుషుల్లో దయామయుడు అయిన ఆ భగవంతుడు ఉంటాడని మనుషులకి సేవచేస్తే భగవంతునికి సేవ చేసినంత పుణ్యం దక్కుతుందన్నారు. ఇక్కడి ప్రజల ప్రేమ ఆదరాభిమానాలు తనను ఆకట్టుకున్నాయని ప్రేమతో కూడిన ప్రజలకు సేవ చేసే భాగ్య కళాశాలలో విద్యనభ్యసిస్తున్న వైద్య విద్యార్థులతో పాటు మెడికేర్ ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బందికి ఇదో గొప్పఅవకాశమన్నారు. బొంబాయి అగ్రపీఠ కాపరి ఓస్వల్డ్ కార్డినల్ గ్రశియస్ మాట్లాడుతూ మహి ళలను ఆరాధించే భారతదేశంలో మహిళలను కించపరుస్తూ మణిపూర్ లో జరి గిన సంఘటన అమానవీయమైనదని ఇలాంటి సంఘటనలు పునరావత్తం జరగకుండా ప్రతి ఒక్కరూ దేవుడిని ప్రార్థించాలని అన్నారు. ప్రతి ప్రాణిపట్ల దయా మాయతో ఉండాలని సూచించారు.

గోవా థామస్ అగ్రపీఠ కాపరి ఫిలిపెరి కార్డినల్ ఫెర్రోవో మాట్లాడుతూ ఫాదర్ కొలంబో ఆశయాలు నేడు కళ్ళ ముందు కదలాడడం ఆనందంగా ఉందని ఆయన బ్రతికి ఉంటే ఈ సంబరాలను చూసి సంతోషపడేవారు అని అన్నారు. వరంగల్ బిషప్ పీఠాధిపతి ఉడుముల బాల మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి ఫాదర్ కొలంబో వైద్యకళాశాలను ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని ఫాదర్ కొలంబో ఆశయాల సాధన కోసమే కళాశాల ఆసుపత్రి పనిచేస్తుందని ఫాదర్ కొలంబో కలలు కన్నా వైద్య కళాశాలతో పాటు మెడికేర్ ఆసుపత్రిలో పేదవారికి విద్య వైద్యం అందిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమిరేట్స్ హైదరాబాద్ ఆర్చి బిషప్ తుమ్మ బాల, గాలి బాలి, వివిధ బిషప్ పీఠాధిపతులు జోసఫ్ రాజారావు, పొలిమేర జయరావ్, రాఫెల్ తటిల్, విజయ్‌కుమార్ రాయరాల, హేర్నీ డిసౌజ,వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, ఫాదర్లు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనలో మోడీ సర్కార్ వైఫల్యం

ఈ నెల 25న బాధితులకు సంఘీభావంగా సీపీఐ నిరసన

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు

నవతెలంగాణ-హనుమకొండ

కేంద్ర ప్రభుత్వం ఘోర వైఫల్యం వల్లనే మణిపూర్ లో గిరిజన మహిళలపై అమానుష ఘటనలు చోటు చేసుకున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తక్కళ్లపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ జూలై 25న మణిపూర్ ఘటన బాధితులకు సంఘీభావం ప్రకటిస్తూ దేశవ్యాప్తంగా సిపిఐ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు, జిల్లా కేంద్రాలలో ఈ నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అలాగే ఆగస్టు 7న సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు పేదలకు ఇళ్ల స్థలాలు ,ఇండ్లు,పింఛన్లు, రేషన్ కార్డులు, రైతుల రుణమాఫీ, నిరుద్యోగ భృతి తదితర అంశాలపై వేలాది మందితో చలో కలెక్టరేట్ నిర్వహించాలన్నారు. దేశంలో జాతీయ వాదం పేరుతో దళిత,గిరిజన ఆదివాసుల, మైనార్టీలపై పథకం ప్రకారం మూకదాడులు కొనసాగుతున్నాయని,మరొక పక్క ప్రజా సమస్యలపై గొంతెత్తుతున్న వారిపై కేసులు పెట్టడం జరుగుతున్నదన్నారు.

లౌకికవాదం, ప్రజాస్వామ్యం, భారత రాజ్యాంగం పైన కేంద్ర ప్రభుత్వం వచ్చిన తొమ్మిది సంవత్సరాల నుండి దాడులు నిరంతరం ఎక్కువ అవుతున్నాయని, విభిన్న సంస్కృతులు, సాంప్రదాయాలు, కుల మతాలకతీతంగా



భారత రాజ్యాంగం ప్రకారం అందరికీ విద్యా వైద్యం,కూడు,గుడ్డ, అందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు.కేంద్రం. ప్రభుత్వ రంగ సంస్థలైన దాదాపు 32 సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ రంగానికి, బడా పెట్టుబడిదారులకు అప్పగిస్తూ దేశ సంపదను కొల్లగొడుతూ ప్రజా సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వం మరిచిందని, ప్రభుత్వ రంగ సంస్థలను.. భారత రాజ్యాంగాన్ని.. కాపాడుకునేందుకు పోరాడాలని అన్నారు.ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి,మద్దెల ఎల్లేష్, మండ సదాలక్ష్మి,ఉట్కూరి రాములు,కర్రె లక్ష్మణ్, మునగాల బిక్షపతి, నకిర్తే ఓదెలు,దుప్పటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట రైల్వే జంక్షన్ లో రైల్వే డీఆర్ఎం తనిఖీలు

రైల్వే డీఆర్ఎంకు కాజీపేటలో ఘన స్వాగతం

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలోని పలు కార్యాలయాలను దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ రైల్వే డివిజన్ మేజనర్ బటేశ్వర్ కుమార్ జైన్ శనివారం తనిఖీ నిర్వహించారు. సికింద్రాబాద్ రైల్వే డివిజన్ డీఆర్ఎంగా బాధ్యతలు చేపట్టిన తరువాత మొట్టమొదటి సారిగా ఆయన కాజీపేట రైల్వే జంక్షన్ కు రైల్వే ఉన్నతాధికారులతో కలిసి సికింద్రాబాద్ నుంచి కాజీపేట రైల్వే జంక్షన్ కు ప్రత్యేక రైలులో తరలి వచ్చారు. సికింద్రాబాద్ కాజీపేట రైల్వే జంక్షన్ మధ్యలోని పలు ముఖ్య రైల్వే స్టేషన్లలో తనిఖీ చేసి సెక్షన్ లోని రైలు పట్టాలు, రైల్వే గేట్లు, బ్రిడ్జిలను ప్రత్యేక రైలు నుంచి రైల్వే సంబంధిత అధికారులతో కలిసి ఇయర్ వింతో తనిఖీ చేసుకుంటు విచ్చేశారు. కాజీపేట రైల్వే జంక్షన్ కు విచ్చేసిన ఆయనకు స్టేషన్ మాష్టర్ సత్యనారాయణ రెడ్డి స్థానిక రైల్వే అధికారులతో కలిసి పుష్పగుచ్చం అందచేసి స్వాగతం పలికారు. రైల్వే డీఆర్ఎంకు రైల్వే మద్దూర్ యూనియన్ జోనల్ అధ్యక్షుడు కాలువ శ్రీనివాస్ పుష్పగుచ్చం అందచేసి స్వాగతం పలికారు. అనంతరం కార్మికుల సమస్యల వినతి పత్రంను అందచేశారు. అనంతరం ఆయన రైల్వే ఆర్ఆర్ఐ క్యాబిన్, రైల్వే డ్రైవర్స్ ల్యాబీ, లోకో రన్నింగ్ రూంలలోని రిజిష్టర్, రికార్డులను క్షుణంగా తనిఖీలు చేశారు. పలు అంశాల గురించి సంబంధిత అధికారులను నుంచి ఆరా తీశారు. అక్కడక్కడ అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ల్యాబ్, రన్నింగ్ రూంలో రైలు డ్రైవర్లు, గార్డుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తనిఖీ అనంతరం ఆయన ప్రత్యేక రైలులో సికింద్రాబాద్ కుతరలి వెళ్లారు. డీఆర్ఎం స్పెషల్ రైలు కాజీపేట రైల్వే జంక్షన్ నుంచి బయలుదేరగానే స్థానిక రైల్వే అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఆయన వెంట ఏడీఆర్ఎం రాథోడ్, సీనియర్ డీఈఎస్ (కో) కుష్వారెడ్, సీనియర్ డీఓ.ఎం సురేష్ రెడ్డి, సీనియర్ డీసీ ఎం బస్వరాజ్, సీనియర్ డీఎస్టఈ ప్రియా అగర్వాల్, సీనియర్ డీఎస్ ఓ సురేష్ తదితరులతో పాటుగా స్థానిక రైల్వే అధికారులు సీనియర్ డీఎంఈ సందీప్ కుమార్, సీనియర్ డీఈఈ ప్రశాంత్ కష్ణ సాయి, సీటీఐ విజయ్ కుమార్, అసిస్టెంట్ సెక్యూరిటీ అధికారి శ్రీనివాస్, డిప్యూటీ స్టేషన్ మాష్టర్ అగ్గి రవీందర్, ఏఎసి గురుమూర్తి, ఎస్ఎస్సీ ఉర్మిల తదితరులు పాల్గొన్నారు.



అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌నీ తనిఖీ చేసిన కలెక్టర్



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ జిల్లా ఎస్ఆర్ఆర్ తోట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నీ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణతో ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్శనలో భాగంగా ముందుగా ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించడం, సిబ్బందితో ఆరోగ్య సమస్యల గురించి, ప్రజలకు అందుతున్న ఆరోగ్యసేవల గురించి అడిగి తెలుసుకోవడం, రిజిస్టర్‌లను పరిశీలించడం, ఈడీడీ క్యాలెండర్ గురించి డిఎంహెచ్ఓను అడిగి తెలుసుకోవ డం, ఐఎల్ఆర్‌లో ఉన్న వాక్సిన్ కోల్డ్ చైన్ స్థితిగతులను, టెంపరేచర్ రికార్డింగ్ బుక్ పరిశీలించడం, ఈవిన్ పోర్టల్ వ్యాక్సిన్ల ఎంట్రీని స్వయంగా తమ మొబైల్లో పరిశీలించడం, ల్యాబ్ ను సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న వివిధ రకాల ల్యాబ్ టెస్టుల, శాంపిల్స్ సేకరణ టీ-హబ్‌కు పంపించే విషయాల పైన అడిగి తెలుసు కోవడం, అనంతరం ఫార్మసీ రూమ్ ను సందర్శించి, మెడిసిన్స్ స్టాక్ అండ్ ఇష్యూ రిజిస్టర్, ఈ-ఔషధీ పోర్టల్‌లోని ఇంట్రీలను పరిశీలించడం జరిగింది. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ కొన్ని సూచనలు చేయడం జరిగింది, తప్పకుండా సమయపాలన పాటించాలని, ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మందుల సరఫరాను ఎప్పటికప్పుడు, స్టాక్ అండ్ ఇష్యూ రిజిస్టర్లో రాయాలని, వర్షాకాలంలో వచ్చే అంటూ వ్యాధులను ఎదుర్కొనడానికి అన్ని రకాల మందులతో సంసిద్ధంగా ఉండాలని, ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి నాణ్యమైన ఆరోగ్య సేవలను ప్రజలకు అందించాలని, పిల్లలకు పూర్తిగా వ్యాధి నిరోధక టీకాలు అందించాలని మాతా శిశు ఆరోగ్య సేవలను విస్తతపరచాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు జరిగేటట్లు చూడాలని, వర్షాకాలంలో వచ్చే అంటువ్యాధుల నివారణ చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్శనలో జిల్లా కార్యాలయ సిబ్బంది అర్చన ఎస్‌హెచ్‌ఎం ఏవో, నవీన్ రాజ్ కుమార్ డీప్యూటీ డీఈఎంవో ఆప్తమిక్ ఆఫీసర్ ప్రసాద్ ,యూపీఎస్సీ ఎస్ఆర్ఆర్ తోట వైద్యాధికారులు పాల్గొన్నారు.

మూడు గంటలు కరెంటు ఇచ్చే ప్రభుత్వం కావాలా

24 గంటలు కరెంటు ఇచ్చే ప్రభుత్వం కావాలా

జెడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మూడు గంటలు సాలు అన్న ప్రభుత్వం కావాలా 24 గంటలు కరెంటు ఇచ్చే ప్రభుత్వం కావాలా తేల్చుకోవాలని, హనుమకొండ జిల్లా జడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ అన్నారు. శనివారం మండల సర్వసభ్య సమావేశం అధ్యక్షురాలు మేకల స్వప్న అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందుకు రైతుల పరిస్థితి ఎలా ఉండెను రైతులకు తెలుసు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ముందుగా మిషన్ కాకతీయ లో భాగంగా చెరువుల మరమ్మత్తు, ఎకరాకు రైతుబంధు పదివేల రూపాయలు, ప్రమాదవశాత్తు రైతు చనిపోతే వారం రోజుల్లోగా 5 లక్షల రూపాయలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అన్నారు, గతంలో కరెంటు సరిగా రాక ఒక పంటకు మూడు నుండి నాలుగు సార్లు మోటార్లు కాలి పోయేవన్నారు. ప్రస్తుతం నాణ్యమైన నాణ్యమైన ఉచిత 24 గంటల కరెంటు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ముందుగా 24 గంటల ఉచిత కరెంటు, రైతుబంధు, రైతు బీమా, ఇచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి మాట్లాడాలని డిమాండ్ చేశారు. అనంతరం సర్పంచులు ఎంపీటీసీలు తెలిపిన సమస్యలను పరిశీలించి ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనంత మేర అమలయేేల ప్రయస్తిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ వీ %శీ%డో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ తంగడ నగేష్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బూర్గుల రామారావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, సర్పంచులు ఎంపీటీసీలు అన్ని శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



అంతులేని అభిమానం.. పొలంలో ఎమ్మెల్యే గండ్ర పేరు

వినూత్నంగా ప్రదర్శించిన వీరాభిమాని




నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వీరాభి మాని, భూపాలపల్లి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ అం బాల జగదీష్ వినూత్న పద్ధతిలో అంతులేని అభిమానాన్ని చాటు కున్నాడు. శనివారం తన పొలంలో గండ్ర అనే పేరుతో నారు మడిని తయారుచేసి తన అభిమానాన్ని ప్రదర్శించి హర్షం వ్యక్తం చేశాడు. ఇది సోషల్ మీడియాలో వైరల్ కావడంతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గండ్ర అభిమానులు జగదీష్‌ను అభినం దించారు.

రూ.25వేలతో హనుమాన్ గుడికి మైక్‌సెట్ అందజేసిన ఎస్సై అభినవ్



నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని శ్రీదక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయానికి గణపురం ఎస్ఐ అభినవ్-రవళిక దంపతులు రూ.25వేలతో మైక్‌సెట్‌ను శనివారం అందజేశారు. 14 నెలలు గణపురం ఎస్ఐగా విధులు నిర్వహించి మంచి పేరు సంపాదించుకున్న ఎస్ఐ దంపతులు తమ ఊరి గుడికి ఏదో ఒక సహాయం చేయాలనే లక్ష్యంతో మైక్‌సెట్‌ను అందజేశారు. ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండి ఫ్రెండ్లీ పోలీస్ అంటే ఎస్సై అభినవ్ అనే విధంగా పనిచేశాడు. దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయ అర్చకులు వేణుగోపాలచార్యులకు ప్రత్యేక పూజలు జరిపించారు.

గోదావరి తగ్గుముఖం

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని కాళేశ్వరంగోదావరి నీటిమట్టం క్రమక్రమంగా తగ్గుముఖం పడుతుంది. శుక్రవారం పెరిగిన గోదావరి మళ్లీ శనివారం తగ్గుముఖం పడు తూ సాయంత్రం 6గంటలకు 11.15 మీటర్ల వరకు చేరుతుంది. మరింత తగ్గే అవకాశం ఉందని సీడబ్ల్యూసీ అధికారులు తెలిపారు.

మేడిగడ్డ బ్యారేజీ 75గేట్లు ఎత్తివేత



నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం వద్ద గోదావరి నీటి ప్రభావం పెరుగుతుంది. దీంతో కాళేశ్వరం ప్రాజెక్టు భారీగా వరద నీరు వచ్చి చేరు తుండడంతో అధికారులు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. గురువారం వరద ప్రవాహం పెరగడంతో మేడిగడ్డ బ్యారేజీ 65గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువ నుండి వస్తున్న వరద ప్రవాహం పెరిగి మేడిగడ్డ బ్యారేజీకి 617870 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో 75 గేట్లు తెరిచి అదేస్థాయిలో 617870 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులు తున్నారు. మేడిగడ్డలో 96.10 టీఎంసీలకు నీటి నిల్వ చేరింది. అన్నారం బ్యారేజీకి ఎగువ నుండి 249183 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. బ్యారేజి మొత్తం 66 గేట్లకు గాను 35 గేట్లు ఎత్తి 59739 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. మేడిగడ్డ బ్యారేజీ, అన్నారం బ్యారేజీలు జలకళను సంతరించుకుని పర్యాటకులకు కనువిందు చేస్తున్నాయి.

న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు

నవతెలంగాణ-చిట్యాల



తనకు న్యాయం చేయాలని తన భర్తకు యాక్సిడెంట్ చేసి పట్టించుకోకుండా తమల్ని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు మధువంశీపై చర్య తీసుకోవాలని బాధితుడి భార్య వేడుకుంటున్న సంఘటన మండలంలోని కైలాపురం గ్రామంలో చోటుచేసుకుంది. శనివారం స్థానిక విలేక రులతో ప్రమాద బాధితుడు తాత రాజు, భార్య సింధుప్రియ, బాధితుడి తండ్రి మల్లయ్యలు మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం తన భర్త పనిమీద బయటికి వస్తున్న క్రమంలో చింతకుంట రామాయపల్లె గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ నాయ కుడు మధువంశీ ట్రాక్టర్‌తో, తన భర్త ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఢీ కొట్టిందని తెలిపారు. దీంతో తన భర్త చేతి కాలు పూర్తిగా విరిగిపోయింది. ఆస్పత్రిలో చేరామని తెలిపారు. ఆస్పత్రి ఖర్చులు సుమారు రూ.ఐదు లక్షల దాకా అయిందని తెలిపారు. ఈవిషయమై పోలీస్ స్టేషన్‌లో కేసు కూడా నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మధువంశీ ఆస్పత్రి ఖర్చులు ఇస్తానని మాయ మాటలు చెప్పి పోలీస్‌స్టేషన్ నుండి తన ట్రాక్టర్ విడిపించుకుని తమను పట్టించుకోకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తెలిపారు. తన భర్తను కాపాడుకోవడానికి చికిత్స కోసం అప్పులు తెచ్చి చికిత్స చేయించుకున్నామని పేర్కొన్నారు. తన వద్ద డబ్బులు లేవని యాక్సిడెంట్ చేసిన వ్యక్తి ఇస్తానని చెప్పి అడిగితే తమల్ని బెదిరిస్తున్నాడని ఆరోపించారు. తన భర్త మంచానికి పరిమితమై చికిత్స చేయించుకోవడానికి డబ్బులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు ఎలాగైనా న్యాయం చేయాలని భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ గండ్ర సత్యనారాయణ కూడా యాక్సిడెంట్ విషయం చెప్పడం జరిగిందని పేర్కొన్నారు. అయినా తమల్ని పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. తన భర్తకు నాలుగు ఆపరే షన్‌లు జరిగాయని మళ్లీ డాక్టర్లు ఆపరేషన్ చేయాలని అంటున్నారని తెలిపారు. ఎలాగైనా తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

మరమ్మత్తులకు నోచుకోని బొమ్మారపు చెరువు మత్తడి

వృథాగా పోతున్న నీరు.. ఆందోళనలో ఆయకట్టు రైతులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొండంపేట గ్రామపరిధిలో ఉన్న బొమ్మారపు చెరువు మత్తడికి గండి పడి దాదాపుగా నాలుగేళ్ళు గడుస్తున్నప్పటికి మరమ్మత్తులకు నోచు కోవడం లేదని చెరువు ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువు మత్తడికి మరమ్మత్తులు చేపట్టాలని స్థానిక ఇరిగేషన్, రెవెన్యూశాఖ అధికారులతోపాటు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. ఈచెరువుకు వరద తాకిడి ఎక్కువగా ఉండటంతో ఇటీవల నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాలతో చెరువులోకి పుష్కలంగా నీరు చేరుతోంది. గండి పూడ్చకపోవడంతో వచ్చిన నీరు వచ్చినట్టే మత్తడి ద్వారా వృథాగా పోతుంది. ఈచెరువు నీటితో ఇప్పలపల్లి, కుంభంపల్లి, గంగారం, కేశారంపల్లి గ్రామాల్లో దాదాపు 600 ఎకరాల ఆయకట్టు చెరువు నీటిపై ఆధారపడి రైతులు సంవత్సరానికి రెండు వరి పంటలు పండిస్తుంటారు. గండికి మరమ్మత్తులు చేపట్టకపోవడంతో పంటలు పండే పొలాలు బైల్లుగా మారాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువు నిధులు మంజూరు చేయడంలో ఈఎస్సీపీ శాఖలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

మూడేళ్ళ క్రితం చెరువు మత్తడి, కట్ట తదితర చెరువు అభివృద్ధి పనులకు రూ.4కోట్లకు ప్రతిపాదనలు పంపినట్లుగా ఇరిగేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు హడావుడి చేశారు. కాని నేటికీ ఆచరణకు నోచుకోలేదు. ఇప్పటికైనా చెరువు మత్తడి పూడ్చి చెరువును అభివృద్ధి చేయాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

భారీ వర్షాలకు పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

భూపాలపల్లి పట్టణంలో కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ సూచించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ వైర్లకు, ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలకు బావిల వద్ద,సెల్‌టవర్‌లకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులకు సెలవులు ఉన్నందున చెరువులు, వాగులు, విద్యుత్ స్తంభాల దగ్గరికి వెళ్లకుండా తల్లిద ండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులందరు పశువుల విషయంలో జాగ్ర త్తలు తీసుకోవాలన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో పలు చోట్ల రోడ్లు, వంతెన నిర్మాణాలు సరిగ్గా లేవని, కావున కాలువలు వాగులు అలుగు పోస్తున్న సమ యంలో ప్రయాణం చేయడం మంచిది కాదన్నారు. పాత గోడలు, పాత ఇల్లు కూలిపోయే స్థితిలో ఉంటే ముందస్తుగా జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు. విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎక్కడైనా ట్రాన్స్‌ఫార్మర్‌లు కిందికు ఉంటాయో అక్కడ ఎత్తైన దిమ్మలు, ఏర్పాటు చేసి కంచె వేయాలని కోరారు.

సమగ్రాభివృద్ధికి 'దివాకర' అత్యుత్తమ సేవలు

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి సమగ్రాభివృద్ధి దిశగా అదనపు కలెక్టర్ దివాకర అందించిన అత్యు త్తమ సేవలు అభినందనీయమైనవని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన ఐఎఎస్ అధికారుల బదిలీ నేపథ్యంలో జగిత్యాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బదిలీపై వెళ్లిన అదనపు కలెక్టర్ టిఎస్ దివాకరకు ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భూపాలపల్లి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్‌గా టిఎస్. దివాకర అందించిన సేవలు అభినందనీయమన్నారు. 23 నెలలుపైబడి జిల్లాలో పనిచేసే ఎన్నో మున్సిపల్ సమస్యలను సామరస్యంగా పరిష్కరించడంలో తనదైన పాత్ర పోషించారని, గత ఏడాది జూలైలో కురిసిన భారీవర్షాల్లో రెవెన్యూ యంత్రాంగాన్ని సమాయత్తం చేసి ఎలాంటి నష్టం జరగకుండా విశేష సేవలు అందించారన్నారు. జిల్లాలో అనేక ప్రభుత్వ కార్యక్రమాలు స్వాతంత్ర్య వజ్రోత్సవాలు, రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు , ఆర్ఓఎఫ్ ఆర్ పట్టాలు టు బిహెచ్‌కె లబ్దిదారుల ఎంపిక వంటి పలు కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తి అవుటకు సహాయ సహకారాలు అందించారన్నారు. వివిధ శాఖల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో అదనపు కలెక్టర్ కృషి ప్రశంసనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లాలో అదనపు కలెక్టర్ అధికారులను ఉద్యోగులను ప్రోత్సాహిస్తూ స్నేహపూర్వక వాతావరణంలో మంచి ఫలితాలు సాధించారన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు కోసం ఉద్యోగులకు సంపూర్ణ అవగాహన కల్పించే దిశగా శిక్షణ ప్రాధాన్యతతో అందించి విజయవంతం కార్యక్రమాలను పూర్తి చేశారన్నారు. భూపాలపల్లి జిల్లాలో 73శాతం అటవీ ప్రాంతం ఉన్నప్పటికీ 11 మండలాల్లో 5 ఎకరాల చొప్పున భూమి గుర్తించి బృహత్ పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేయడంలో అదనపు కలెక్టర్ పనితీరు అభినందనీయమన్నారు.

తెలంగాణ క్రీడా ప్రాంగణాలు నిర్మాణంలో సైతం లక్ష్యం పూర్తి చేయడంలో అదనపు కలెక్టర్ కీలకంగా పని చేశారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పారదర్శకంగా పోడు పట్టాల పంపిణీ నిర్వహించడంలో అదనపు కలెక్టర్ దివాకర్ పనితీరు ప్రశంసనీయమని, దాదాపు 190 గ్రామాల్లో ఎక్కడా ఎలాంటి ఆరోపణలు లేకుండా పకడ్బందీగా పోడు పట్టాల కార్యక్రమాన్ని అమలు చేశారని తెలిపారు. గత సంవత్సరం వచ్చిన భారీ వరదల సమయంలో ప్రాణం నష్టం జరగకుండా



పరిమెల మండలంలో క్షేత్రస్థాయిలో అదనపు కలెక్టర్ అద్భుత పని తీరు కనబర్చారని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అధికా రులకు మార్గదర్శిగా ఆయన అందించిన సేవలు అభినందనీయమన్నారు.

అందరి సహకారంతో జిల్లా అభివృద్ధి

ప్రభుత్వ కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూ భూపాలపల్లి జిల్లా మంచి పేరు సాధించడంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా నాయకత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు కృషి ఎంతగానో ఉందని అదనపు దివాకర తెలిపారు. భూపాలపల్లి జిల్లాలో విధులు నిర్వహించడం తనకు చాలా సంతృప్తిని అందించిందన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంలో అధికారులు చాలాకృషి చేశారన్నారు. పల్లెప్రగతి, పట్టణ ప్రగతి, , వరదల సమయంలో లోతట్టు ప్రాంతాల వారిని తరలింపు వంటి అనేక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడం జరిగిందని, జిల్లాలో అద్భు తమైన అధికార బృందం ఉందన్నారు. గతంలో అన్ని ప్రమాణాలలో చివరి స్థానాల్లో ఉన్న భూపాలపల్లి జిల్లా నేడు టాప్ 10లోచోటు సాధిస్తుందని దీనికి కలెక్టర్ మార్గదర్శకం, చిత్తశుద్ధితో పని చేయడమే కారణమని ఆయన తెలిపారు. గతంలో వరద సమయంలో అద్భుత పనితీరు అధికారులు ప్రదర్శించారన్నారు.అనం తరం అదనపు కలెక్టర్ దివాకరను జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, సిబ్బంది గజ పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తహశీల్దార్లు, కలెక్టరేట్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి అక్రమాలకు పాల్పడేది కాంగ్రెస్ నాయకులే

ఆధారాలతో సహా నిరూపించడానికి సిద్దం

బీఆర్ఎస్ అవినీతికి పాల్పడితే దేనికైనా సిద్ధం

చిట్యాల జెడ్పీటీసీ గొర్రె సాగర్



నవతెలంగాణ-చిట్యాల

అవినీతి అక్రమాలకు పాల్పడుతూ అధికారులను బెదిరిస్తూ, భూదందాలు చేస్తూ ప్రజల్ని ప్రభుత్వాధికారుల్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు మధువంశీ ఖబర్దార్ అని జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. దమ్ముంటే తాను అవినీతి చేస్తే నిరూపించాలని లేదంటే ప్రజల చేతుల్లో శిక్ష తప్పదని హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో జెడ్పీటీసీ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తల ఆధ్వర్యంలో పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపై తనపై, బీఆర్ఎస్ పార్టీ నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. గత రెండు రోజుల క్రితం మండలంలోని చల్లగరిగే గ్రామంలోని భూమి విషయంలో తాను జోక్యం చేసుకొని ఒక కుటుంబాన్ని ఇబ్బందుల గురి చేశానని, అవినీతికి పాల్పడుతున్నానని తప్పుడు ప్రచారాన్ని పత్రికలకు చెప్పడం సిగ్గుచేటన్నారు. తనకు ఏలాంటి సంబంధం లేని విషయాల పట్ల తనపై ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తూ పబ్బం గడుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు జెడ్పీటీసీ సవాల్ విసిరారు కాంగ్రెస్ పార్టీ నాయకుడు మధువంశీ సొంత గ్రామంలో తన ట్రాక్టర్‌తో ఒక యువకునికి యాక్సిడెంట్ చేస్తే వారిని పట్టించుకోకుండా వారి కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేస్తూ ఏం చేసుకుంటారో చేసుకోండి అని బెదిరిస్తూ గుండాయిజం చేస్తున్నాడని ఆరోపించారు. ఆ కుటుంబానికి అండగా నిలబడింది బీఆర్ఎస్ పార్టీ నాయకులేనన్నారు ప్రతినిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యల కోసం పాటుపడుతూ మండల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న మాఎమ్మెల్యే బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మాపై తప్పుడు ఆరోపణలు చేసే మధువంశీకృష్ణ తన సొంత గ్రామంలో సమస్య పరిష్కరించని కాంగ్రెస్ నాయకుడు మాపై నిందలు వేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శించారు. భూకబ్జాలకు పాల్పడింది కాంగ్రెస్ పార్టీ నాయకుడు మధువంశీనని మండలంలో భూములు కొనుగోలు చేసిన వారి నుండి అక్రమంగా డబ్బులు వసూళ్లు చేసి వాళ్ళని బెదిరిస్తున్నాడని ఆరోపించారు. వారి ఆధ్వర్యంలోనే అన్ని సాక్షాధారాలతో మీడియా ముందు నిరూపిస్తానన్నారు. కాంగ్రెస్ నాయకులకు దమ్ముంటే ప్రజాక్షేత్రంలో రాజకీయంగా ఎదుర్కోవాలి కాని వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ చెయ్యని వాటిని చేసినట్లుగా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే మానాయకులు కూడా ఎదురు దాడికి దిగుతారని, మీరు మీనాయకుడు చేసే అక్రమాలను వెలికి తీసి ప్రజల ముందు పెడతామన్నారు. ప్రజలపై గుండాయిజం చేసే నాయకులకు రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వీరారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు మడికొండ రవీందర్‌రావు, పుట్టపాక మహేందర్, పాపిరెడ్డి అశోక్‌రెడ్డి, తవుటం నవీన్, బుర్ర శ్రీధర్ పెరుమాండ్ల రవీందర్, రమణాచారి రాజమొగిలి, పిట్ట సురేష్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

'మార్పుకోసం మహా ఉద్యమం' జయప్రదం చేయండి

నవతెలంగాణ-మహదేవపూర్

దగా పడిన తెలంగాణలో 'మార్పుకోసం మహాఉద్యమం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏబీవీపీ మహదేవపూర్ నగర కార్యదర్శి గోగుల కృష్ణ పిలుపునిచ్చారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆగస్టు 1న నిర్వహిం చబోయే దగాపడ్డ తెలంగాణలో మార్పు కోసం -మహా ఉద్యమాన్ని ఉద్దే శించి శనివారం మండల కేంద్రంలో కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దశాబ్ద కాలం కావస్తున్నా తెలంగాణ విద్యారంగంలోఉన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తీర్చలేక పెంచిన పరిస్థితి తెలంగాణలో ఉందన్నారు. ఏదైతే రూ.5300 కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పెండింగ్‌లు ఉన్న పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ ఎలక్షన్లు జరిగితే అక్కడ వందల కోట్లు ఎలా ఖర్చుపెడుతుందని ప్రశ్నించారు ? ఇలా చూసుకున్నట్లయితే తెలంగాణ విద్యారంగంలో అనేక సమస్యలతో మౌలిక సదుపాయాలు లేక బడులు, సరైన ఆహారం లేక హాస్టల్లో ఉన్న విద్యార్థులు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్న స్థితిని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఆగస్టు 1వతేదీన జరగబోయే ఉద్యమాన్ని తెలంగాణ నిరుద్యోగులు కావచ్చు యువత కావచ్చు పాల్గొని విజయవంతం చేయా లని కోరారు.

ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కన్వీనర్ జక్కుల సుశాంత్, ముల్కల శేఖర్, కోరిపల్లి సాయిరాం,రాహుల్ ,దుర్గేష్ మొదలగు కార్యకర్త మిత్రులు పాల్గొ న్నారు.

గ్రామాల్లో పత్తి పంటల పరిశీలన



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని నాచారం, అన్‌సాన్‌పల్లి గ్రామాల్లోని పత్తి, మిరప నారుమడులను శనివారం వ్యవసాయశాఖ అధికారులు ముజమహేష్, మనీషాలు పరిశీలించారు. ఈసందర్భంగా ఏఓ మాట్లాడారు. గత మూడు రోజులుగా మండలంలో కుర్తున్న వర్షాలకు పత్తి పంటలో నీరు నిల్వ వుండి ఎర్రబడటం గమనించడం జరిగిందన్నారు. రైతులు చేనులో నిల్వ నీటిని తీసివేసి 19:19:19 లేదా నానో యూరియా, నానో డీఏపిని పిచికారి చేయాలని సూచించారు. ప్రత్తి మొక్కలు చనిపోయినట్లయితే మొక్క మొదళ్ల భాగంలో కాపర్ ఆక్సీ క్లోరైడ్ మందును 2గ్రాములు లీటర్ నీటికి కలిపి మొదళ్ల భాగంలో పోయాలన్నారు. మిరపలో నారుమడులలో వర్షాలకు నారు కుల్లు గమనించడం జరిగిందన్నారు. నివారణకు మేటలక్సిల్ అనే మందును 2 గ్రాములు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి




నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండలంలోని అంబటిపల్లి, బెలుగూర్ గ్రామాల్లో శనివారం ఎమ్మార్పీఎస్ కార్యకర్తలను యుద్ధానికి సిద్ధం చేయడం కోసం ఇంటింటా మహాసభ విశ్వరూప సభను. విజయవంతం చేయాలని ప్రచారం చేయడం జరిగింది మందకృష్ణ ఆదేశాల మేరకు ఇంటికొక్కరై కదం తొక్కాలని హైదరాబాద్‌లో జరిగే మహాసభను విజయవంతం చేయాలని, దేశంలో 29 రాష్ట్రాల మాదిగలు హైదరాబాద్‌ను దిగ్బంధం చేస్తూ వర్గీకరణ ను సాధించే వరకు.పోరాటం చేస్తామని అదే క్రమంలో గ్రామంలోని ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాలను ఏకం చేయడం కోసం తీసుకున్న నిర్ణయంలో భాగంగా ఎమ్మార్పీఎస్ శ్రేణులు ఇంటికొకరై హైదరాబాద్‌కు తరలి రావాలని, కూలీ పనులు చేసుకున్న దానిలో 4 రోజులకు ఎంత వస్తే అంతా ఉద్యమం కోసం ఖర్చు చేయాలనిఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్‌మాదిగ. పేర్కొన్నాడు.

ఈప్రచారంలో భాగంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నల్లబూగ ధర్మయ్య మాదిగ, అదికార ప్రతినిధి మంథని రవితేజ, మండల ప్రధాన కార్యదర్శి కొయ్యాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు పత్తి మల్లేష్, పత్తి అశోక్, రసపల్లి, లక్ష్మణ అంబటిపల్లి గ్రామ ప్రధాన కార్యదర్శి సంజీవ్. వైస్ ప్రెసిడెంట్, శేఖర్ పత్తి మల్లేష్, బెగ్లూర్ గ్రామ శాఖ అధ్యక్షులు కొరాళ్ళ ప్రతాప్, ప్రధాన కార్యదర్శి కొయ్యల రాము, కొయ్యల శ్రీను, కొలుగూరి మహేష్, కొయ్యాల మల్లేష్, విజేందర్ బొల్లి రమేశ్, కొయ్యాల రమేశ్, కొయ్యల దావిద్, కొయ్యలా సిద్దు, కొయ్యాల సదానందం, ఇనుగాల మోహన్, కొలుగూరి శ్రీకాంత్ తదితులున్నారు.

నవోదయకు గుడ్ మార్నింగ్ విద్యార్థి ఆరాధ్య

నవతెలంగాణ-మహదేవ్‌పూర్




నవోదయ విద్యాలయం 2022-23 విద్యా సంవత్సరానికి నిర్వహించిన 5వతరగతి ప్రవేశ ఫలితాల్లో మహదేవపూర్ మండల కేంద్రంలోని గుడ్ మార్నింగ్ గ్రామర్‌స్కూల్‌కు చెందిన గంట ఆరాధ్య ఎంపికైనట్లు శనివారం పాఠ శాల కరస్పాండెంట్ ఎంఎం శశి తెలి పారు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో మండల కేం ద్రంలో ప్రవేశానికి ఆరాధ్య ఎంపిక కావడం విశే షమని తెలిపారు. ఈవిద్యార్థిని మహదేవపూర్ మండలకేంద్రంలోని గుడ్ మార్నింగ్ గ్రామర్ హైస్కూల్‌లో 5వ తరగతి చదివి ఇటీవల జరిగిన నవోదయ ప్రవేశ పరీక్షలకు హాజరై, మంచి మార్కులు సాధించి ఈసీటుకు ఎంపికైంది.

ఈసందర్భంగా గంట ఆరాధ్య మాట్లా డుతూ తన తల్లిదండ్రులు, పాఠశాల కరస్పాండెంట్, ప్రధానో పా ధ్యాయులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో సీటు సాధించగలిగానని తెలిపింది.

పాత నేరస్తులపై నిఘా పెట్టాలి : ఎస్పీ

దొంగతనాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి




నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో పాత నేరస్తులపై నిఘా పెట్టాలని, దొంగతనాల నివారణకు పటిష్టచర్యలు చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జె.సురేందర్‌రెడ్డి అన్నారు. శనివారం భూపాలపల్లి పోలీసుస్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించి, వివిధ విభాగాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీస్‌స్టేషన్‌లో వివిధ రకాల కేసుల్లో పట్టుబడిన వాహనాలను పరిశీలించిన వాటిని త్వరగా సంబంధిత అధికారుల అనుమతి తీసుకొని డిస్పోజల్ చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఎస్పీ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. బాధితులు చెప్పే సమస్యలను ఓపిగ్గా విని పరిష్కరించాలన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని పేర్కొన్నారు. ప్రజలు ఫిర్యాదు చేసిన వెంటనే ఎలాంటి జాప్యం చేయకుండా కేసును పరిష్కరించడానికి ప్రయత్ని ంచాలని సూచించారు. నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని సూచించారు.

మహిళల రక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చట్టపరిధిలో సత్వర న్యాయం జరిగేలా పోలీసులు పని చేయాలన్నారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి ఏ.రాములు, సీఐ రామ్‌నర్సింహా రెడ్డి, ఎస్ఐలు స్వప్న కుమారి, డేగ రమేష్, పోలీస్ కానిస్టేబుల్‌లు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ కేసులో పారదర్శకంగా విచారణ చేపట్టాలి



భూపాలపల్లి: ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జె.సురేందర్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని డీఎస్పీ, సీఐలు, అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలతో జిల్లా నేం సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పి పలు పోలీస్‌స్టేషన్లలో నమోదైన పెండింగులో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ కేసుల సత్వర పరిష్కారానికి అధికారులందరూ కృషి చేయాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. షీటీమ్స్ ఆవశ్యకత, సైబర్ క్రైమ్స్, మానవ అక్రమరవాణావంటి అంశాలపై అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహనా కార్య క్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదిలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ఎస్పి తెలిపారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించేవిధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి కేసులో సమగ్ర విచారణ చేపట్టి, బాధితులకు అండగా నిలవాలని తెలిపారు. పోలీసుస్టేషన్లలో నమోదు అయిన ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, కోర్టుల్లో శిక్షల శాతం పెంచేందుకు పోలీసు అధికారులు సమర్థవంంగా పనిచేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో భూపాలపల్లి, కాటారం డిఎస్పీలు ఏ.రాములు, జి.రామ్మోహన్ రెడ్డి, డిఎస్పి జానీ నరసింహులు, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మండలంలోని వేములపల్లికి చెందిన పోతుగంటి దుర్గేశం (53) స్వగ్రామం నుండి మండల కేంద్రంలోని తన బంధువుల అంత్యక్రియల్లో పాల్గొనేందుకు తన భార్య ప్రభావతితో కలిసి ద్విచక్ర వాహనంపై వస్తుండగా మొగుళ్ళపల్లి పెద్దవాగు బ్రిడ్జి వద్ద మూలమలుపు తిరుగుతున్న క్రమంలో కారు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో దంపతులు ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న ప్రజాప్రతినిధులు పరిస్థితి గమనించి వెంటనే అంబులెన్స్‌కు సమాచారం అందిండంతో చికిత్స కోసం చిట్యాల ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలిస్తుండగా దుర్గేశం మార్గమధ్యలో మృతిచెందగా ఆయన సతీమణిని మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు తరలించారు.

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా బండ కిశోర్ రెడ్డి

నవతెలంగాణ-మల్హర్‌రావు



యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మండలంలోని పెద్దతూండ్లకు చెందిన బండ కిషోర్ రెడ్డిని నియామకం చేశారు. ఈమేరకు శనివారం ఉత్త ర్వులు జారీ చేసినట్లు యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ 2006 సంవత్సరం నుంచి ఎన్ఎస్‌యుఐ ఇంటర్ కాలేజ్ ప్రెసి డెంట్‌గా మొదలుకొని ఇప్పుడు రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం కల్పించిన జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్‌చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు శివసేనరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

58వ డివిజన్ పరిధిలోని కెఆర్ఎం ఫంక్షన్ హాల్ ఎదురుగా శ్రీనగర్ కాలనీలో శనివారం సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు దాస్యం విజయ భాస్కర్, 58వ డివిజన్ కార్పొరేటర్ ఇమ్మడి లోహిత రాజు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు చిన్న, కాలనీ ప్రెసిడెంట్ కొండలరావు, కాలనీ కార్యదర్శి మొహమ్మద్ ఖదీర్,కాలనీ వాసులు శ్యామ్,రమేష్ రెడ్డి, రఘుపతిరావు, సమ్మరావు, శ్రావణ కుమార్, విద్యాసాగర్, శ్యామ్ సుందర్ రావు, బిక్షపతి,డివిజన్ సీనియర్ నాయకులు జైపాల్,సుదర్శన్, మధు, అరిఫ్, తాల్లపల్లి అరుణ్, మహేందర్, మాజహర్ తదితరులు పాల్గొన్నారు.

శోటోఖాన్ కరాటే పోటీల పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-మట్టెవాడ

ఆగస్టు 5 ,6 తేదీల్లో వరంగల్ మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో జరిగే ఎనిమిదవ జాతీయస్థాయి షోటో ఖాన్ కరాటే పోటీల గోడపత్రికలను ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయి కరాటే పోటీలు వరంగల్ లో నిర్వహించడం అభినందించదగిన విషయమని క్రీడలకు ప్రాధాన్యతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ పోటీలు వరల్డ్ పానకోషి షోటో ఖాన్ కరాటే అకాడమీ రాష్ట్ర అధ్యక్షులు ఊరుగొండ చంద్రశేఖర్ నిర్వహిస్తున్నారు. ఈఆవిష్కరణ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు బైరి మహేందర్, గణపక రవి, వినయ్ , రమేష్ రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ చీకటి సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



నవతెలంగాణ-కాజీపేట

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని కాజీపేట ట్రాఫిక్ సీఐ సుజాత అన్నారు. పోలీస్‌స్టేషన్ల పరిధిలో ని ఆటోడ్రైవర్లతో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుజాత మాట్లాడుతూ ఆటో డ్రైవర్స్ ఎట్టి పరిస్థితుల్లో వాహనాలను రోడ్ మీద నిలుపరాధనీ, ఫ్రీ లెఫ్ట్, ములమలుపుల వద్ద ఆటోలు ఆపివాహనాలకు ఇబ్బంది కలిగించరాదన్నారు. ప్రతీ ఆటో డ్రైవర్ యూనిఫాం ధరించి, లైసెన్స్, ఆటోపత్రాలు కలిగివుండాలనీ, మద్యం సేవించి వాహనాలు నడపరదన్నారు. ఆటోలు కేటేంచిన అడ్డ లలో మాత్రమే సీరియల్ గా నిలుపాలన్నారు. ట్రాఫిక్ పోలీస్‌లకు సహకరిస్తూ తమవంతు బాధ్యతగా యూనిఫాం ధరించి ఆటోడ్రైవర్ ట్రాఫిక్‌సూచనలు పాటించాలన్నారు.ఈకార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకులను తొలగించడం సరైంది కాదు



నవతెలంగాణ-నర్సంపేట

విద్యాసంవత్సరంలో అర్థాంతరంగా అతిథి అధ్యాపకులను తొలగించడం సరైంది కాదని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పైసా గణేష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వ ర్యంలో ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పైసా గణేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 404 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పని చేస్తున్న 1654 మంది అతిథి అధ్యాపకులను తొలగించి వారి స్థానంలో నోటిఫికేషన్ ఇచ్చి కొత్తగా నియామకం చేయాలని ఇంటర్ బోర్డు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. యథావిధిగాఅధ్యాపకులను రెన్యూవల్ చేసి కొనసాగించాలన్నారు. జీవో 1145 ద్వారా తొలగించడం ఆదేశాలు ఉన్నప్పటికీ ఇంటర్ బోర్డు ఏకపక్షంగా ఈ నిర్ణయం చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. తక్షణమే అతిథి అధ్యాపకులను తిరిగి కొనసాగించాలన్నారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో పట్టణ నాయకులు కొయ్యల మోహన్, రవి శ్రీకాంత్, రజింత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తాగు నీటి సమస్య పరిష్కరించాలి

సీపీఐ(ఎం) కాశీబుగ్గ ఏరియా కార్యదర్శి బషీర్



నవతెలంగాణ-వరంగల్

తాగునీటి సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) కాశీబుగ్గ ఏరియా కార్యదర్శి బషీర్ అన్నారు. గ్రేటర్ వరంగల్ నగరంలోని 13వ డివిజన్‌ఎల్‌బీనగర్ దళితవాడలో మంచి నీళ్ల కోసం ఖాళీబిందెలు పెట్టి వినూత్నంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బషీర్ మాట్లాడుతూ నగరంలో లీకేజీల ఎక్కువగా ఉండటంతో తాగునీరు రంగు మారి పలు కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కానీ ఎల్బీనగర్ దళిత కాలనీలో మాత్రం పది రోజులు నుండి తాగు నీరు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే కనీసం ప్రజాప్రతినిధులు, అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే మున్సిపల్ అధికారులు వెంటనే పట్టించుకొని మంచి నీళ్లు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దినేష్, స్రవంతి, మాణిక్యమ్మ, మొలుగూరి రాజు,లింగమ్మ, రాజేశ్వరి, సంగీత, ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

పింగిలి ప్రభుత్వ మహిళ కళాశాల (అటానమస్) వడ్డేపల్లి నందు అతిథి అధ్యాపకుల నియామకం కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బత్తిని చంద్రమౌళి శనివారం తెలియజేసినారు. పింగళి ప్రభుత్వ మహిళ కళాశాలలో కామర్స్-2, బయోటెక్నాలజీ-1, అప్లైడ్ న్యూట్రిషన్-1, స్టాటిస్టిక్స్-1 కంప్యూటర్ సైన్స్/ అప్లికేషన్స్-1 సబ్జెక్టులలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల సెలక్షను జూలై 27-గురువారం ఉదయం 11 గంటలకు కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించ బడుతాయన్నారు. నియామకం కొరకు అర్హతలుగా సంబంధిత సబ్జెక్టులలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ 55శాతం మార్కులు, ఎస్సీ ఎస్టీలకు 50శాతం మార్కులతో పాటు నెట్/ స్లేట్ / పీహెచ్డీ అర్హత కలిగి ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును అన్నారు. నెట్ /స్లేట్/ పిహెచ్డి అభ్యర్థులు లభించనప్పుడు మాత్రమే పోస్ట్ గ్రాడ్యుయేట్స్ మార్కుల శాతము పరిగణలోనికి తీసుకొనబడును అన్నారు. అనుభవం, అర్హతలను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును అన్నారు. అర్హత, ఆసక్తి కల అభ్యర్థులు బయోడేటాతో పాటు, అర్హత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో ఈనెల 26సాయంత్రం 5గంటలలోపు కళాశాల ఆఫీస్ లో అం దజేయవలసిందిగా కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

గురుకుల హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి యారా ప్రశాంత్

నవతెలంగాణ-నెక్కొండ

గురుకులాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లాకార్యదర్శి యారా ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం మం డల కార్యదర్శి భానోత్ వినోద్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా ప్రశాంత్ మాట్లాడుతూ జిల్లాలో గురుకుల హాస్టల్ లో పరిస్థితి మరి దారుణంగా ఉన్నాయని, గురుకుల హాస్టల్ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. గురుకుల హాస్టల్లలో విద్యార్థులకు కనీస వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. గురుకుల హాస్టల్‌లో కనీస సౌకర్యాలు మౌలిక వసతులు కూడా లేనటువంటి పరిస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ పట్ల సవతి ప్రేమను చూపిస్తుందని చెప్పారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గురుకులంలో సమస్యలను పరిష్కరించాలని, లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను సమీకరించి రానున్న రోజులలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సందీప్, జిల్లా ఉపాధ్యక్షుడు శివరాత్రి అనిల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆర్‌పీఐ (అతావాలే) రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా అతావాలే తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు పసుల రవికుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఆర్‌పిఐ (అతావాలే) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు పసుల రవికుమార్ ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్రంలో ఆర్‌పిఐ పార్టీని బలోపేతం చేయడానికి పార్టీ అనుసరించాల్సిన విధివిధానాలపై పార్టీని ప్రతి గ్రామ గ్రామాన తీసుక వెళ్లడానికి ప్రతి కార్యకర్త కంకణ బద్దులై ఉండాలని నూతనకమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా సరిగొమ్ముల స్నేహలత, జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలుగా మార్క పూజి తయాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.శ్రావణ్‌కుమార్, వైస్‌ప్రెసిడెంట్ శివ రాజ్, గడ్డం రవి కుమార్, జనరల్ సెక్రెటరీ రతన్ ప్రసాద్, ట్రెజర్ సచిన్ గౌడ్, ఆర్గనైజర్ చంద్ర శేఖర్, స్టేట్ ఉమెన్ వింగ్ ఇంచార్జ్ రోజా రాణి, రాష్ట్ర ఓబిసి చైర్మన్ మద్దిశెట్టి శ్యామల, సెక్రటరీ వేణుగోపాల్ యాదవ్, మహిళా సెక్రటరీ శనగరం అనిత, లీగల్ అడ్వైజర్ సరికొమ్ముల రంజిత్‌కుమార్, ట్రైసిటీ ప్రెసిడెంట్ రేణిగుంట్ల శ్యాంసుందర్ నూతన కార్యవర్గమును ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా లో నూతన కమిటీ ఎన్నికకు సహకరించిన (అతావాలే) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పసుల రవికుమార్‌కి మాపై నమ్మకంతో మాకు ఈ పదవి బాధ్యతలు అప్పగించిన అధ్యక్షులకు కృతజ్ఞతలుత తెలిపారు.



లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన దాస్యం



నవతెలంగాణ-హన్మకొండ / ఎన్‌జీవోస్ కాలనీ

రాష్ట్రంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, జిల్లా అధికారులతో కలిసి శనివారం హన్మకొండ బస్టాండ్, యూత్ హాస్టల్, ఆర్డిఓ ఆఫీస్, ఎంఆర్ఓ ఆఫీస్‌లను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా హన్మకొండ బస్ స్టాండ్ లో వర్షం నీరు చేరి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని సమాచారం వచ్చిన వెంటనే సంబంధిత అధికారులతో సమస్యని పరిష్కరించాలని కోరడం జరిగింది అని తెలిపారు. అదే విధంగా శనివారం కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, కుడా చైర్మన్, ఇతర అధికారులతో కలిసి ఆర్డీఓ కార్యాలయం, యువత వసతిగృహం, తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతంలో ఉన్న ఎంఆర్ఓ కార్యాలయాన్ని తాత్కాలి కంగా ఇతర ప్రదేశానికి మార్చడం కొరకు పలు కార్యలయలను సందర్శించడం జరిగింది అన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి వర్షం నీరు నిలవకుండా ఎప్పటికి అప్పుడు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.విద్యుత్ తీగలు తెగడం, పాత గోడలు కూలడం వంటి ప్రమాదాలు జరగకుండా అన్నిరకాల సదుపాయాలు కల్పించేందుకు జిల్లా అధికారులు సిద్ధంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.అధికారులు ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు పరిస్థితులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజలు కూడా ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ,కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ , మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి , లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్ ,కార్పోరేటర్లు , డివిజన్ అధ్యక్షులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

జిల్లా న్యాయమూర్తి శాంతిసోని

నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్, ప్రిన్సిపాల్ జ్యూడిషియల ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శాంతి సోని అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో హసన్‌పర్తి పోలీసు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి అధ్యక్షతన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ వరంగల్ ఆధ్వర్యంలో జరిగిన ఆంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమన్నారు. డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత న్యాయ సేవను అందిస్తుందని ప్రతి ఒక్కరు దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా యువతలో పెరుగుతున్న నేర ప్రవృత్తిని తగ్గించేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యా సంస్థలలో జరుగుతున్న ర్యాగింగ్ వల్ల ఎంతో మంది అమాయకులు తమ ప్రాణాలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యల వల్ల ఎంతో భవిష్యత్తు ఉన్న యువత సమాజానికి దూరమవుతున్నారని అన్నారు. ర్యాగింగ్‌పై ప్రభుత్వం కఠినంగా చట్టాలను అమలు చేస్తుందన్నారు.



సమాజంలో తోటిమానవుడి పట్ల మన ప్రవర్తన ఇబ్బందికరంగా ఉండకుండా చూసుకున్నప్పుడే నేరాలను అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, మార్కెట్ డైరెక్టర్లు వీసం సురెందర్‌రెడ్డి, చకిలం రాజేశ్వర్‌రావు, బీఆర్ఎస్‌యూత్ అధ్యక్షుడు వల్లాల శ్రీకాంత్‌గౌడ్, పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు కందుకూరి సంతోష్, ఇంద్రసేనారెడ్డి, నాగయ్య, లచ్చులు, కల్పన, ఆశా వర్కర్లు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

కాజీపేట రైల్వే జంక్షన్ లో రైల్వే డీఆర్ఎం తనిఖీలు



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలోని పలు కార్యాలయాలను దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ రైల్వే డివిజన్ మేజనర్ భటేశ్వర్‌కుమార్ జైన్ శనివారం తనిఖీ నిర్వహించారు. సికింద్రాబాద్ రైల్వే డివిజన్ డీఆర్ఎంగా బాధ్యతలు చేపట్టిన తరువాత మొట్టమొదటి సారిగా ఆయన కాజీపేట రైల్వే జంక్షన్ కు రైల్వే ఉన్నతాధికారులతో కలిసి సికింద్రాబాద్ నుంచి కాజీపేట రైల్వే జంక్షన్ కు ప్రత్యేక రైలులో తరలి వచ్చారు. సికింద్రాబాద్-కాజీపేట రైల్వే జంక్షన్ మధ్యలోని పలు ముఖ్య రైల్వే స్టేషన్లలో తనిఖీచేసి సెక్షన్‌లోని రైలు పట్టాలు, రైల్వే గేట్లు, బ్రిడ్జిలను ప్రత్యేక రైలు నుంచి రైల్వే సంబంధిత అధికారులతో కలిసి ఇయర్ వింతో తనిఖీ చేసుకుంటు విచ్చేశారు. కాజీపేట రైల్వే జంక్షన్ కు విచ్చేసిన ఆయనకు స్టేషన్ మాస్టర్ సత్యనారాయణ రెడ్డి స్థానిక రైల్వే అధికారులతో కలిసి పుష్పగుచ్ఛం అందచేసి స్వాగతం పలికారు. రైల్వే డీఆర్ఎంకు రైల్వే మద్దూర్ యూనియన్ జోనల్ అధ్యక్షుడు కాలువ శ్రీనివాస్ పుష్పగుచ్ఛం అందచేసి స్వాగతం పలికారు. అనంతరం కార్మికుల సమస్యల వినతి పత్రంను అందచేశారు. అనంతరం ఆయన రైల్వే ఆర్ఆర్ఐ క్యాబీన్, రైల్వే డ్రైవర్స్ ల్యాబీ, లోకోరన్నింగ్ రూముల్లోని రిజిష్టర్, రికార్డులను క్షుణంగా తనిఖీలు చేశారు. పలు అంశాల గురించి అధికారులను నుంచి ఆరా తీశారు. అక్కడక్కడ అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ల్యాబ్, రన్నింగ్ రూంలో రైలు డ్రైవర్లు, గార్డుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తనిఖీ అనంతరం ఆయన ప్రత్యేక రైలులో సికింద్రాబాద్ కుతరలి వెళ్లారు.

ఆయన వెంట ఏ డీఆర్ఎం రాథోడ్, సీనియర్ డీఈఎస్ (కో) కుష్టారెడ్, సీనియర్ డీఓ.ఎం సురేష్ రెడ్డి, సీనియర్ డీసీ ఎం బస్వరాజ్, సీనియర్ డీఎస్టఈ ప్రియా అగర్వాల్, సీనియర్ డీఎస్ ఓ సురేష్ తదితరులతో పాటుగా స్థానిక రైల్వే అధికారులు సీనియర్ డీఎంఈ సందీప్ కుమార్, సీనియర్ డీఈఈ ప్రశాంత్ కష్ణ సాయి, సీటీఐ విజయ్ కుమార్, అసిస్టెంట్ సెక్యూరిటీ అధికారి శ్రీనివాస్, డిప్యూటీ స్టేషన్ మాష్టర్ అగ్గి రవీందర్, ఏఎసి గురుమూర్తి, ఎస్ఎస్సీ ఉర్మిల తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ వసతి గృహాలలో ప్రత్యేక సదుపాయాలు కల్పించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని సాంఘిక సంక్షేమ ఎస్సీ బాలుర వసతి గహాల్లో ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ నేతలు హాస్టళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ బాలుర వసతి గృహాల్లో విద్యార్థులు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే మండలంలోని ఎస్టీ హాస్టల్‌లో బాత్రూంలకు సరైనటువంటి డోర్స్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. హాస్టళ్లలో వార్డెన్లు అందుబాటులో లేకుండా కేవలం సిబ్బందికి పూర్తి విధులు అప్పజెప్పి వారానికి ఒకటి, రెండు సార్లు చుట్టపు చూపుగా వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ , ఎస్టీ హాస్టల్ వాతావరణం అంతా కూడా చెత్తా చెదారంతో నిండి ఉన్నదని, పొదలు, చెట్లు వుండటం వల్ల విద్యార్థులు నడవాలంటే విద్యార్థులు భయాందోళనలకు గురవుతున్నారని వెంటనే హాస్టల్ వార్డెన్లు స్పందించి డోజర్‌తో శుభ్రం చేయించాలని కోరారు. గదులకు కిటికీలు పెట్టించి జాలీలుఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులకు సాయంత్రం వేళల్లో దోమలబెడద ఎక్కువగా ఉన్నదని, అదేవి ధంగా స్పోర్ట్స్ కిట్‌ను అందించాలని కోరారు.అలాగే విద్యార్థులకు ఇంకా నోట్ బుక్స్ ఇవ్వలేదని పిల్లలు వాపోయారన్నారు.



తక్షణమే వార్డెన్లు స్పందించి హాస్టల్ సమస్యలను మరియు విద్యార్థులకు నోట్‌బుక్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా వసతి గహాల అధికారులు స్థానికంగా వుండి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలోఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుగేందర్, ప్రణయ్, వంశీ, శ్రీకాంత్, బాలాజీ, జంపన్న తదితర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి గురించి మాట్లాడే అర్హత ధర్మారెడ్డికి లేదు

ఉత్తర జిల్లాల కో-ఆర్డినేటర్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి గు రించి, ఉచిత కరెంటు గురించి మాట్లాడే అర్హత పర కాల ఎమ్మెల్యే దందాలరెడ్డికి లేదని కాంగ్రెస్ పార్టీ ఉ త్తర జిల్లాల కో-ఆర్డినేటర్ ఇనగాల వెంకట్రాంరెడ్డి మండిపడ్డారు. శనివారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు రైతుల కు ఒక్కరోజు కూడా 24 గంటల త్రీ ఫేస్ కరెంటు ఇవ్వలేదన్నారు. 24 గంట లకు త్రీ ఫేస్ కరెంటు విష యంలో సీఎం కేసీఆర్, కేటీఆర్ సమాధానం చెప్ప లేక ప్రభుత్వం పూర్తిగావిఫలమైందని అందుకు నిద ర్శనమే సబ్‌స్టేషన్ల వద్ద లాగ్‌బుక్కుల పరిశీలనలో రో జుకు 10నుండి 11గంటల త్రీ ఫేస్ కరెంటు మాత్రమే ఇస్తున్నామని తెలగా కాంగ్రెస్ పార్టీకి భయపడి రాత్రికి రాత్రే లాగ్‌బుక్కులు మార్చారన్నారు. రైతు బంధు వస్తుందన్న ఆశతో రైతులు అప్పులు చేసి పత్తి, వడ్ల విత్తనాలు కొనుగోలు చేశారని ఇంకా 70 లక్షల మంది రైతులకు రైతుబంధు ఎప్పుడు ఇస్తారోరైతులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కంఠా త్మకూర్ హై లెవెల్ వంతెన నిర్మాణం ఎప్పుడు పూర్తి చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఇంతవరకు రైతులకు రుణమాఫీ చేయలేదని.. వేసిన రైతుబంధు డబ్బులు కూడా రైతులు బ్యాంకు లలో తీసుకున్న అప్పులకు మిత్తిలతో సహా చెల్లించాల ని బ్యాంకులు రైతుల అకౌంట్లు హోల్డ్‌లో పెడుతుండడంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వెంటనే రైతులకు రుణమాఫీ చేసి పూర్తిస్థాయి లో రైతుబంధు విడుదల చేసి రైతులను ఆదుకోవా లని డిమాండ్ చేశారు లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆ ధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

అకాల వర్షాలకు కూలిన ఇంటి పైకప్పు

కాశిబుగ్గ : గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు శనివారం తెల్లవారుజామున బాలాజీనగర్‌లో ఇంటి పైకప్పు, గోడ కూలింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్‌కు చెందిన గంధం కొమురమ్మ-కుమారస్వామి దంపతుల ఇల్లు గతవారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు శని వారం తెల్లవారుజామున ఇంటి పైకప్పు గోడలు కూలిపోయాయి. ఆసమయంలో కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. కాగా విషయం తెలిసిన 14వ డివిజన్ బిజెపి అధ్యక్షుడు కొత్తకొండ రాజు కూలిన ఇంటిని పరిశీలించి కొమురమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన కొమరమ్మ కుటుం బాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



కార్యక్రమంలో బిజెపి నాయకులు ప స్తం సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారాలు సజావుగా సాగేందుకు సహకరిస్తా

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ కేంద్రంగా వ్యాపార వాణిజ్యాలు గొప్పగా జరిగే విధంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని పండ్ల, కూరగాయల మార్కెట్, మార్కెటింగ్ శాఖ రీజనల్ బిల్డింగ్ ను శనివారం ఎమ్మెల్యే నరేందర్ సందర్శించి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 30ఏళ్లు గొప్పగా వ్యాపార వాణిజ్యాలు ఉండాలనే సంకల్పంతో ఫ్రూట్ మార్కెట్ నిర్మాణం జరుగుతుందని, ఫ్రూట్ మార్కెట్ ఏజెంట్ ఆఫీస్, రిటైల్ వ్యాపారం ఇక్కడే ఉంటాయన్నారు. హెూల్సేల్ వ్యాపారానికి ఇప్పటికే 10 ఎకరాలు కేటాయించడం జరిగిందని మరో 10ఎకరాలు కేటాయించి శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. పండ్ల మార్కెట్ పక్కన వెజ్అండ్ నాన్‌వెజ్ మార్కెట్ వస్తుందని, ఇప్పుడున్న మార్కెట్‌ను మరింత సుందరంగా తీర్చిదిద్ది మార్కెట్ చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటుతో పాటు రెండుద్వారాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కూరగాయలు, మాంసహారాలు కొనుగోలు చేయడానికి వచ్చిన వారు పూర్తిగా ఒకే చోట అన్ని కొనుగోలు చేసుకొనే విధంగా చూస్తామని ఎమ్మెల్యే అన్నారు. మార్కెట్ పై ఆధారపడిన వ్యాపారులు, గుమస్తాలు, మహిళలకు, కార్మికులకు కావలసిన టాయిలెట్స్, విశ్రాంతి భవనం, సమావేశం మందిరం లాంటి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడున్న రీజినల్ మార్కెటింగ్‌శాఖ ఆఫీసును తొలగించి నూతన మార్కెట్, పోలీస్‌స్టేషన్, టీఎన్జీవోస్ బిల్డింగ్, ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ లో ఒక మంచి హెూటల్ నిర్మాణం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు.

మార్కెట్ చుట్టూ రోడ్డు ఏర్పాటు చేసి బయట వ్యాపారం కాకుండా మార్కెట్లో వ్యాపారం చేసుకునే విధంగా చూస్తామన్నారు. గతంలో 33 లైసెన్సులు ఉంటే తాను ఎమ్మెల్యే అయ్యాక వ్యాపారులను ఇంటికి పిలిచి 99 లైసెన్సులు అందించిన చరిత్ర తనదేనని ఎమ్మెల్యే అన్నారు. దుకాణాల ముందు తాత్కాలికంగా వర్షాకాలం అయిపోయే వరకు తమ వ్యక్తిగతంగా రేకుల షెడ్డు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతివ్వాలని వ్యాపారస్తులు కోరగా మార్కెటింగ్ శాఖ అధికారులతో మాట్లాడి వెసులుబాటు కల్పిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు కార్యక్రమంలో వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మి కుమారస్వామి, కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్, సోమిశెట్టి ప్రవీణ్, ఓని స్వర్ణలత భాస్కర్, నాయకులు భారతి రమేష్, చింతాకుల సునీల్, బిఆర్ఎస్ నాయకులు, మార్కెటింగ్ శాఖ, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, వ్యాపారులు పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

ఎంఎస్‌పీ వరంగల్ తూర్పు ఇంచార్జ్ ఈర్ల కుమార్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఆగస్టు రెండో వారంలో హైదరాబాదులో నిర్వహిస్తున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్‌పి వరంగల్ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి ఈర్ల కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం 14వ డివిజన్ లోని ఎన్టీఆర్‌నగర్ కమిటీ హాల్ వద్ద ఎమ్మెస్పీ డివిజన్ ఇంచార్జ్ భరత్ చారి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఈర్ల కుమార్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరగబోయే విశ్వరూప మహాసభకు వరంగల్ తూర్పులోని ఎస్సీ,ఎస్టీ,బీసీ అగ్రకుల పేదలు, మేధావులు ప్రజాస్వామ్యత వాదులు పెద్ద ఎత్తున తరిగిరావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమం అంతిమదశకు చేరిందని ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ జన్ను మధుకర్, ఎంఎస్పి నాయకులు సాయి చారి, బొజ్జ వరుణ్, సారంగపాణి, ప్రభుదాస్, అక్షయ్ రెడ్డి, శ్రీకాంత్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థపై చర్యలు తీసుకోవాలి

ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ ఏబీఎస్ఏఫ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది అనంతరం ఏబీఎస్ఏఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ జిల్లాలో విచ్చలవిడిగా ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న కానీ విద్యాశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించక పోవడం సిగ్గుచేటని అన్నారు ప్రైవేట్ విద్యాసంస్థలు పుస్తకాలు, యూనిఫామ్ అడ్మిషన్ దోబి ఏసినాస్, ఏసీ డిపాజిట్లా పేరుతో విద్యార్థుల నుండి భారీ మొత్తంలో ఫీజుల దోపిడీ చేస్తున్న కానీ స్థానిక ప్రజా ప్రతినిధులు పట్టించుకోకుండా ప్రైవేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్నారని అన్నారు జిల్లాలో విద్యార్థులకు తీవ్రంగా అన్యాయంచేస్తూ ఫీజుల దోపిడీ చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థల ముందు ఆందోళనలు చేస్తాము అని హెచ్చరించారు విద్యాశాఖ అధికారులు ప్రజాప్రతినిధులు ఎక్కువ ఫీజులు తీసుకుంటున్న విద్యాసంస్థల పైన చేర్యలు తీసుకోక పోతే జిల్లాలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ప్రదీప్ పవన్ గౌడ్ మధుగౌడ్ వినయ్, కళ్యాణ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

బహుజనులు రాజ్యాధికార దిశలో పయనించాలి



నవతెలంగాణ-నర్సంపేట

బహుజనులు రాజ్యాధికార దిశలో పయనించాలని మాజీ ఫుడ్ కమిషన్ చైర్మన్ భానోతు సంగులాల్ అన్నారు. శనివారం పట్టణంలో పలు కుల, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సంగులాల్ మాట్లాడుతూ జనాభాలో 92 శాతం ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు రాజ్యాధికారం లేకపోవడం వల్ల సామాజిక, రాజకీయ, ఆర్థికంగా వెనుకబడి పోయారన్నారు.ఇటీవల చెన్నారావుపేట ఎంపీపీ విజేందర్‌ను ఏకప క్షంగా పదవి నుంచి తొలగించడాన్ని ఖండిస్తున్నామని వెంటనే విజేందర్‌ను తీసు కోవాలని డిమాండ్ చేశారు. అనంతరం బహుజన ఐక్యవేదిక అడ్ హక్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కన్వీనర్‌గా డాక్టర్ గుండాల మదన్ కుమార్ ముదిరాజ్, కో-కన్వీనర్లుగా పెండెం భాస్కర్,జీజుల సాగర్, సాంబరాతి మల్లేశం, దేగల శ్రీనివాస్ ముదిరాజ్, తేజావత్ వాసు నాయక్, జేత్ రామ్ నాయ క్, భూక్య జగన్నాథ్, జాటోతు సవర్ లాల్, బాణాల రమేష్, బుర్రి సాగర్, రాము లు, బొచ్చు రఘుపతిలనుఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దికా యల రాంబాబు మాసాని రమేష్, మాదాసి శ్రీనివాస్, రవి, మాలోతు సంతోష్, ధారావత్ సుభాష్‌నాయక్, తనుగుల శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చూడాలి : కలెక్టర్ శివలింగయ్య

నవతెలంగాణ-లింగాలఘణపురం



వర్షాలతో వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ శివలింగయ్య అధికారులకు సూచించారు. శనివారం మండలంలోని పటేల్‌గూడెం-కుందారం గ్రామాల మధ్య లో లో లెవెల్ రహదారిని మళ్ళించారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో చిటాకోడూరు రిజర్వాయర్ గేట్లు ఎత్తివేయడంతో వరద ప్రవాహం పెరిగినందున, ప్రజల సౌకర్యార్థం వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సంబంధిత అధికారులకు తగు సూచనలు జారీ చేసి ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లో అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆయన ఇంజనీరింగ్, రెవెన్యూ, పంచాయతీరాజ్ సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట స్థానిక తహసీల్దార్ వినయలత, ఇంజనీరింగ్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ సిబ్బంది ఉన్నారు.

సాగులో ఉన్న భూములకు పట్టాలివ్వాలి : తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-వెంకటాపురం



అదివాసీల సాగు భూములకు పట్టాలు పంపిణీ చేయాలని ఆదివాసీ సంఘం నాయకులు తహశీల్దార్ నాగరాజుకు స్థానిక శనివారం వినతిపత్రం అందజేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు 2005 అటవీ హక్కుల చట్టం ప్రకారం ఆదివాసీలు సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ ఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం రామచందర్, ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్, తుడుం దెబ్బ జిల్లా నాయకులు కుచ్చంటి చిరంజీవి, ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షుడు తుర్శ కృష్ణబాబు, సున్నం సూరిబాబు, దనిశెట్టి శ్రీలత, ధనిశెట్టి చంద్రరావు, ఆదివాసి రైతులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్ మెస్ చార్జీలు పెంచాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు

నవతెలంగాణ-తొర్రూరు



సంక్షేమ హాస్టల్‌విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో తొర్రూర్ పట్టణంలోని ఎస్సీ హాస్టల్లను సందర్శించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ జిల్లాలో గల సంక్షేమ హాస్టల్ల విద్యార్థులకు సరైన భోజనం అందడంలేదన్నారు. సరైన భోజనం అందకపోవడం వలన విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారని, జిల్లాలో సంక్షేమ హాస్టల్ల పర్యవేక్షణ కరువైందని ఆరోపించారు. ఏ ఒక్క హాస్టల్లో మెనూ పాటించడం లేదని, నాణ్యత ప్రమాణాలు పూర్తిగా తగ్గాయని, విద్యార్థులు తినలేక పోతున్నారని తెలిపారు. అధికారులు స్పందించి తక్షణమే సంక్షేమ హాస్టల్లలో నెలకొన్న సమస్యలు పరిష్కారించాలని లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి యం.డి అమీర్ నాయకులు మహేష్, నవీన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాల పంపిణీకి లబ్ధి దారుల ఎంపిక


నవతెలంగాణ-గార్ల



మండలంలోని పూమ్య తండా రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 952లో ఉన్న ఒక ఎకరం ప్రభుత్వ భూమిలో పేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయడానికి 40 లబ్ధి దారులను గుర్తించినట్లు ఇంచార్జ్ తహశీల్దారు జె.వీరన్న తెలిపారు. జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశాల మేరకు పూమ్య తండా గ్రామంలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన రెవెన్యూ గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ఈ గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని 75 గజాల చొప్పున పంపిణీ చేసేందుకు 40 మంది లబ్ధి దారులను ఎంపిక చేశామని ఈ జాబితాను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. తొలుత గ్రామ సభలో లబ్ధి దారుల ఎంపికలో కాస్తా గందరగోళం నెలకొనగా అధికారులు ఇంటింటికి తిరిగి సర్వే చేసి గ్రామ సభ ఆమోదంతో లబ్ధిదారులను ఎంపిక చేశారు.ఈ గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి కుమారస్వామి, వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే సీతక్కను సత్కరించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ములుగు



తానా సభలకు అమెరికా వెళ్లి తిరిగి ములుగు చేరుకున్న ఎమ్మెల్యే సీతక్కను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, మండల పార్టీ అధ్యక్షులు జయరాం రెడ్డిలు ఆధ్వర్యంలో మంగపేట మండల కాంగ్రెస్ శ్రేణులు శనివారం శాలువాతో సత్కరించి బోకే అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల పెన్నిధి, ప్రజల ఆశాజ్యోతి రాబోయే రోజుల్లో అక్క సీతక్కను ఉన్నత స్థాయిలో రాబోయే ఎన్నికలో అందరు ఐక్యతగాఉండి అధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, మహిళ కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు కొమరం ధనలక్ష్మి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దీకొండ కాంతారావు, మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహబూబ్ ఖాన్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ద నరసింహారావు, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంగళ బుచ్చిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల నరసయ్య గౌడ్, వర్కింగ్ ప్రసిడెంట్ నర్ర కిషోర్,మండల ఉపాధ్యక్షుడు గాదె శ్రావణ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు హిదాయతుల్ల, మల్లూరు దేవస్థానం మాజీ చైర్మన్ పూజారి సమ్మయ్య సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు సిద్ద బత్తుల జగదీష్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు పళ్ళికొండ యాదగిరి, మండల కార్యదర్శి ఎర్రగారి సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకు పవన్, తాలుక సంపత్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చిట్టిపల్లి ముకుంద, కమలాపురం గ్రామ అధ్యక్షులు బెవర సత్యనారాయణ,పోదేం నాగేశ్వరావు, గొనె నగేష్, గిరి, బైపోతు రాము, చిన్న శంకర్,రవి, పుల్లూరి తిరుపతి కిరణ్, గొడిషల యాకూబ్‌ఎట్టి సారయ్య, మైప లాలయ్య, బసరికాని హరికృష్ణ, బొర్రయ్య, బూర్గుల సతీష్, మేడిపల్లి శశి కుమార్ మండల సోమయ్య, గగ్గురి మహేష్ చిన్నపెల్లి రాంబాబు, అన్నాల వెంకన్న, దోమల నరేందర్, కుంట నరసింహమూర్తి, కాంగ్రెస్ నాయకులు మంగపేట మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హాస్టల్ తనిఖీ చేసిన ఎమ్మెల్యే శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణంలోని ఎస్సి, ఎస్టీ బాలుర వసతి గృహంను శనివారం బానోత్ శంకర్ నాయక్ తనిఖీ చేశారు. మహబూబాబాద్ పట్టణం 11వవార్డు పరిధిలోని ఎస్సీ ఎస్టీ బాలుర వసతి గృహాల్లో సౌకర్యాలు, మధ్యాహ్న భోజన వంటలను, అటెండెన్స్, రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి అగ్రశ్రేణి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్ పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాలను తనిఖీ...

పట్టణంలోని కస్తూర్బా గాంధీ గురుకులంలో శనివారం ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గురుకులంలో విద్యార్థినిలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, మెనూప్రకారం భోజనం పెడుతున్నారా..? ఇంకేమైనా మీకు వసతులు కావాలా..? విద్య ఎలా ఉంది..? అందరికీ పాఠ్యపుస్తకాలు వచ్చాయా..? నీటి సౌకర్యం ఎలా ఉంది..? అనే అంశాలను విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు.

హజరత్ బాబాసాహెబ్ దర్గా సందర్శించిన ఎమ్మెల్యే రెడ్యా

నవతెలంగాణ-నరసింహులపేట



మండలంలోని జయపురం గ్రామంలోని హజ్రత్ బాబా సాహెబ్ దర్గాను శనివారం డోర్నకల్ ఎమ్మెల్యే డి.ఎస్.రెడ్యానాయక్ సందర్శించారు. మొహర్రం వేడుకలు ప్రారంభోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ టేకుల సుశీల యాదగిరి రెడ్డి, వైస్ ఎంపీపీ దేవేందర్, జెడ్పిటిసి భూక్య సంగీత, రైతు సమూనియా జిల్లా సభ్యులు తోట సురేష్, సత్తిరెడ్డి, గ్రామ సర్పంచ్ మందుల యాకయ్య,ఎంపీటీవో సత్యనారాయణ రెడ్డి, తహసిల్దార్ వివేక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

చెత్త సేకరణలో సర్పంచ్

నవతెలంగాణ-గూడూరు



గత 17 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న కారణంతో గ్రామంలో చెత్త చెదారం పేరుకుపోవడంతో స్వయంగా మండలంలోని జగన్ నాయకులగూడెం గ్రామ సర్పంచ్ పెనుక రామ్మూర్తి గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవరగా మారాడు. స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ తన సొంత ఖర్చులతో కూలీ వారిని పెట్టించి చెత్తను టాక్టర్ ద్వారా తరలించారు. తరలించడం జరిగింది. పంచాయితీ కార్మికుల సమస్యలను త్వరగా పరిష్కరించి గ్రామాల్లో పనులు చేసేవిధంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన తహసిల్దార్

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని భూపతిపేట గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నూతన ప్రాంతాలు నీటితో మునగడంతో తహసిల్దార్ ఎమ్.అశోక్ కుమార్ పరిశీలించారు. చెరువు నుండి వస్తున్న వరదలు మళ్ళించాలని ఆదేశించారు. ఎక్కడ ఏలాంటి సంఘటన జరగకుండా మండలంలో పలు జాగ్రత్తలు తీసుకున్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలైన ఉట్ల, మట్టవాడ, కొంగరగిద్ద, దొరవారి తిమ్మాపురం పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

సోక్ పిట్‌లను త్వరితగతిన పూర్తి చేయించాలి : కలెక్టర్

నవతెలంగాణ-బయ్యారం



ఇంటింటికి చేపట్టిన సోక్ పిట్ నిర్మాణాలను అధికారులతో పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. శనివారం మండల పరిధిలోని కొత్తపేటలో కలెక్టర్ అధికారులతో కలిసి విస్తతంగా పర్యటించి, స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం 5000 జనాభా దాటిన కొత్తపేట గంధంపల్లి గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నిలిపేందుకు స్వచ్ఛభారత్ మిషన్ కింద ఎంపిక చేయడంతో అందుకు అనుగుణంగా చేపడుతున్న పనులను కలెక్టర్ సందర్శించి స్వయంగా పరిశీలించారు. కొత్తపేటలో 1600 మంది జనాభా ఉన్నారని ప్రస్తుతం 200 సోకుపిట్ నిర్మాణాలు జరుగుతున్నాయని, అదే విధంగా కమ్యూనిటీ సోక్ పిట్‌లు 15 చేపట్టగా 8 పూర్తయ్యాయని అధికారులు కలెక్టర్ వివరించారు. తొలుత కొత్తపేటలోని ఇర్ప కన్నాంబ ఇంటిని సందర్శించి నిర్మిస్తున్న సోక్‌పిట్ నిర్మాణాన్ని కలెక్టర్ సందర్శించిపరిశీలించారు. సోక్‌పిట్ నిర్మాణ ఆవశ్యకతను ఆమెను అడిగి తెలుసుకుంటూ ప్రతి ఒక్కరూ ఇంటింటికి నిర్మించుకొని ఆదర్శంగా నిలవాలన్నారు. మిషన్ భగీరథ కనెక్షన్ ఉందా అని అడిగి తెలుసుకుని టాపు లేని పైపును పరిశీలిస్తూ నీరు వృథా కాకుండా టాప్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. చిన్నారులను పలకరించారు. బడికివెళ్తున్నారా..? సార్లు వస్తున్నారా..? ఎంత మంది ఉన్నారు అంటూ పలు ప్రశ్నలు వేశారు. పాఠశాలలకు సెలవులు ప్రకటించినట్లు విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వైకుంఠధామం వినియోగం పై ప్రజలతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. సెగ్రిగేషన్ షెడ్ డంపింగ్ యార్డ్‌ల వద్ద బోర్డు ఏర్పాటు చేయాలని వాటి మార్గాలను సూచించే సూచిక బోర్డులను కూడా ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా కొత్తపేట, గంధంపల్లి గ్రామాల పేర్లు తెలియ చేసేలా సూచికల బోర్డులను గ్రామంలోకి వచ్చే వారికి స్వాగతం పలికేలా బోర్డులను కూడా ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలల్లో ప్రభుత్వ భవనాలలో నిర్మిస్తున్న కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణాలను పరిశీలిస్తూ ప్రణాళిక బద్ధంగా చేపట్టాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. ప్లాస్టిక్ వస్తువుల సేకరణ కొరకు ఏర్పాటు చేసిన ఇనుప జాలీలను పరిశీలిస్తూ ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు చేపడుతూ జరిమానాలు విధించాలని అట్టి విషయాన్ని ప్రజల దృష్టికి తేవాలన్నారు. అదే విధంగా తడి పొడి చెత్త విషయంలో అవగాహన పరచాలని బుట్టలు అందజేస్తూ తడి పొడి చెత్తను క్రమం తప్పకుండా సేకరించి అలవాటుగా మార్చాలి అన్నారు. చేపడుతున్న అభివృద్ధి పనుల ఫోటోలు వీడియోలు తీయించి డాక్యుమెంటేషన్ చేయాలని భావితరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, పంచాయతీ అధికారి నర్మద, ఎంపీడీవో చలపతిరావు, తాహసిల్దార్ రమేష్, వైస్ ఎంపీపీ తాతా గణేష్, ఎంపీఓ వెంకటరమణ, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పుట్టిన నేల కోసం గొంతెత్తిన కవి దాశరధి : ఎమ్మెల్సీ

నవతెలంగాణ-చిన్నగూడూరు



నా తెలంగాణ కోటి రతనాల వీణ అని తన పుట్టిన నేల కోసం గొంతెత్తి నినదించిన కవి సింహం దాశరథి కృష్ణమాచార్యులు అని తక్కెళ్ళపల్లి రవీందర్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని దాశరథి ప్రాంగణంలో దాశరథి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దాశరథి విగ్రహానికి అసిస్టెంట్ కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. తెలుగు భాష సాహిత్యాలతో పాటు రాజకీయ చైతన్యం కోసం కలం పట్టి, గళం విప్పిన ప్రముఖ సాహిత్యవేతలు దాశరథి సోదరులు అని అన్నారు. నేటి తరం యువత విద్యార్థి లోకం మహాకవుల ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. అనంతరం డాక్టర్ మద్దెర్ల రమేష్ రచించిన ఉద్యమ యోధుడు.. కవి సింహం డాక్టర్ దాశరధి కృష్ణమాచార్యుల జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, ధారాసింగ్, చెన్నయ్య, మండల కోఆప్షన్ సభ్యులు మోసిన్ బేగ్, తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బిక్షపతి నాయక్, సీనియర్ జర్నలిస్ట్ గాడిపెళ్లి మధు, సోమేశ్వర్, ఎమ్మార్వో రామకష్ణ వర ప్రసాద్, వివిధ రాజకీయ ప్రముఖులు, కవులు, సాహిత్యవేత్తలు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ఘనంగా దాశరథి జయంతి...

గార్ల : తన కవితలతో ప్రజల గుండెల్లో ధైర్యాన్ని నింపి అగ్నిధారతో తెలంగాణ ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని నింపి నా తెలంగాణ కోటి రతనాల వీణ అని చాటి చెప్పిన మహాకవి, మహనీయుడు దాశరథి కృష్ణమాచార్యులు అని కాంగ్రెస్ నాయకులు టి.కృష్ణ గౌడ్, జి.వెంకటరెడ్డిలు అన్నారు. దాశరథి జయంతి వేడుకలను స్థానిక తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద కాంగ్రెస్ అధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాశరథి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గూడూరులో జన్మించి గార్లలో విద్యను అభ్యసించిన దాశరథి దోపిడీదారులు, రజాకార్లకు వ్యతిరేకంగా తన కవితలతో తెలంగాణ ప్రజల్ని ఉత్తేజపరిచిన మహనీయుడన్నారు. ఈకార్యక్రమంలో నాయకులువీరస్వామి, యం.వినోద, బి.నరసింహారావు, పి.వెంకటేశ్వర్లు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంను ధిక్కరించిన కవి దాశరధి : గుడిపూడి నవీన్ రావు

మహబూబాబాద్ : కవిత్వ పద్యాలను పదునైన ఆయుధంగా చేసుకొని నిజాంను ధిక్కరించిన కవి దాశరధి అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శనివారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు సాహిత్య పిపాసి,కవి, డాక్టర్ దాశరధి జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు మాట్లాడుతూ కవితా పద్యాలను పదునైన ఆయుధాలుగా చేసుకొని నిజాంను ధిక్కరించిన కవి దాశరధి కృష్ణమాచార్యులు అని అన్నారు. నిజాం రాజు జన్మజన్మల బూజు అని నిజాం అధికారాన్ని ధిక్కరించి రుద్రవీణ మీటి అగ్నిధారణ కురిపించి 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని ఎలుగెత్తి చాటి, మాతృభూమిని ప్రస్తుతించి,మాతృభూమి విముక్తి కోసం జైలు శిక్షను అనుభవించారు. దాశరథి మహాకవి కథకుడు, నాటక కర్త అనువాదకుడు, నవలాకర్త, వ్యాసకర్త, చలనచిత్ర, స్వీయ చరిత్రకారుడు ,బాల సాహిత్య నిర్మాత, మహావక్త, విమర్శకుడు,వివిధ ప్రక్రియల్లో 30 దాకా గ్రంథాలు రచించారు. దాశరథి కొంత కాలం అజ్ఞాతవాస జీవితాన్ని గడిపి ప్రజల కష్టాలకు స్పందించి, నిజాం నిరంకుశ పాలన వ్యతిరేక ఉద్యమ కారునిగా, అవిశ్రాంత పోరాటం సలిపి, తెలంగాణ సాంస్కృతికి వారసుడిగా, తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని తన కలంద్వారా నిజాంను ఎదిరించి, తెలంగాణ ప్రజల్ని చైతన్యం చేసినటువంటి గొప్ప కవి దాశరథి అని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ పాలకమండలి సభ్యులు పెద్ది సైదులు, నిమ్మల శ్రీనివాస్ లైబ్రేరియన్ జి విజయేందర్, రుద్రారపు వీరేందర్, బి.భూలక్ష్మి, ధీరజ్, విజ్ఞాన్, ప్రియాంక, అనిత తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



రక్తదానం చేయడం సేవ మాత్రమే కాదని, ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలని లయన్స్ క్లబ్ ఆఫ్ మిలీనియం జనగామ ప్రతినిధి శ్రీరాం శ్రీనివాస్, పూర్వ అధ్యక్షులు నర్సిరెడ్డిలు అన్నారు. శనివారం రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ ఆఫ్ మిలీనియం జనగామ ఆధ్వర్యంలో స్థానిక ఆసుపత్రిలో క్లబ్ సభ్యులు కామని శ్రీనివాస్ బాబు అధ్వర్యంలో పలువురు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా శ్రీరాం శ్రీనివాస్, నర్సిరెడ్డిలు మాట్లాడుతూ ఆపద సమయంలో ప్రాణాలను నిలబెట్టే మహత్తర కార్యం రక్తదానం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గాదె వెంకటేశ్వర్లు, గాదె నర్సింహులు, శ్రీరాం రాంతేజ, బొంతపల్లి నాగరాజు, మేడె పూర్ణచందర్, సురారావు, రాజు, రచ్చ శివకుమార్, సుమన్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్ సమస్యలను పరిష్కరించాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జనగామ రైల్వే స్టేషన్‌లో దీర్ఘకాలంగా తిష్టవేసిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఇక్కడకు వచ్చిన డిఆర్ఎం పరదేశ్ కుమార్ జైన్‌కు వినతిపత్రం అందజేశారు. జనగామ రైల్వే స్టేషన్‌ను డిఆర్ఎం పరిశీలిస్తున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, బిసిసెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ చింతకింది మల్లేశ్‌ల ఆధ్వర్యంలో నాయకులు డిఆర్ఎంను కలుసుకొని స్టేషన్‌లోని సమస్యలను వివరించారు. విజ్ఞాపన పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎం.డి.మాజిద్, జాఫర్ షరీఫ్, సుల్తాన్ గోవింద్‌రెడ్డి, పట్టణ అధికార ప్రతినిధి వేముల మల్లేశం, అజారుద్దీన్, కొంద శ్రీను తదతరులు పాల్గొన్నారు.

రిజర్వాయర్ల గేట్లు ఎత్తివేత - దిగువకు నీటి విడుదల

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లాలో వారం రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో రిజర్వాయర్‌లు నిండడంతో పలుచోట్ల గేట్లను ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేసినట్లు కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య శనివారం ఒక ప్రకనటలో తెలిపారు. జనగామ మండలం చీటాకోడూర్ రిజర్వాయర్‌లోకి, గండిరామారం రిజర్వాయర్‌లోకి వరద నీరు చేయడంతో చీటాకోడూర్ రిజర్వాయర్ వద్ద ఉన్న 4 గేట్లను, గండిరామారం రిజర్వాయర్ వద్ద 2 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. నీటిపారుదల శాఖ జనగామ సర్కిల్ పరిదిలో ఉన్న గండిరామారం, బొమ్మకూరు, చీటాకోడూర్, నవాబ్‌పేట, స్టేషన్‌ఘన్‌పూర్, అశ్వరావుపల్లి, మైలారం తదితర 7 రిజర్వాయర్‌ల వద్ద ఆ శాఖ ఎఇలు, డిఇలతో పాటు సిబ్బంది షిఫ్టుల వారీగా విధులు నిర్వహిస్తున్నారని, ఎప్పటికప్పుడు నీటి మట్టాన్ని తనిఖీ చేస్తూ పరిస్థితులను బట్టి నీటిని విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసకునేందుకు అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉన్నారని నీటిపారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ సుధీర్, ఈఈ మంగీలాల్ తెలిపారు.

పేదలకు ఇంటి నెంబర్లు ఇవ్వాలి : హెచ్.లింగయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని వివిధ కాలనీలో గృహాలు నిర్మించుకున్న పేదలకు మున్సిపల్ ద్వారా ఇంటి నెంబర్లు ఇవ్వాలని న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు హలవత్ లింగ్యా డిమాండ్ చేశారు. శనివారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 58జీవో ప్రకారం పట్టాలు ఇవ్వటానికి సమాయత్తమవుతుంది అని ఇండ్లు నిర్మించుకున్న పేద ప్రజలంతా పట్టాల కోసం ఎదురు చూస్తున్నారని, మహబూబాబాద్ మునిసిపాలిటీ పరిధిలో ఇండ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్న మాధవన్ననగర్, ప్రగతినగర్ ఎర్రబోడు, దొరన్ననగర్, సామ పూలక్కనగర్ కాలనీలలో నివాసం ఉంటున్న వారికి ఇంటి నెంబర్లు ఇంతవరకు కేటాయించకపోవడం వలన వారంతా 58 జీవో ప్రకారం పట్టాలను కోల్పోయి నష్టం పోయే అవకాశం ఉందన్నారు. ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరికి త్వరితగతిన ఇంటి నెంబర్లు కేటాయించవలసిందిగా కోరారు.

26.6 అడుగులకు చేరిన లక్నవరం చెరువు

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని లక్నవరం చెరువు శనివారం ఉదయం 26.6 అడుగులకు చేరుకుంది. ఈ విషయాన్ని నీటిపారుదల శాఖ ఏఈ హర్షద్ ధ్రువీకరించారు. ఈ సందర్భంగా అర్షద్ మాట్లాడుతూ చెరువులోనికి ప్రవాహంగా వచ్చే బొగ్గుల వాగు ప్రవాహం కొనసాగుతుందని సాయంత్రానికి నీటిమట్టం పెరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు.

పర్యాటకులకు కనువిందు...

లక్నవరం చెరువు దాదాపుగా నిండడంతో వేలాడే వంతెన చుట్టు భాగంలో పూర్తిస్థాయిలో నీరు చేరుకుంది. ఇప్పుడు బోటు షికారుకు కూడా అనుకూలంగా వాతావరణం ఏర్పడింది. లక్నవరం పర్యాటక కేంద్రంలో ఏర్పాటు చేసిన పలు ఈవెంట్లను ఇప్పుడు ప్రారంభించనున్నారు. ఎండాకాలం బోటు షికారు లేకుండా ఎలాంటి ఈవెంట్లు లేకుండా పర్యాటకులకు ఎలాంటి వినోదాన్ని పంచకుండా లక్నవరం పర్యాటక కేంద్రం కొనసాగింది. ఇప్పుడు నీరు సమృద్ధిగా చేరడంతో పర్యాటకులు అధిక మొత్తంలో వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అప్పుడే పర్యాటకులు దూర ప్రాంతాల నుంచి వినోదం కోసం పర్యాటక కేంద్రానికి వస్తున్నారు. పర్యాటకుల రాకతో తమ వ్యాపారాలు కూడా కళకళలాడుతున్నాయని చల్వాయి, బుసాపురం గ్రామాల చిరు వ్యాపారులు తెలుపుతున్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని మృతి చెందిన పలువురు కుటుంబాలను ములుగు ఎమ్మెల్యే సీతక్క శనివారం పరామర్శించారు. మండల కేంద్రంలోని పత్తిరి రాజు, పస్ర గ్రామానికి చెందిన గ్రామ అధ్యక్షులు బద్దం లింగారెడ్డి తల్లి బద్దం భారతమ్మ, గ్రామ యూత్ అధ్యక్షులు కొల్లు శ్రీనివాస్ రెడ్డి సోదరుడు కొల్లు మల్లారెడ్డి గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా వారి కుటుంబాలను ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క పరామర్శించి, వారి కుటుంబాలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోలెబోయిన సృజన, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పడిగ పార్వతి, మండల ఇంచార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, సహకార సంఘ పాలకవర్గ సభ్యులు జెట్టి సోమయ్య, పాశం మాధవరెడ్డి,ఏటూరునాగారం మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు రేగ కల్యాణి, ఎంపీటీసీలు చాపల ఉమాదేవి-నరేందర్ రెడ్డి, గోపిదాసు ఏడుకొండలు, ఉపసర్పంచ్ తేళ్ల హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం : కాంగ్రెస్

నవతెలంగాణ-తాడ్వాయి

బాధిత కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని పిఎసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు జాలపు అనంతరెడ్డిలు అన్నారు. ఊరటం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కోటే నర్సింలు కుమారుడి దశదినకర్మకు ఆదివారం ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి, పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోటే నర్సింలు కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరీల వెంకన్న, సింగిల్ విండో డైరెక్టర్ యాషాడం మల్లయ్య, వెంకట్రాంరెడ్డి, నాయకులు కొక్కెర పూర్ణచందర్, వట్టం సమ్మయ్య, సిద్ధబోయిన వెంకటేష్, రమేష్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.



మిషన్ ఇంద్రధనస్సులో టీకాలు వేయాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య

నవతెలంగాణ-ములుగు



ఆగస్టు 7న ప్రారంభం కాబోతున్న ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనస్సులో 2 సంవత్సరాల పిల్లలకు టీకాలు వేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఇంటెన్సీఫైడ్ మిషన్ ఇంద్రధనస్సు 5.0పైన వర్క్ షాపు, మెడికల్ ఆఫీసర్లకు, సూపర్వైజర్ సిబ్బందికి శనివారం ములుగు మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య అధ్యక్షత శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కన్సల్టెంట్ ఎస్ఎంఓ డాక్టర్ ప్రశాంత్, జిల్లా నుండి ఇంటెన్సీ ఫైడ్ మిషన్ ఇంద్రధనస్సు 5.0 పై హైదరాబాద్‌లో ప్రత్యేక శిక్షణ పొందిన డాక్టర్ శ్రీకాంత్ సమన్వయంతో వర్క్ షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ ఆగస్టు 7న ప్రారంభం కాబోతున్న ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో భాగంగా రెండు సంవత్సరంలోపు వయస్సు ఉన్నటువంటి పిల్లలకి డ్రాప్ అవుట్ లెఫ్ట్ అవుట్ వ్యాధి నిరోధక టీకాలు పాక్షికంగా అందడం, మొత్తానికి అందకపోవడం వాటిని ఉద్దేశించి ఇంటింటికి సర్వే నిర్వహించి వారి జాబితాలను తయారు చేయాలని, నూటికి నూరు శాతం వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలోని సమస్యాత్మక ప్రాంతాలకు చెందిన గుత్తి కోయగూడెంలు,సంచారజాతుల వారి ఆవాసాలు, ఇటుక బట్టి కార్మికులు మొదలగు కుటుంబాలలో వారిపై ప్రత్యేకమైన దృష్టి ఉంచి వారందరికీ వ్యాధి నిరోధక టీకాలు వేయాలని, రవాణా సౌకర్యం లేని గ్రామాల్లో ఉన్నటు వంటి పిల్లలను గుర్తించి టీకాలు ఇవ్వాలని కోరారు. సర్వలెన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ సర్వే చేయు విధానం, వ్యాధి నిరోధక టీకాల పట్టికను, టీకాల ఆవశ్యకతను, టీకాలు ఇచ్చు విధానం, సాంకేతికమైనటువంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు.గర్భిణీ స్త్రీలు, పిల్లలు వివరాలను ప్రత్యేకమైన యువిన్ యాప్‌లో నమోదు చేయాలని కోరారు. డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ టీకాలకు సంబంధించిన సందేహాలను సిబ్బందికి నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది డెమో తిరుపతయ్య, సిహెచ్ దుర్గారావు, సంపత్రావు, హెచ్ఈ సంపత్, భాస్కర్, సరూప, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన వైద్యులు, సూపర్వైజర్ సిబ్బంది పాల్గొన్నారు.

అటవీ గ్రామాల్లో వైద్య శిబిరాలు

నవతెలంగాణ-వాజేడు



వాజేడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో మొరుమూరు పంచాయతీలోని ప్రగల్లపల్లి, బొల్లారం, మురుమూరు కాలనీ గ్రామాల్లో డాక్టర్ జ్ఞానస ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామాల్లోని ప్రతి ఇంటిని సందర్శించి ఆరోగ్య సమస్యలు వున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ వర్షాకాల సీజన్లో అంటువ్యాధులు, ప్రమాదకర డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు వచ్చే అవకాశం ఉన్నందున, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రాత్రి పూట దోమ తెరలు వాడాలని సూచించారు. జ్వర పిడిత వ్యక్తులను వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి, గర్భవతులు, బాలింతలకు మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కోటిరెడ్డి,రాజేశ్వరి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కవాతుతోనే క్రమశిక్షణ : ఎస్పీ గౌస్ ఆలం

నవతెలంగాణ-ములుగు



కవాతునే క్రమశిక్షణ ఉంటుందని జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం అన్నారు. ములుగు జిల్లాలోని పోలీస్ నూతనంగా బ్యాండ్ టీం శిక్షణ పూర్తి చేసుకున్న నెలవారీ పెరేడ్ తనిఖీలో భాగంగా శనివారం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా ఎస్పీ గౌస్ ఆలం పెరేడ్ టీంను అదనపు ఎస్పి సదానందం పర్యవేక్షించగా రిజర్వు ఇన్స్పెక్టర్ అడ్మిన్ వెంకటనారాయణ పెరేడ్ కమాండర్‌గా వ్యవరించగా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎస్పీమాట్లాడుతూ ఇంతకు ముందు కన్నా కవాతు ప్రదర్శన మెరుగు పడిందని ఇంకా మెరుగైన ప్రదర్శన చేయవచ్చునని తెలిపారు. అదనపు ఎస్పీ సదానందంను, ఆర్ఐ అడ్మిన్ వెంకటనారాయణను పెరేడ్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరిని అభినందించారు. ఈ పెరేడ్‌లో అదనపు ఎస్పి సదానందం, ఆర్ఐ అడ్మిన్ వెంకటనారాయణ, ఆర్ఎస్ఐ సమ్మయ్య, రవీందర్, సోమయ్య పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని కడియంకు వినతి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మహిళా సంఘాల కమ్యూనిటీ భవనానికి నిధులు మంజూరు చేయాలని మండలంలోని నమిలిగొండ గ్రామంలోని మహిళా సంఘాల నాయకులు, ప్రతినిధులు శనివారం మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని ఎంపిటిసి పురుమాని రజాక్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు తమ గ్రామంలో మహిళా సంఘాల భవనం లేదని, భవనానికి నిధులు చేయాలని అడిగిందే తడువుగా ఎమ్మెల్సీ కడియం స్పందించి, తన సీడీఎఫ్ నిధుల నుంచి 10 లక్షల రూపాయలు మంజూరీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఉప్పలస్వామి, మహిళా సంఘాల నాయకులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఫిల్టర్ బెడ్‌ను పరిశీలించిన చైర్ పర్సన్

నవతెలంగాణ-జనగామ



పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు శుద్ధ నీటినందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జనగామ మునిసిపల్ చైర్ పర్సన్ పి.జమున అన్నారు. పట్టణ ప్రజలకు నీటి సరఫరా చేసి చిటకూడు రిజర్వాయర్ ఫిల్టర్ బెడ్‌ను శనివారం మున్సిపల్ కమిషనర్‌తో కలిసి చైర్ పర్సన్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వాయర్‌లో నీరు అధికంగా రావడం ద్వారా ఫిల్టర్ బెడ్‌లో వరద నీరు వచ్చిందని తెలిపారు. అందువల్లనే శనివారం పట్టణ ప్రజలకు సింహరాశి చేసే మంచినీరు రంగుగా వచ్చాయన్నారు. కొత్తగా వచ్చి చేరిన నీటి వలన నీటి కలుషితం అయ్యిందన్నారు. ఫిల్టర్ బెడ్లోకి వచ్చిన కొత్త నీటిని తొలగించి సక్రమంగా నీటి నిర్వహణ చేసి ప్రజలకు మంచిదేనా సరఫరా చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.

రైతులకు అందుబాటులో ఎరువులు

పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్

నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రైతులకు సరిపడే ఎరువులను సిద్ధంగా ఉంచినట్లు పిఎసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో సంపత్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. మండల రైతులకు సరిపడే ఎరువులను సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. ఏలాంటి పరిస్థితుల్లోనైనా ఎరువుల కొరత ఉండకుండా చూసేందుకు ముందుగానే ఎరువుల నిలువలను గోడౌన్లకు తరలించి నిల్వ చేసినట్లు తెలిపారు. సరసమైన ధరలతో ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున మండలంలో అత్యధిక శాతం వరి సాగు ఉన్నందున మొదట డిఎపి వినియోగం అధికంగా ఉంటుందని, యూరియా సాధారణంగా ఎప్పుడు వాడుతానే ఉంటాము కాబట్టి రైతులు ప్రభుత్వ నిర్ణయిత ధరలకు విక్రయిస్తున్న పిఎస్ఎస్ పరిధిలో ఎరువులను కొని పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందాలన్నారు. వ్యవసాయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఖరీఫ్ ప్రారంభంలోనే సరిపడా ఎరువుల నిల్వలను తరలించుకున్నట్లు పేర్కొన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతిసంఘం, తాడ్వాయి అందిస్తున్న సౌకర్యాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ
ఆదివారం 23 జూలై 2023
5

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

నవతెలంగాణ-ఐనవోలు

మండల నూతన ఎస్సైగా వంగల నవీన్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఐనవోలు ఎస్సైగా విధులు నిర్వహించిన వెంకన్న ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ కి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కొండపర్తి గ్రామ నాయకులు బాధ్యతలు స్వీకరించిన ఎస్సై నవీన్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై నవీన్ కుమార్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పట్ల ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. అలాగే వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో కొండపర్తి గ్రామ సర్పంచ్ కట్కూరి రాజమణి బెన్సన్, గ్రామ వార్డు సభ్యులు మదాసు రజినీ వేణు, గ్రామ నాయకులు,వరంగంటి సత్యనారాయణ రెడ్డి, పిట్టల శ్యాంసుందర్, గువ్వల శేఖర్, గ్రామ ఆటో యూనియన్ అధ్యక్షుడు కట్ల సాంబరాజు పాల్గొన్నారు.

డీఆర్ఎంలకు సన్మానం



నవతెలంగాణ-కాజీపేట

సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్ డిఆర్ఎం అభయ్ కుమార్ గుప్తా ఇటీవల బదిలీ అవ్వగా, నూతన సికింద్రాబాద్ డివిజన్ డిఆర్ఎంగా భటేశ్వర్ కుమార్ జైన్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిరువురిని తెలంగాణ రైల్వే జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభయ్ కుమార్ గుప్తకు వీడ్కోలు, బటేశ్వర్ కుమార్ జైన్ కు ఆహ్వాన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్ కోండ్ర నర్సింగారావు, కో కన్వీనర్ లక్ష్మి నారాయణ, సభ్యులు వెంకటేష్, కరుణాకరా చారి, గౌస్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీపీఐ సీనియర్ నాయకులు రాజమౌళి



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ సీనియర్ నాయకులు రాజమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమ్మె శనివారం17వ రోజుకు చేరుకుంది. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ ఉద్యోగుల మండల అధ్యక్షుడు బండారి రమేష్ అధ్యక్షతన నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను ఉద్దేశిస్తూ ఆయన మాట్లాడారు. 17 రోజులుగా నిరవధికంగా గ్రామపంచాయతీ కార్మికులు తమ న్యాయమైన కోరికలు తీర్చాలని డిమాండ్ చేస్తూ 12 కార్మిక సంఘాలతో ఐక్యవేదిక ఏర్పాటు చేసి 40 వేల మంది 12 వేల గ్రామపంచాయతీలలో సమ్మె చేయడం జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకపోవడం తీవ్రమైన అన్యాయమన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం దిగివచ్చి వెంటనే కార్మికుల యొక్క జీతాలు పెంచి పర్మినెంట్ చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో, రాష్ట్రంలో కార్మికులు కష్టజీవులు శ్రమజేసి సంపదను సృష్టిస్తే తిరిగి ఆ శ్రమ కార్మికులకు చేరకుండా ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగం ప్రకారం15అధికరణం కింద సామాజికంగా ఆర్థికంగా షెడ్యూల్డ్ కులాల వారికి షెడ్యూల్డ్ జాతుల అభివద్ధికి వెనుకబడిన తరగతుల వారికి రాజ్యం ప్రత్యేకమైనటువంటి సదుపాయాలు కల్పించినప్పటికీ పాలకులు మాత్రం కార్మికుల పట్ల కక్ష సాధింపు ధోరణి వ్యవహరిస్తూ శ్రమను దోచుకుంటూ చాలీచాలని వేతనాలను అరకొర సౌకర్యాలను కల్పించడం అంటే రాజ్యాంగాన్ని ధిక్కరించడమేనన్నారు. గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న దళితులు బహుజనులు భారత రాజ్యాంగంలోని 15 వ అధికరణ కిందికి వస్తారని వీరిని వెంటనే పర్మినెంట్‌చేసి జీవో 60 అమలు చేసి కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

దేశంలో మొత్తం 4120 మంది ఎమ్మెల్యేలు 462 మంది ఎమ్మెల్సీలు ఉన్నారని వీరికి నెలకు రెండు లక్షలు జీతభత్యాలను కలుపుకొని ఉంటుందన్నారు. సంవత్సరానికి 1100 కోట్ల జీతభత్యాలు వీరు తీసుకుంటారని కానీ కష్టజీవులకు కార్మికులకు మాత్రం వేతనాలు ఇవ్వకపోవడం కార్మిక వర్గం సష్టించే సంపదను రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధుల పేరుతో దోచుకుంటున్న దొంగల రాజ్యమని నినదించారు. అదే రకంగా దేశంలో ఎంపీలు రాజ్యసభ సభ్యులు సంవత్సరానికి 50 వేల కోట్ల రూపాయలు జీతభత్యాల పేరుతో దూచేస్తున్నారని ధ్వజమెత్తారు. పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మూలనతోటే కార్మిక వర్గానికి విముక్తి కలుగుతుందని ఆర్థిక పోరాటాలతో పాటు రాజకీయ పోరాటాలలో శ్రామిక వర్గం రాటుదేలాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ పంచాయతీ ఉద్యోగుల ప్రధానకార్యదర్శి కుక్కమూడి నరేష్, అధ్యక్షులు బండి రమేష్, చీకటి కొమురయ్య, బొక్క శోభన్, వెల్తూరు ప్రమీల, ఐలమ్మ సరోజన, సరిత, గీత, వెంకటలక్ష్మి, మల్లక్క, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతోనే మానవాళికి మనుగడ

నవతెలంగాణ-శాయంపేట

మొక్కలతోనే మానవాళికి మనుగడ లభిస్తుందని స్థానిక సర్పంచ్ కందగట్ల రవి అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా శనివారం శాయంపేట గ్రామంలోని బీసీ కాలనీలో ఇంటింటికి వెళ్లి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవి మాట్లాడుతూ గ్రామ నర్సరీలో పదివేల మొక్కలను పెంచామని, హరితహారం లో భాగంగా ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన తైవాన్ జామ, ఉసిరి, అల్లనేరేడు, నిమ్మ, గులాబీ, మాంధార మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలునాటడమే కాకుండా వాటిని సంరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మైనంపల్లి సుమన్, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ రేణిగుంట్ల సదయ్య, నాయకులు ఉప్పు నరసయ్య, కార్తీక్ పాల్గొన్నారు.

శాయంపేట ఎస్సైగా దేవేందర్

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట నూతన ఎస్సైగా దామెరుప్పుల దేవేందర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై దేవేందర్ కు పోలీస్ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సైగా విధుల్లో చేరిన డి. దేవేందర్ ను ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డిమర్యాదపూర్వకంగా కలిసిపుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ శరత్, వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, సర్పంచ్‌లు చిట్టిరెడ్డి రాజిరెడ్డి, కందగట్ల రవి, ఉపసర్పంచ్ మైనంపల్లి సుమన్, మైలారం ఎంపీటీసీ గడిపే విజయ విజయ కుమార్, నాయకులు మారపల్లి మోహన్, బత్తుల కార్తీక్, మైనంపల్లి కరుణ బాబు, మైనంపల్లి పాపయ్య, పొడిచెట్టి గణేష్, చల్ల శ్రీనివాస్ రెడ్డి, గంట శ్యాంసుందర్ రెడ్డి కర్నాకర్, రాజేందర్, పసుల ప్రవీణ్, మహేష్, రాజు లు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వం జాప్యం

నవతెలంగాణ-పర్వతగిరి

గత ఎండాకాలం సీజన్‌లో అకాల వర్షాలతో మొక్కజొన్న పంటలు చేతికొచ్చే సమ యంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల పూర్తిగా దెబ్బతిన్నాయని ఈ క్రమం లో రైతులకు నష్టపరిహారం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని జాప్యం చేస్తోందని, వెంటనే రైతులకు పరిహారం చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల కేంద్రం లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.కేవలం పది రోజుల్లో వ్యవసాయ అధికారులతో సమగ్రపంట సర్వే చేసి పంపిణీ చేస్తామని రైతులకు హామీ ఇచ్చి, నెలలు గడుస్తున్నా రైతులకు ఇచ్చిన మాట తప్పిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇచ్చినమాట ప్రకారం రైతులకు వెంటనే పరిహారం చెల్లించా లని డిమాండ్ చేశారు.లేని యెడల రైతుల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతా మని హెచ్చరించారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సైకి శుభాకాంక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల నూతన సబ్‌ఇన్స్పెక్టర్ గా విధుల్లో చేరిన ఇ.వీరభద్రరావు ను శనివారం ఏనుగల్ గ్రామ మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు ధమిశెట్టి నర్సింగమ్, ఉ ప సర్పంచ్ పెండ్లి రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మసాని వెంకట్, బీ ఆర్ ఎస్ మండల యువత అధ్యక్షుడు గూడ నరేందర్ వర్మ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

బాధిత కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో కొల్లూరి వీరయ్య తల్లి శనివారం అనారోగ్యం తో మతి చెందగా స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతీ సోమేశ్వర్ రావు మతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రంగు జనార్దన్,వార్డు సభ్యులు,నాయకులు,స్థానికులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గ సొసైటీ కాలనీకి చెందిన దిడ్డి రాములు (58) శనివారం అనారోగ్యంతో మరణించాడు. రాములుది అత్యంత నిరుపేద కుటుంబం కావడంతో కుటుంబ సభ్యులు దహన సంస్కారాలు చేసేందుకు ఇబ్బందులు పడ్డారు. విషయం తెలు సుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుడు భూక్య మోతిలాల్ నాయక్ మానవతా దృక్పథంతో రాములు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో రాములు కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

గీతా కార్మికులకు ప్రమాద బీమా రూ.10 లక్షలు అందించాలి

మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్



నవతెలంగాణ-హన్మకొండ

ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి పడిన గీత కార్మికులకు ప్రమాద బీమా కింద రూ.10 లక్షలు అందించాలని, గీత కార్మికులకు కూడా గీతా బంధు అమలు చేయాలని మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేని నర్సాగౌడ్ డిమాం డ్ చేశారు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని గీత వృత్తిలో కొనసాగుతున్న గీత కార్మికుల కష్టాలను ఆయన వివరించారు. శనివారం హన్మకొండలోని ప్రైవేటు కళాశాలలో మోకుదెబ్బ వరంగల్. హన్మకొండ జిల్లాల మహాసభలు జరిగాయి. ఈ సభల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గీత కార్మికులు ఎదుర్కొంటున్నా సమస్యలను పాలకులు పట్టుంచుకోవడం లేదని ప్రమాద వశాత్తు తాటి. ఈత చెట్ల పై నుంచి పడిన కార్మికులకు ప్రభుత్వం తగిన విధంగా నష్ట పరిహారం అందించడంలో ప్రభుత్వంవిఫలం చెందినదని అన్నారు.మెడికల్ బోర్డు షరతులు తొలగించాలని, ప్రతి మండల కేంద్రంలో గౌడ కమ్యూనిటీ హల్ నిర్మాణం చేయాలని. కల్లును మత్తుపానీయం నుంచి తొలగించాలని, జనగాంజిల్లాకు సర్వాయి పాపన్న పేరుపెట్టాలని డిమాండ్ చేశారు. అదే విధంగా గీత కార్మికులు పడుతున్న ఇబ్బందులపై రాష్ట్రంలో మోకుదెబ్బ పోరాటం చేస్తుందని అన్నారు. 560 జీవోను అమలు చేయాలని. హైదరాబాద్‌లోను ట్యాంక్ బండ్‌పై సర్వాయి పాపన్న విగ్రహం పెట్టి సముచిత గౌరవం ఇవ్వాలన్నారు.

గీత కార్మికులకు గీత బంద్ ను అందించాలని. ఉచితంగా మోపెడ్ వాహనాలను అందించి ఆదుకోవాలని, గౌడ జనాభా ప్రతిపదికనా రాజకీయ పార్టీలు సీట్ల కేటాయింపు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మోకు దెబ్బను బలోపేతం చేసేందుకు సమావేశం లను నిర్వహించడం జరుగుతున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి దొమ్మెట రమేష్ గౌడ్, కోశాధికారి బాలేశంగౌడ్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టగాని రవీందర్ గౌడ్. రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్, జిల్లా అధ్యక్షులు గంప రాజేశ్వర్ గౌడ్, జిల్లా గౌరవ అధ్యక్షులు గోడిశాల సదానందం గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సంతోష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దెల సాంబయ్య గౌడ్, సీనియర్ నాయకులు మాచర్ల ఐలుమల్లు, రామగోని సుధాకర్ గౌడ్, గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, సలహా దారులు నల్లమస రమేష్ గౌడ్ లు పాల్గొన్నారు. అనంతరం హన్మకొండ. వరంగల్ జిల్లా కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-రాయపర్తి

ఎర్రబెల్లి దయాకర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా నిర్వహించగా శనివారం అధిక సంఖ్యలో దరఖాస్తులు రావడంతో ఎంపీపీ జినుగుఅనిమిరెడ్డి దగ్గరుండి మేళాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వాహనదారులు ఈఅవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారికి ఇది సువర్ణ అవకాశం అన్నారు. ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత కోసం జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని, అరుదైన సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఘనత మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మాత్రమే దక్కుతుందని కొనియాడారు. అర్హులు పదవ తరగతి మెమో జిరాక్స్, ఆధార్ కార్డ్, పాన్‌కార్డుజిరాక్స్‌లు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, పూసమధు, గబ్బేట బాబు, సర్పంచ్ నలమాష సారయ్య, ఎంపీటీసీ చిక్కొండ రజిత వవీరాస్వామి, కుందూరు యాదగిరిరెడ్డి, గ్రామ ఇంచార్జీలు ఆశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

పైన పటారం... లోన లొటారం...!

నత్తనడకన సాగుతున్న మన ఊరు మనబడి పనులు,


ఇష్టారాజ్యంగా పనులు నిర్వహణ

కొరవడిన అధికారుల పర్యవేక్షణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని 17 ప్రభుత్వ స్కూళ్ల అభివృద్ధిలో భాగంగా మనఊరి-మన బడి కింద ఎంపిక చేశారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టగా సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రభుత్వం లక్ష్యం నీరుగారి పోతుందని ఆయా గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని జెడ్పీఎస్ఎస్ పర్వతగిరి ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మన బడి పనులు పూర్తి అయ్యాయి అనే మాట కేవలం అధికారుల వరకు మాత్రమే అని చెప్పు కోవచ్చేమో ? 90 శాతం పనుల నిర్వహణ చూస్తే పైన పటారం లోన లొటారం అన్న చందంగా తయారైంది. బడికి రంగులు దిద్ది, హంగులు ఆర్భాటాలు చేసినా నాణ్యత కలిగిన పనులు చేపట్టలేదు. అలాగే మండలం లోని





కొంకపాక, గుంటూరుపల్లి, చింతనెక్కొండ, ఎంపీ యుపిఎస్ బూరుగుమడ్ల, అన్నారం షరీఫ్, టూక్యనగర్, పెద్ద తండా, పర్వతగిరి, కొంకపాక, కల్లెడ, గుంటూరుపల్లి, గోపనపల్లి, ఏనుగల్లు,చౌటపల్లి, చింత నెక్కొండ పాఠశాలలను ఎంపిక చేశారు. కాగా మనఊరు-మన బడి, ఎస్ఆర్ఈజీఎస్ కింద రూ.5,68,36,000లు నిధులు మంజూరైనట్లు ఏఈ కృపాకర్ చెప్పారు. జెడ్పీఎస్ఎస్ చింతనెక్కొండ, గుంటూరుపల్లి పాఠశాలలో డైనింగ్ హాల్ డ్రింకింగ్ వాటర్ టాయిలెట్ బ్లాక్ కిచెన్ సెడ్, మేజర్, మైనర్ రిపేర్ల పనులు ఇంకా నత్తనడకన సాగుతున్నాయి. ఎంపీ యుపిఎస్ చింతనెక్కొండ, ఏనుగల్లు, గోపనపల్లి, గుంటూరుపల్లి, కొంకపాక, పెద్దతండాలలో టాయిలెట్ బ్లాకు కాంపౌండ్ వాల్స్ కిచెన్ షెడ్లు అసంపూర్తిగా నిర్మాణం చేపట్టడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఆయా పాఠశాలల్లో సంబంధిత కాంట్రాక్టర్లు పనుల నిర్వహణను పూర్తి స్థాయిలో నాణ్యతతో చేయకపోవడంతో అవి కొద్ది రోజులకే మళ్లీ రిపేరుకు వస్తాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పనులు చేసే సమయంలో సంబంధిత ఏ ఈ కపాకర్ కాంట్రాక్టర్ లతో కుమ్మక్కై నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదు.కాగా పర్యవేక్షణ చేయడం లేదని దీంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. కాగా ఇప్పటివరకు 60 శాతం పనులు మాత్రమే పూర్తికాగా, అధికారులు మాత్రం 90 శాతం పనులు పూర్తయినట్లు రికార్డుల్లో చూపిస్తున్నారు. పనులు పూర్తికాకముందే బిల్లులు పూర్తిస్థాయిలో చెల్లించడం అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కయ్యారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఆయా పాఠశాలల్లో నిర్వహించిన పనులపై ఉన్నత అధికారులు వెంటనే స్పందించి విచారణ నిర్వహించాలని కోరుతున్నారు.

ఉత్సాహాన్ని నింపిన ఆల్ఫోర్స్ డాజిల్-2023

సాంస్కృతిక కార్యక్రమాలతో సంబురాలు - ప్రతిభ గల విద్యార్థులకు ప్రోత్సాహకాలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని చింతగట్టు జగతి గార్డెన్స్‌లో శనివారం హన్మకొండ ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలల ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి చదువుల తల్లి జ్ఞాన సరస్వతి చిత్రపటానికి ఆయన పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్నిఆయన ప్రారంభించారు.ఈసందర్భంగా వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలను అంద జేసి మాట్లాడారు. విద్యార్థులకు కళల వైభవాన్ని విశ్లేషించి చెప్పాలని తద్వారా వారికి కళల పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలపట్ల అవగాహన ఉండాలని అందులో విద్యార్థులు పాల్గొనడానికై ఎంతగానో ఆసక్తితో ఉండేలా ప్రోత్సహించాలన్నారు. మన దేశ చరిత్ర విభిన్న కళలకు విశిష్టమైనదని గుర్తు చేశారు. మనదేశంలో ఉన్నటువంటి కళలు, సాంప్రదాయాలు మరేదేశంలో ఉండవని తెలిపారు. విద్యార్థులకు వారాంతపు వినోద కార్యక్రమాలను సైతం నిర్వహిస్తూ వారిలో దాగి ఉన్నప్రతిభను వెలికితీయడంలో సఫలీకృతులం అవుతున్నామని హర్షం వ్యక్తం చేశారు.

ఆల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ప్రణాళికాబద్ధంగా విద్యా బోధన చేస్తూ విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను, సృజనాత్మకతను వెలికితీయడానికై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషిచేసేలా వారికి కావాల్సిన వనరులను కల్పించి అద్భుతాలు సృష్టిస్తున్నామని తెలిపారు. ఆల్ఫోర్స్ విద్యా సంస్థల్లో విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించే విధంగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి లక్ష్యం వైపు అడుగులు వేస్తూ లక్ష్య సాధన కోసం నిరంతరం శ్రమించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వేడుకలను పురస్కరించుకొని అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ఊహాన పడితే, బుల్లెట్టు బండి, జై శ్రీరాం.. జై శ్రీరాం.., హ్యాపీడేస్... హ్యాపీడేస్... నృత్యాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వివిద బ్రాంచిల ప్రధానోపాధ్యాయులు సుధాకర్,వెంకట్, సుమలతతో పాటు అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి నమిండ్ల శ్రీనివాస్



నవతెలంగాణ-హసన్‌పర్తి

పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నమిండ్ల శ్రీనివాస్ అన్నారు. గ్రేటర్ 2వ డివిజన్ పరిధి వంగపహాడ్‌లో డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు ఆధ్వర్యంలో పార్టీలో చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా పలు పార్టీల నుంచి చేరిన నాయకులు, కార్యకర్తలకు ఆయన పార్టీ కండువాకప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నమిండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని ఈ రెండు పార్టీలు ప్రజాధనాన్ని దోచుకోవడానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. పేద ప్రజలకు అభివద్ధి, సంక్షేమ ఫలాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉండి కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను, గృహ నిర్బందాలు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నా ప్రజలపక్షాన నిలబడి వారికీ న్యాయం చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. వర్ధన్నపేటలో కాంగ్రెస్ జెండా ఎగరావేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ పొలం అనిల్‌రెడ్డి, పుట్ట తిరుపతి, పొన్నాల అజయ్, కొడిపాక మధు, బొక్క రాజు, మంద జీను, చింతమ్ రమేష్, పొన్నాల సందీప్, దోమ సురేష్, బోయిని మల్లారెడ్డి, మడల సమ్మయ్య, మాడూరి కుమారస్వామి, నల్లభ్యుల రవీందర్, రాము, రుద్రారపు తేజ, బాబు, గోనాలా వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-కాజీపేట

హైదరాబాదునందు నిర్వహించే మాదిగల విశ్వరూ ప మహాసభను విజయ వం తం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ అంబాల చంద్ర మౌళి అన్నారు. శనివారం కాజీపేట మీడియా పాయింట్ నందు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ముఖ్య కార్యకర్తల సమావేశం నాయకులు బండారి సురేందర్‌మాదిగ అధ్యక్షతన నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబాల చంద్రమౌళి హాజరై మాట్లాడుతూ ఆగస్టు రెండోవారంలో ఛలోహైదరాబాద్ మాదిగల విశ్వరూపం మహాసభ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా మాదిగల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుండగా ఉండే వైఖరికి నిరసనగా విశ్వరూప మహాసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ, ఎం ఈ ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు కుమ్మరి రాజయ్య మాదిగ, నాయకులు అక్కేనకుంట వెంకటస్వామి, సారంగపాణి, వెంకటస్వామి, గంగారపు శ్రీనివాస్, శనిగారపు రవీందర్, సతీష్, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై విచారణ జరపాలి



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మంద సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం అయిన విలేకరులతో మాట్లాడుతూ శాయంపేట వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అనేక అక్రమాలు జరిగినట్లు తెలిపారు. రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు తక్కువగా జమ అయ్యాయని, ఇదే విషయమై నిర్వాహకులను రైతులు ప్రశ్నిస్తే రైస్ మిల్లర్లు అధిక తరుగు తీసారని దాటవేస్తున్నట్లు తెలిపారు. కొంత మంది రైతులకు నిర్వాహకులు ఇంటికి పిలిచి డబ్బులు చెల్లిస్తున్నట్లు ఆరోపించారు. రైతులు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కొనుగోలు కేంద్రం నిర్వహణపై సమగ్ర విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వికాస్, దేవేందర్, నరేష్, మనోజ్, సాయితిలక్ తదితరులు పాల్గొన్నారు.

మా హక్కులు మాకే కావాలి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మా హక్కులు మాకే కావాలని వడ్డెర సంఘం మండ ల అధ్యక్షులు అల్లపు యాదగిరి అన్నారు. మండల కేంద్రంలో గ్రానైట్‌వాళ్లు మా పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని ఏళ్లుగా తమ కులస్తులు గుట్టలపై ఆధారపడి బండ కొట్టుకొని జీవించే వాళ్ళని గుర్తు చేశారు. గ్రానైట్ ఫ్యాక్టరీలుపడిన తర్వాత తమ జీవనోపాధి కోల్పోయామన్నారు. ఇప్పటికైనా గుట్టలపై వడ్డెర కులస్తులకు హక్కులు ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. తాసిల్దార్ గుజ్జుల రవీందర్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు.

అనంతరం ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్‌ను కలిసి తమ బాధలను విన్నవించగా ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి వెళ్లి, తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. సుమారు 200 మంది వడ్డెరలు గుట్టల వద్ద ఆందోళన ధర్నా నిర్వహించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రకాష్



నవతెలంగాణ-నల్లబెల్లి

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రకాష్ వైద్య సిబ్బందికి సూచించారు. మండలంలోని మేడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం తనిఖీ చేసి గ్రామాలలో వైరల్ జ్వరాల సర్వే నిర్వహించి మందులను అందించాలని, గర్భిణి స్త్రీలకు, పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించడం, మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు ఆరోగ్య విద్య అందించడం, మొదలగు కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు.

ఈ కార్యక్రమంలో వైద్య అధికారి శశికుమార్, పల్లె డాక్టర్ నగేష్, నవీన్, స్టాఫ్ నర్స్ హేమలత, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై బీఎల్ఓలకు శిక్షణ



నవతెలంగాణ-నడికూడ

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని పరకాల ఆర్డీవో కె.శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో తహసిల్దార్ వి.మహేందర్ ఆధ్వర్యంలో మండలంలోని బూత్‌స్థాయి అధికారులకు (బిఎల్ఓ) శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణలో భాగంగా కొత్త ఓటర్లను నమోదు చేసుకోవడం సవరణలు ఓటునమోదు యాప్ ఎలా ఉపయోగించాలో వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ అక్టోబర్ 01-2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఫామ్ సిక్స్ లో పూర్తి వివరాలు నింపి బిఎల్‌ఓల వద్దకానీ ఆన్లైన్లో కానీ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఓటుహక్కు కలిగిన వారు తమకు సంబంధించిన వివరాలలో ఏమైనా తప్పులు ఉంటే వాటి సవరణల కోసం ఫామ్ 8లో సరైన వివరాలు నింపి బీఎల్‌ఓ లకు అందజేయాలని సూచించారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అర్.సత్యనారాయణ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లావుడియ హేమ నాయక్, ఏఎస్ఓ నాగేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ ఎం.శ్రీధర్ అలాగే బిఎల్వోలు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా పదవి బాధ్య తలు చేపట్టి మొదటిసారిగా నడికూడ మండలానికి వచ్చిన ఆర్డీవో శ్రీనివాస్ ను పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

అదనపు కలెక్టర్ మహేందర్‌జీని కలిసిన వీసం సురేందర్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్‌గా మహేందర్‌జీ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను ఆత్మ డైరెక్టర్ వీసం సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు కందుకూరి సాయి చంద్, తీగల మల్లారెడ్డి, పత్తిపాక అరుణ్ కుమార్‌లు పూల మొక్కను అందజేసి శాలువాతో సన్మానించారు.

వాహనదారులు తప్పనిసరిగా ధ్రువపత్రాలు కలిగిఉండాలి: ఎస్సై రమేష్

నవతెలంగాణ-చిట్యాల

వాహనదారులు తప్పనిసరిగా వాహనపత్రాలు కలిగి ఉండాలని ఎస్సై జె. రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని జూకల్ శివారులో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో సరైన పత్రాలు లేని 10 వాహనాలకు చలానాలు వేయడం జరిగిందని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపిన భాష వేణి రాజ కొమురయ్య పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు .ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలను ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుల్ నవీన్, అస్లాం, జానీలు పాల్గొన్నారు.

ఘనంగా దాశరథి జయంతి వేడుకలు



నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి ఆధ్వర్యంలో మహాకవి దాశరథి కష్ణమాచార్య 99వ జయంతిని పురస్కరంచుకొని శనివారం జిల్లా కేంద్రంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. దాశరధి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళలర్పించారు. ఈ సంధ్బంగా భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కన్నీటి ధారను 'అగ్ని ధార'గా మార్చి నిజాం పాలనపై నిప్పులు కురిపించిన "దాశరధి కష్ణమాచార్య"అన్నారు. నిజాం వ్యతిరేక పోరులో పాల్గొన్నందుకు బంధించబడి నిజామాబాద్ ఖిల్లా జైలుకు తరలిస్తే అక్కడ జైలు గోడలపై కూడా "నా తెలంగాణ కోటి రతనాల వీణ" అని బొగ్గుతో రాసిన కవి యోధుడు ప్రజాకవి దాశరథి అని కొనియాడారు. ఈకార్యక్రమంలో నాయకులు చీకటి గణేష్, అభిలాష్‌రెడ్డి, కుమార్ స్వామి, సందీప్‌గౌడ్, వంశీ, వినయ్‌కుమార్, శ్రీనాథ్, సాయికుమార్, పవన్, భారత్‌రెడ్డి, నరేష్, హరీష్, విన్ను, సనత్ కుమార్, ప్రశాంత్ తదితరలున్నారు.

మహిళా కాంగ్రెస్ కమిటీ నియామకం



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రివర్యులు, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు శ్రీనుబాబుల అదేశాల మేరకు మహదేవ్‌పూర్ మండలం బెగులూర్ గ్రామంలో శనివారం మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బందెల సత్తమ్మ అధ్వర్యంలో మహిళ కాంగ్రెస్ కమిటి వేయడం జరిగింది. అధ్యక్షురాలిగా పర్తిరెడ్డి లక్ష్మి, ఉపాధ్యక్షురాలిగా ముత్యాల జ్యోతి, ప్రధాన కార్యదర్శిగా బుర్రి రాజక్క, కార్యదర్శిగా కొయ్యల లక్ష్మి ప్రచార కార్యదర్శులుగా కారు లక్ష్మి, కోశాధికారిగా చిగురు విజయ, అధికార ప్రతినిధిగా దూలం మల్లక్క, కార్యవర్గ సభ్యులుగా పంతంగి సరిత, చల్ల రాజమని, దోమల సత్తమ్మ, మెండ మౌనిక, లక్ష్మి, గౌరక్క, రాజమ్మ, రజిత, సుగుణ, స్వరూపలు ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో జెడ్పిటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఆకుల రాజయ్య, మల్లా గౌడ్, పోచమల్లు, ములుకల ఓదెలు, పంతంగి రాము, మానిపల్లి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటన భారత మహిళలోకానికి ఆవేదనకరం
టీపీసీసీ మహిళ కార్యదర్శి ఆంగోతు సుగుణ

నవతెలంగాణ-కాటారం



మణిపూర్ రాష్ట్రంలో గిరిజన తెగకు చెందిన ఇద్దరు మహిళలను గిరిజనేతర వర్గాలు వ్యవస్థను చేసి ఊరేగింపుగా తీసుకువచ్చి మానభంగం చేయడం యావత్ భారత్ మహిళ లోకంను ఆవేదనకు గురిచేసిందని టీపీసీసీ మహిళా కార్యదర్శి, కాటారం మాజీ జెడ్పిటీసీ ఆంగోత్ సుగుణ ఆరోపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అయిన మన భారత దేశంలో అణగారిన వర్గాలైన గిరిజన తెగలకు చెందిన మహిళాపై తరచూ ఏదో ఒక రాష్ట్రంలో ఏదో ఒక మూలన మానభంగాలు, హత్యలు జరు గుతూనే ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వ హయంలో మహిళలకు రక్షణ కరువైందని, మణిపూర్ సంఘటన ఇందుకు నిదర్శమన్నారు.

వసతి గృహాల్లో సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఎంజె పి పాఠశాల ఆవరణలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘర్షణ సైకిల్ యాత్రకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మొటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలన్నారు.పెరిగిన మెస్‌చార్జీలు వెంటనే అమలు చేయాలన్నారు. ఈవిద్యా సంవత్సరం ప్రారంభమై రోజులు గడుస్తున్నప్పటికి ప్రభుత్వ విద్యా రంగంలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే పద్ధతిలో విద్యారంగం ఉందని ఆవేద వ్యక్తం చేశారు. సంక్షేమ హాస్టల్లో మెస్ బిల్లులు రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం సామాజిక తరగతుల వారిగా ఆరు గురుకుల పాఠశాలలు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం పీజీ అమలు చేయకుండా చేతులెత్తేసిందన్నారు. నూతన గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించకుండా అద్దె భవనాలు, ఇరుకు గదులలో విద్యార్థులు విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల్లోని సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వం గద్దెదించే వరకు విద్యార్థుల పక్షాన ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు చెన్నూరి రాజు, విజయ్, రిత్విక్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-పర్వతగిరి

వేగంగా వెళుతున్న కారు అదుపు తప్పి ట్రాన్స్‌ఫార్మర్ సిమెంట్ గద్దెను ఢీకొనడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన మండలంలోని గోరుగుట్టతండా సమీపంలో చోటుచేసుకుంది. ఎస్ఐ వీరభద్రరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రఘునాథపల్లి మండలం వెల్దండి గ్రామానికి చెందిన హైదరాబాద్ రియల్‌ఎస్టేట్ వ్యాపారి ఎడ్ల భాస్కర్(36) శుక్రవారం మండలంలోని గోరుగుట్టతండాలోని తెలిసిన వారి ఇంటికి శుక్రవారం వచ్చి 6 గంటల సమయంలో తిరిగి వెళుతున్న క్రమంలో తండా సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉన్న సిమెంట్ దిమ్మెను బలంగా ఢీకొనడంతో భాస్కర్‌కు తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. భాస్కర్ మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజిఎం ఆస్పత్రికి తరలించి తదుపరి బంధువులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి









ధర్మ సమాజ్ పార్టీ ప్రచారకులు కొత్తూరి రవీందర్

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ధర్మ సమాజ పార్టీ ప్రచారకులు కొత్తూరి రవీందర్ డిమాండ్ చేశారు శనివారం జిల్లా కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరసన కార్యక్రమం 17వ రోజుకు చేరుకుంది. ఈనిరసన కార్యక్రమానికి ధర్మ సమాజ్ పార్టీ సంఘీభావం తెలిపి జిల్లా ప్రచారకులు కొత్తూరు రవీందర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది అందరిని వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. పంచాయతీ కార్మికులకు 59 జీవో రద్దు చేసి వేతనాలు పీఆర్‌సీ నిర్ణయించిన ప్రకారం మినిమం బేసిక్ రూ.19000 వేల వేతనాలు చెల్లించాలన్నారు.60 జీవో ప్రకారం స్వీపర్లకు రూ.15600ల నుండి పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రిషన్లు, డ్రైవర్లు, కారోబార్, బిల్ కలెక్టర్లకు రూ.19600 పెంచాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలని, కారోబార్ బిల్ కలెక్టర్లను సహకార కార్యదర్శిగా నియమించాలన్నారు. ప్రమాదాల్లో మరణించిన కార్మిక కుటుంబాలకు రూ.10 లక్షల నష్టపరిహారం అందించాలని, 14 రకాల న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ ప్రచారకులు దొమ్మటి రవీందర్, బొజ్జపల్లి మహర్షి, తిరుపతి, దశరథం అశోక్, గణేష్, శివ, గ్రామపంచాయతీ ఉద్యోగులు జిల్లా, మండల అధ్యక్షులు నరేష్ , శ్రీధర్, నందునాయక్ సుదర్శన్, కాజా, పూర్ణ ,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్‌లో: మహాదేవపూర్ మండలంలోని బెగులూరు గ్రామ పంచాయతీలో డైలీ లేబర్‌ని పెట్టి శాంటేషన్ చేస్తుండగా గ్రామపంచాయతీ సిబ్బంది వచ్చి వాళ్ళదగ్గర ఉన్న బ్లీచింగ్ పౌడర్ సంచి లాక్కోని వెళ్లగొట్టడం జరిగింది. ఈకార్యక్రమంలోగ్రామపంచాయతీ వర్కర్ల మండలసంఘం అధ్యక్షులు కేసర్‌సింగ్. పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

తహసిల్దార్‌కు వినతి పత్రం

చిట్యాలలో:

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జీపి కార్మికులు శనివారం మండల తహసిల్దార్ సుమన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు గత 17 రోజుల నుండి జీపి కార్మికులు చేస్తున్న సమ్మె పట్ల ప్రభుత్వం ఎలాంటి సమాధానం చెప్పడం లేదని జీపి కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసందర్భంగా మండల జీపి కార్మికుల సంఘం అధ్యక్షులు మేదరి రాజేందర్, కార్యదర్శి కుమార్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం జీపి కార్మికుల పట్ల వివక్షత చూపుతుందని తమ అన్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మండల తహసిల్దార్ కు వినతిపత్రాలను అందజేయడం జరిగిందన్నారు కార్మికులకు సంఘీభావం తెలిపిన ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీ కార్యక్రమంలో జీపి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

గణపురంలో: గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం నిరసన తెలిపారు. మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగులు చేసిన సమ్మె 17వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా వారు మాటాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోవడం విడ్డూరమన్నారు. ఈకార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు కర్ర రాజమౌళి, మండల అధ్యక్షులు చెప్పాల వేణు, వైస్ ప్రెసిడెంట్ పెంతలా శ్రీను, కోశాధికారి పొదిల్లా శివశంకర్, మహబూబ్ పాషా. కారోబార్లు శివుడు. రంజిత్, మద్దెల రాజు, ప్రశాంత్, తిరుపతి, చంద్రమౌళి, రమేష్, మహబూబ్ పాషా, పొన్నం రఘు, సిబ్బంది జెన్నే రాధా, అమత, సమ్మయ్య, లక్ష్మి, సంధ్య, సమ్మక్క, రాణి, తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్‌లో: మహాదేవపూర్ మండలంలో రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా 17వ రోజు శనివారం ధర్మ సమాజ్ పార్టీ మద్దతు జిల్లా ప్రచార కమిటీ నాయకులు చిట్యాల శ్రీనివాస్, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు చిర్రపంగ మహేష్, కొరాల్ల శ్యాం మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారి న్యాయమైన డిమాండ్స్ ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని సఫై కార్మికుల యొక్క జీవితాలలో వెలుగులు నింపాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ మండల గౌరవ అధ్యక్షులు రాజమౌళి, అధ్య క్షులు కేసర్ సింగ్, ఐదు మండల ఇన్‌ఛార్జ్‌లు జిముడ రాజబాబు, అన్ని గ్రామ పంచాయతీల వర్కర్లు పాల్గొన్నారు.

ధర్మసాగర్‌లో: గ్రామపంచాయతీలో పనిచేసే ప్రతి కార్మికుని సమస్యలను పరిష్కరించాలని మం డల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చల్ల మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయితీ ఉద్యోగ కార్మిక సంఘం జెఎ సి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో మండల గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు చల్ల మహేందర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో సమ్మె 18వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామపంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. జీఓ నెం 51, మల్టిపర్పస్ విధానం సవరించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, గ్రాట్యుటీ, ఐడీకార్డ్స్ ప్రభుత్వాలు ఇవ్వాలని కోరారు. ఎన్నో సంవత్సరాల నుండి పనిచేస్తున్న కారోబార్లను బిల్ కలెక్టర్లు, సహాయ కార్యదర్శులుగా నియ మించాలని, జి ఒ నెం 60ప్రకారం గ్రామ పంచాయితీ సిబ్బందికి వేతనాలివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయమైన ఈకోరికలతో కూడిన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు.గ్రామ పంచాయితీ సిబ్బంది జీవితాలు కాపాడాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఎం.వెంకట స్వామి, రాపర్తి శ్రీకాంత్, మొహమ్మద్ వాజిద్, వెల్దండి రమేష్, కుసుమ, ఆరూరి రాజు, కేశపాక సురేష్, రాజేష్, సంఘాల సరోజన, కొలిపాక, గడ్డం అరుణ, ధర్మసాగర్ మండలంలోని అన్నిగ్రామాల పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి





జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేయాలి
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

మణిపూర్ ముఖ్యమంత్రి తక్షణమే రాజీనామా చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళలను వివస్త్రాలను చేసి ఊరేగించిన ఘటనతో దేశం యావత్తు రగిలిపోయిందన్నారు. ఒక మహిళాపై సాంఘిక లైంగిక దాడికి పాల్పడ్డారని, ఆమెను కాపాడేందుకు వెళ్లిన ఆమె కుటుంబ సభ్యులు ఇద్దరిని హత్య చేశారన్నారు. సంఘటన జరిగి రెండు వారాల్లో బాధిత కుటుంబాలు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటికీ పోలీసులు ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈఘాతుకానికి పాల్పడిన నేరస్తులను కాపాడడానికి మణిపూర్‌లో బిజెపి ప్రభుత్వం ప్రత్యక్షంగా సహాయపడుతుందని ఆరోపించారు. రెండున్నర మాసాలుగా ముఖ్యమంత్రిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం బిజెపి అగ్రనాయకత్వం సమర్థిస్తుందన్నారు. జవాబుదారితనం అనే సూత్రాన్ని సమాధి చేసిందని విమర్శించారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం మణిపూర్‌లో శాంతిభద్రతలను కాపాడాలని, అల్లర్లను అరికట్టాలని అక్కడ ప్రజల మానప్రాణాలను రక్షించాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో జరిగిన సంఘటనను నిరసిస్తూ మణిపూర్ మహిళలు బాధితులకు ప్రజలకు సంఘీభావంగా జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

మణిపూర్ హింస కారకులను కఠినంగా శిక్షించాలి
ప్రజాతంత్ర యువజన సమైక్య జిల్లా కార్యదర్శి శ్రీకాంత్

భూపాలపల్లి టౌన్‌లో:

మణిపూర్ రాష్ట్రంలో జరిగిన హింసకారకులను కఠినంగా శిక్షించాలని ప్రజాతంత్ర యువజన సమైక్య జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శనివారం ప్రజాతంత్ర యువజన సమైక్య, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ గత రెండు నెలలుగా మణిపూర్ రాష్ట్రంలో గిరిజన తెగల మధ్య జరుగుతున్న శాంతి భద్రతల పైన దృష్టి సారించకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలన ఎందుకని ప్రశ్నించారు. మహిళలను అత్యంత నీచంగా వివస్త్రను చేసి అత్యాచారానికి పాల్పడితే మోడీ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో బిజెపి మోడీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వంగాల లక్ష్మి , ప్రధాన కార్యదర్శి ప్రీతి, ఉపాధ్యక్షురాలు శ్రీలత, కోమల డివైఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కో కన్వీనర్ గడ్డం కవిత, సహాయ కార్యదర్శి భూక్య నవీన్, జిల్లా కమిటీ సభ్యురాలు ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు

.**చిట్యాలలో:** దేశ వ్యాప్తంగా సభ్య సమాజం తలదించుకునేలా ముగ్గురు మహిళలను నగ్న ప్రదర్శన చేసి అత్యా చారానికి పాల్పడిన నిందితులను కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని అంబే ద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు పుల్ల మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ లో ప్ల కార్డులు పట్టుకుని నిరసన చేశారు. అనంతరం రాష్ట్ర నాయకులు మల్లయ్య జిల్లా నాయకులు గుర్రపు రాజేందర్, జన్నే యుగేందర్‌లు మాట్లాడుతూ మహిళలపై రోజు రోజుకు జరుగుతున్న సంఘటనలపై కేంద్ర ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అన్నారు. గతంలో జరిగిన అనేక సంఘటనలల పై కఠిన చర్యలు తీసుకోక పోవడం వల్ల మణిపూర్‌లో ఇలాంటి విచారకరమైన సంఘటనలు జరుగుతు న్నాయన్నారు. . కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే నిందితులను ఉరి తీయాలని, మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఆర్థికసాయం, ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల సంస్కృత కార్యదర్శి పుల్ల ప్రతాప్, మండల నాయకులు గుర్రం రాజమౌళి, కనకం తిరుపతి గురుకుంట్ల కిరణ్, గుర్రం తిరుపతి, కట్కూరి రాజేందర్, గడ్డం కొంరయ్య, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి
డిస్టిక్ లీగల్ సెల్ అథారిటీ సిట్టింగ్ జడ్జీ ఎస్.స్వాతి



నవతెలంగాణ-ధర్మసాగర్

ప్రతిపౌరుడు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని డిస్టిక్ లీగల్ సెల్ అథారిటీ, ఫస్ట్ క్లాస్ సెట్టింగ్ జడ్జీ ఎస్.స్వాతి అన్నారు. శనివారం మండలంలోని పెద్దపెండ్యాల గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆకారపు అన్నమ్మ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో డిస్టిక్ లీగల్‌సెల్ అథారిటీ, ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఎస్.స్వాతి చట్టాలపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె ప్రజలనుఉద్దేశించి మాట్లాడారు. భారతదేశంలో పుట్టిన ప్రతిపౌరుడు చట్టాలపైన అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామాలలో ఉన్న సమస్యలను సత్వర నిర్ణయం కోసం పరిష్కార మార్గాలు చూపేందుకు ఈకార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మహిళలు ప్రతి ఒక్కరు చట్టాలపైన అవగాహన కలిగి ఉండేలా ఆసక్తిని చూపాలని సూచించారు. ఈఅవకాశాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో క్షణికావేశంలో చేసిన పొరపాట్లను, కోర్టుల చుట్టూ తిరుగకుండా తగు సూచనలు, పరిష్కార మార్గాలు, సలహాలను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక సిఐ ఒంటేరు రమేష్, ఎంపీడీవో జోహార్‌రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ పుంద్రు శివాకర్ రెడ్డి, గ్రామ ఎంపీటీసీ ఆకారపు నాగయ్య, గ్రామ ప్రముఖులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

నవతెలగాణ-ధర్మసాగర్



మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ నాయకులు, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరపాక ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. మణిపూర్‌లో కుకి తెగువకు చెందిన క్రైస్తవ గిరిజనులపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇలాంటి ఘటనలు పునరావత్తం కాకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆరోపించారు. లేనిపక్షంలో ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

ఇల్లు కూలిన భాడితుడికి ఐటిడిఎ చేయుత



నవతెలంగాణ-పలిమెల

పంకేన మండలం పలిమెల గ్రామంలో భారీ వర్షాలకు కల్వపెళ్ళి పోచయ్య వారి పెంకుటిల్లు కూలిపోవడం జరిగింది. పివో ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్, ఐటీడీఏ ఏటూరునాగారం తక్షణమే స్పందించి టీఆర్ఆర్ ద్వారా రూ.25,000 వేలు ఆర్థిక సహాయాన్ని ఎటి డివో దేశిరామ్ నాయక్ ద్వారా చెక్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం శారదశివలక్ష్మి,హెచ్ డబ్లుఓ శైలజ, అటెండర్ జావిద్, మాజీ సర్పంచ్ కల్వపెళ్లి సుధాకర్‌లు పాల్గొన్నారు. కుటుంబసభ్యులు పివోకు కృతజ్ఞతలు తెలిపారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని రామకిష్టాపూర్ (టి)గ్రామానికి చెందిన కౌడగాని ప్రవీణ్, మూత రాజీరమ్మ, ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బండారి బొంథాలు, కుందనపల్లి గ్రామానికి చెందిన బండ మహేష్‌లు ఇటీవల మృతి చెందడం జరిగింది. కాగా మృతుల కుటుంబాలను శనివారం భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. జిఎస్సార్ వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్, ప్రధాన కార్యదర్శి సదానందం, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి వైనాల రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజమౌళి, సంపత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన కుదురుపాక రాజు భార్య ఇటీవల మృతి చెందడం జరిగింది. కాగా రాజుతో చదువుకున్న స్నేహితులు శనివారం రాజు కుటుంబాన్ని పరామర్శించి రూ.8వేల ఆర్థిక సాయం, బియ్యాన్ని అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ స్నేహితులలో ఎవరికి ఇబ్బంది వచ్చినా మేమందరం కలిసికట్టుగా వారికి సహాయం చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

జ్వరాలపై అవగాహన

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోని రాపల్లికోట గ్రామంలో శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబటిపెల్లి డాక్టర్ మనోహర్‌రెడ్డి ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ మసుక్ అలీ జ్వరాలపై అవగాహన కల్పించి మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీశైలంయాదవ్, ఎఎన్ఎం శైలజ, ఆశవర్కర్ శారద, గ్రామస్తులు పాల్గొన్నారు.

నల్లబెల్లం తరలిస్తున్న కారు పట్టివేత

నవతెలంగాణ-గార్ల

నల్ల బెల్లాన్ని తరలిస్తున్న కారును పట్టుకుని కేసు నమోదు చేసిన సంఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిన్న కిష్టాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల వద్ద అనుమానాస్పదంగా ఉన్న కారును పోలీసులు గుర్తించి విచారించగా హైదరాబాదుకు చెందిన సచిన్ కుమార్ జైన్ అనే వ్యక్తి కారులో అమ్మకానికి తరలిస్తున్న 8 క్వింటాళ్ల నల్ల బెల్లం,50 కేజీల పటికను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ముల్కనూరు గ్రామానికి చెందిన కొమ్మన బోయిన సతీష్, మంగళ తండాకు చెందిన భద్రలకు పట్టుబడిన బెల్లం, పటికను అమ్మేందుకు తరలిస్తున్నట్లు నిందితుడు తెలిపినట్లు వెల్లడించారు. వీటి విలువ సుమారు 69వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. పట్టుకున్న వారిలో హెడ్‌కానిస్టేబుల్ బాలక్రిష్ణ, కానిస్టేబుల్ శ్రీనివాస్, హోం గార్డ్ రాము భద్రులు ఉన్నారు.



గోదావరి వరదలో కొట్టుకు వచ్చిన జింక

ఫారెస్ట్ అధికారులు ఆధ్వర్యంలో అడవిలోకి జింక

నవతెలంగాణ-వాజేడు

గోదావరి వరద నీటిలో కొట్టుకువచ్చిన దుప్పి(జింక) వాజేడు మండల కేంద్రంలో గోదావరి ఒడ్డు ప్రాంత పంట పొలాలోకి వచ్చిన దుప్పి (జింక)పై గ్రామ సింహాలు (కుక్కలు) దాడి చేయగా, గమనించిన రైతులు కుక్కల దాడి నుండి దుప్పి (జింక)ని కాపాడి, ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు వచ్చి రైతుల వద్ద వున్న దుప్పిని స్వాధీనం చేసుకొని, పశువైద్యాశాలలో ప్రాథమిక వైద్యం అందించి మరల అటవీ శాఖ అధికారుల ఆధ్వర్యంలో అటవీ ప్రాంతంలో విడిచి పెట్టారు.



మణిపూర్ బీజేపీ ప్రభుత్వాన్ని రద్దు చేయాలి











నవతెలంగాణ-పాలకుర్తి

మణిపూర్ రాష్ట్రంలో రెండు తెగల మధ్య గొడవలు సృష్టించి మారణ హోమానికి కారణమైన మణిపూర్ బిజెపి ప్రభుత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో బహుజన కులాల ఐక్యవేదిక ధైర్యంలో శనివారం వివిధ రాజకీయ పార్టీలు,ప్రజాసంఘాలు పెద్దఎత్తున మణిపూర్ ఘటనలపై తీవ్ర నిరసనను వ్యక్తం చేశాయి. పాలకుర్తి రాజీవ్ చౌరస్తా నుంచి గుడివాడ చౌరస్తా మీదుగా ముఖ్య కూడలిలో ర్యాలీ, ప్రదర్శన నిర్వహించి రాజీవ్ చౌరస్తాకు చేరుకొని రెండు గంటల పాటు నిరసనను తెలిపారు. చౌరస్తాలో భారీ రాస్తారోకో చేపట్టారు. దీంతో ఎక్కడికి ఎక్కడ వాహనాలు ఆగిపోయాయి. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు పలికారు. ఈ కార్యక్రమానికి బహుజన కులాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్మడిరాజుల సాంబయ్యతో పాటు సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, సిపిఎం జిల్లా నాయకులు మాచర్ల సారయ్య, అఖిల భారత ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ అనంతోజు రజితలు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో కుకీ, మైతే తెగల మధ్య రిజ ర్వేషన్ల వివాదం సృష్టించి బిజెపి ప్రభుత్వం పాశావిక చర్యలకు పాల్పడిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పాలకుర్తి మండల ఇన్చార్జి పడమటింటి భాస్కర్, విముక్త చిరుతల కక్షి జిల్లా కార్యదర్శి బొట్టు శ్రీధర్, లిబరేషన్ జిల్లా కార్యదర్శి మాన్యపు బుజేందర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సోమన్న, ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి దేవరాయ సా యిలు, టిడిపి మండల అధ్యక్షుడు గజ్జెల్లి వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమసత్యం,ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకులు చెరుపల్లి యాదగిరిస్వామి, లిబరేషన్ మండల కార్యదర్శి జీడి సోమయ్య, భారత్ బచావో బాధ్యులు సోమయ్య, ప్రజా సంఘాల నాయకులు చక్రాల రఘు, కారుపోతుల శ్రీనివాస్, బైరు భార్గవ్,రాపర్తి కొమురయ్య, చంద్రయ్య, గాదపాక భాస్కర్, పెనుగొండ రమేష్, చెరుపెల్లి కుమార్, సోమ అశోక్ బాబు, తోటరాజు, బండిపెల్లి మణెమ్మ, మాదరాజు యాకయ్య, చిట్యాల సమ్మయ్య, మానుపాటి అశోక్, సుధాకర్, రమేష్, సామాజిక సంఘాల నాయకులు,జర్నలిస్టు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బిజెపి దిష్టిబొమ్మ దగ్ధం

మణిపూర్ ఘటనకు బిజెపి ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో మణిపూర్ బిజెపి ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దుంపల విగ్నేష్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగే సందీప్ మాట్లాడుతూ మణిపూర్‌లో ఆదివాసి గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించిన దుండగులను కఠినంగా శిక్షించాలని, ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ మణిపూర్ బిజెపి ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి వారిపై లైంగిక దాడికి పాల్పడి ఇద్దరిని దారుణంగా హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్, చెరిపల్లి నిఖిల్, ఎడవెల్లి వర్షిత్, గాదపాక రంజిత్, మెరుగు ఆకాష్, కుంపటి ఆదిత్య, జిగోజి శివ, సమీర్ పాల్గొన్నారు.

నెల్లికుదురు : మణిపూర్ రాష్ట్రంలో మహిళలను వివస్త్రలను చేసిన సంఘటనకు మణిపూర్ ముఖ్యమంత్రి ప్రధానమంత్రి మోడీ హోంశాఖ మంత్రి బాధ్యత వహించాలని జాతీయ మాలమహానాడు రాష్ట్ర పోలీట్ బ్యూరో చైర్మన్ అశోద భాస్కర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలోనల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో జరిగిన ఘటనకు పాల్పడ్డ వ్యక్తులను ఉరితీయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దాసరి ప్రకాష్, జిల్లా నేతలు బొడ్డు అశోక్, చెదల యాకాంతం, మాయ వెంకన్న, మండల నేతలు బొటమంచి బిక్షపతి, పత్తి దర్గయ్య, బాణాల సంజీవ, జంజీరాల రమేష్, ఐలయ్య, రమేష్, వెంకన్న తదితరులున్నారు.

మహబూబాబాద్: మణిపూర్లో మహిళలపై అత్యాచారాలను హత్యలను అరికట్ట లేకపోయిన దేశ ప్రధాని నరేంద్ర మోడీకి పరిపాలించే అర్హత లేదని తక్షణమే రాజీనామా చేయాలని జిల్లా అధ్యక్షులు కొండ్ర ఎల్లయ్య అన్నారు. శనివారం మానుకోటలో టీఎస్ ఎమ్మార్పీఎస్ మహిళా సంఘం మహజన మహిళా సమాఖ్య అత్యవసర సమావేశం మండల అధ్యక్షురాలు కుక్కల సుధారాణి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి టీఎస్ ఎమ్మార్పీఎస్‌జిల్లా అధ్యక్షులు కోండ్ర ఎల్లయ్య మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటినుండి మహిళల మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకపోడు సేవా సంఘం జిల్లా అధ్యక్షులు పులి శ్రీను, మహజన మహిళా సంఘం జిల్లా కార్యదర్శి రాధ, రమా, జయ, రజిత, సంధ్య సుగుణ, ఎల్లమ్మ, సరస్వతి అరుణ, ఉపేందర్, బాలరాజు, బాలకృష్ణ, సందీప్, బాబు తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావ్‌పేట:మహిళలు వ్యవస్థ చేసిసామూహిక అత్యాచారం చేయడం ఒక అమానుషమైన చర్య అని దళిత ఐక్యత సమితి అధ్యక్షులు నెమలి బాలకృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో దళిత ఐక్యత సమితి ముఖ్య కార్యవర్గ సమావేశం ప్రధాన కార్యదర్శి దూడపాక రాజేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాలకృష్ణ హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీ పురం ఉప సర్పంచ్ గందర్ల వెంకన్న,మొండి ఎద్దుల చంద్రమోహన్,గుండె శ్యామ్,కురుసపెల్లి విజయ్, మామిడి రమేష్,మంథాని రాజు,మామిడి కిరణ్,దర్శనల కోటి,దామర్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ నిందితులను కఠినంగా శిక్షించాలి :
బి.సంజీవ డివైఎఫ్ఐ ములుగు జిల్లా అధ్యక్షుడు

మణిపూర్ నిందితులను కఠినంగా శిక్షించాలని డివైఎఫ్ఐ ములుగు జిల్లా అధ్యక్షుడు బి.సంజీవ అన్నారు. శనివారం మండలంలోని పసరలో 163వజాతీయ రహదారిపై డివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఘటనకు కారకులైన నిందితులను ఉరితీయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని యెడల ఈ ప్రభుత్వానికి గద్దెదింపేంతవరకు ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పిట్టల అరుణ్, కనుమల్ల సందీప్, మాదాసు శ్రావణ్, పల్లపు రాజు, కందుల శ్రావణ్, కదారి అశోక్, జీవన్, సంజయ్ పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి : వంగాల కళ్యాణి

జనగామ కలెక్టరేట్: మణిపూర్ దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ కౌన్సిలర్ వంగాల కళ్యాణి ఆధ్వర్యంలో పలురువు మహిళా నేతలు డిమాండ్ చేశారు.శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ మహిళా విభాగం ముఖ్య నేతల సమావేశంలో కళ్యాణి మాట్లాడుతూ ఈ సంఘటన పట్ల మహిళా కాంగ్రెస్ తీవ్రంగా నిరసనను వ్యక్తం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మహిళా విభాగం జనరల్ సెక్రటరీ, సిద్దెంకి సర్పంచ్ సుంకరి నిర్మల, జనగామ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని జయ, లింగాలఘణపురం మండల అధ్యక్షురాలు బుట్రెడ్డి శ్రీలత రెడ్డి, జిల్లా నాయకురాలు ఎం.డి.మున్ని బేగం తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై ప్రతిపక్షాల ర్యాలీ నిరసన

పాలకుర్తి రూరల్: మణిపూర్‌లో ఘటన నిరసిస్తూ మండల కేంద్రంలో రాజీవ్ చౌరస్తా యందు వివిధ ప్రతిపక్షాలు,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాజీవ్ చౌరస్తా నుండి గుడివాడ చౌరస్తా వరకుర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజీవ్ చౌరస్తాలో రాస్తారోకో చేయడం జరిగింది. మణిపూర్‌లో జరిగిన ఘటన నిరసిస్తూ మణిపూర్ సీఎం వెంటనే రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. సుమారు రెండు నెలలు దాటినను స్పందించని ప్రధాని విదేశీ యాత్రలో తిరుగుటకు మాత్రం సమయం ఇస్తున్నా ప్రధానమంత్రి పదవి నుంచి తప్పుకోవాలని నినదించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నుండి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య మండ ల నాయకులు సోమసత్యం,సిపిఎం సీనియర్ నాయకులు సోమ అశోక్ బాబు, ముస్కు ఇందిరారెడ్డి, తోటరాజు,మాసంపల్లి నాగయ్య, కాంగ్రెస్ పార్టీ నుండి రాపాక సత్యం,గిరగాని కుమార్, ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు దేవరాయ సాయిలు, బహుజన కులాల వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్మడి రాజుల సాంబయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు చెరుపల్లి యాదగిరి, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా, అనంతోజు రజిత, జీడి సోమయ్య తూర్పాటి సారయ్య. ప్రజా సంఘాల నాయకులు రాపర్తి కొమరయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం : ఎస్ఎఫ్ఐ

మణిపూర్‌లో దుండగులను శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగ సంపత్ డిమాండ్ చేశారు.మణిపూర్ బిజెపి ప్రభుత్వం గత రెండు నెలలుగా హింసాత్మక సంఘటనలు పాల్పడుతూ సామాన్య ప్రజలపై దాడులునిర్వహిస్తు ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై నిరసనగా రాజీవ్ చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్, చెరిపెల్లి నిఖిల్, ఎడవెల్లి వర్షిత్, గాదెపాక రంజిత్, మెరుగు అశోక్ కుంపటి ఆదిత్య శివ, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

తీవ్రంగా ఖండిస్తున్నాం : సీపీఎం

తొర్రూరు : మణిపూర్ ఘటన యావత్ భారతావని ఉలికిపడి తలదించుకునే విధంగా ఉందని ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. శనివారం తొర్రూర్ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అశోక్ హాజరై మాట్లాడుతూ శాంతిని నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తొర్రూర్ మండల కార్యదర్శి ఎండి యాకుబ్, పట్టణ కార్యదర్శి జమ్ముల శ్రీను, మండల కమిటీ సభ్యులు మార్క సాంబయ్య, సోమిరెడ్డి, సాయిమల్లు, స్వామి, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం, ఐద్వా అధ్వర్యంలో రాస్తారోకో, ప్రదర్శన

గార్ల : మణిపూర్ నిందితులను కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ అ రాష్ట్ర ముఖ్య మంత్రి బీరేన్ సింగ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, ఐద్వా అధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్‌లో శనివారం రాస్తారోకో నిర్వహించారు. పట్టణ పురవీధులలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు బి.హరినాయక్, యం.గిరిప్రసాద్, వి.వెంకటేశ్వర్లు, ఎ.వీరాస్వామి, ఐ.గోవింద్, యం.నాగమణి, టి.రమా,బి.లోకేశ్వరావు, మల్లయ్య, యం.శాంతి కుమార్, జి.శ్రీను, ఎ.రామకృష్ణ ఆర్.శ్రీను, ఎస్. నాగరాజు, రాంబాబు తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన

మణిపూర్ ప్రభుత్వాన్ని వెంటనే భర్తరఫ్ చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భూక్య హరినాయక్ డిమాండ్ చేశారు. మణిపూర్‌లో జరిగిన దారుణ ఘటనను ఖండిస్తూ టిజిఎస్ అధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట శనివారం నిరసన వ్యక్తం చేశారు. వెంటనే దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు మాళోత్ శాంతి కుమార్, నాయకులు పూల్ సింగ్,కిషన్, శ్రీను,రాజేష్, రమేష్,రాంబాబు తదితరులు ఉన్నారు.

మణిపూర్ ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలి

బయ్యారం : సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అనుబంధ సంఘం పిఓడబ్ల్యు ఆధ్వర్యంలో శనివారం మండలంలోని పెత్తల గడ్డలో పిఓడబ్ల్యు అధ్యక్షురాలు కొండ సాయమ్మ అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు మండల అధ్యక్షురాలు బొల్లం సోమక్క మాట్లాడుతూ మణిపూర్‌లో గత మూడు నాలుగు నెలల నుండి ఆదివాసీలు, ఆదివాసీ మహిళలపై అనేక రకాల దాడులు దౌర్జన్యాలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దోషులను కఠినంగా శిక్షించాలని ఆదివాసీలకు తగిన భద్రతను కల్పించాలని లేనియెడల మహిళల ఆగ్రహానికి కేంద్ర ప్రభుత్వం గురిగావలసి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు నాయకులు రావుల వెంకటమ్మ, వల్లాల నాగమ్మ, కన్నెబోయిన లత, బచ్చలి రత్న, చెట్టి వెంకటమ్మ, మొలగాని కోమరమ్మ, గట్టిగోర్ల, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

తీవ్రంగా ఖండిస్తున్నాం : సేవాలాల్ సేన

మణిపూర్ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ కావడంతో మణిపూర్‌లో మహిళలపై సాగుతున్న అఘాయిత్యాలు వెలుగులో కొచ్చాయని, ఈ ఘటనలో ఆ మహిళల పై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారని, ఆ మహిళల కుటుంబ సభ్యులను హత్యలు చేసినట్లుగా కూడా వార్తలొస్తున్నాయని, ఈ దుర్మార్గమైన ఘటన జరిగి ఇప్పటికి రెండు నెలలు అయినా కూడా బయట ప్రపంచానికి తెలియకుండా ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు బంద్ చేసి అడ్డుకున్నారని ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ అన్నారు. ఈ సమావేశంలో సేవాలాల్ సేన జిల్లా కార్యదర్శి తేజావత్ రవీందర్ నాయక్, సేవాలాల్ రైతు సేన బయ్యారం మండల అధ్యక్షులు గుగులోతు నరేష్ నాయక్, చిరంజీవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మానుకోటలో కేంద్ర ప్రభుత్వ దిష్టి దగ్ధం : ప్రగతిశీల మహిళా సంఘం

మహబూబాబాద్ : మణిపూర్ దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ (పీవోడబ్ల్యు)మహబూబాబాద్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలోకేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపారు. పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కామ్రేడ్ బొమ్మన బోయిన అనసూర్య మాట్లాడుతూ గత మూడు నెలలుగా మణిపూర్‌లో మారణ హెూమం జరుగుతున్నదని, 2002 గుజరాత్ మారణ హెూమాన్ని గుర్తు చేస్తున్నది అన్నారు. మణిపూర్‌లో శాంతిని నెలకొల్పడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎండి కవిత, సామ రజిత, సునీత,కళ్యాణి,ఉమ, కుక్కమూడి అనిత, పట్టాభి రమ, మంచాల దుర్గా తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ నిందితులను ఉరి తీయాలి

గార్ల : మణిపూర్ నిందితులను బహిరంగంగా ఉరి తీయాలని జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇద్దరు మహిళలపై హింసకు పాల్పడిన మణిపూర్ వీడియో దేశమంతటా ఆందోళన, బాధను కలిగిస్తుందని చెప్పారు.ఇలాంటి అనాగరిక ఘటనలు భవిష్యత్తులో పునరావతం కాకుండా దోషులను కఠినంగా శిక్షించాలని అవసరమైతే బహిరంగంగా ఉరి తీయాలని డిమాండ్ చేశారు.

మణిపూర్ సీఎం తక్షణమే రాజీనామా చేయాలి

మణిపూర్ దుండగులను కఠినంగా శిక్షించాలని, అ రాష్ట్ర ముఖ్యమంత్రి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని ఏఐకేయంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు.స్థానిక ఎన్డి కార్యాలయంలో మనోహర్ అధ్యక్షతన శనివారం జరిగిన అఖిల భారత రైతు సంఘం సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ దుర్మార్గమైన ఘటన జరిగి ఇప్పటికీ రెండు నెలలు కావస్తున్న బయట ప్రపంచానికి తెలియకుండా ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు నిలుపుదల చేసి బయట ప్రపంచానికి తెలియకుండా అక్కడి ప్రభుత్వం కట్టుదిట్టం చేయడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు.ఈ నిరసన సదస్సులో నాయకులు యం. వీరభద్రం, సిహెచ్ గణేష్, మంగిలాల్, మానియా, భద్రాజీ, సక్రు, పి.వెంకటేశ్వర్లు, మంగ్యి, సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

మోడీ మౌనం వీడాలి మోడీ : సిపిఎం డిమాండ్

కేసముద్రం రూరల్ : మణిపూర్ ఘటనపై మౌనముని లాగా ఏమీ తెలియని వెర్రి వెంగలప్ప లాగా నటిస్తున్న ప్రధాన మంత్రి మోడీ, అసమర్ధ మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్ సింగును బర్తరాఫ్ చేయాలని ఘటనకు బాధ్యులైన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఎం మండల కార్యదర్శి మోడం, వెంకటేశ్వర్లు కేంద్ర, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో సిపిఎం కేసముద్రం మండల పార్టీ ఆధ్వర్యంలో మణిపూర్ ఘటనను నిరసిస్తూ నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చాగంటి, కిషన్ జల్లై, జయరాజ్ పోతర పోయిన ,ఉప్పలయ్య గోడిశాల, వెంకన్న పుట్ట ,ముత్తయ్య వల్లాల, రాజు ఏనుగు, సూరారెడ్డి ఓరుగంటి, వెంకన్న భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ముల్క ,మురళి శ్రీను తదితరులు పాల్గొన్నారు.















విధ్వంస హత్యాకాండను ఖండించండి.

నరసింహుల్‌పేట : మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో శనివారం 'అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం' మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మణిపూర్లో కుకీ, మేతి వర్గాల మధ్య సష్టించిన విద్వేష వైరం ఫలితమే ఈ నాట్ అల్లర్లు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, గునిగంటి వెంకన్న, చిట్యాల వెంకన్న, గునిగంటి కృష్ణ, చిల్ల రవి, పట్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన వికలాంగుల పెన్షన్ అమలుకు... జీవో విడుదల చేయాలి : బిట్ల గణేష్

నవతెలంగాణ-జనగామ

రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు పెంచిన 1000 రూపాయల పెన్షన్ వెంటనే అమలు చేస్తూ జీవో జారీ చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్ డిమాండ్ చేశారు. శనివారం రోజున జనగామ పట్టణంలోని ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో ఎన్పిఆర్డీ జనగామ జిల్లా అధ్యక్షులు పాముకుంట్ల చందు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎన్పిఆర్డీ జిల్లా కమిటి సమావేశానికి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిట్ల గణేష్ మాట్లాడుతూ జూన్ 9న మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వికలాంగుల పెన్షన్ మరో 1000 రూపాయలు పెంచుతున్నమని, పెంచిన పెన్షన్ తో కలిపి జూలై నెల నుండి రూ. 4016 అమలు చేస్తామని ప్రకటించారన్నారు. పెంచిన పెన్షన్ అమలుకు జీవో విడుదల చేయకపోవడమంటే వికలాంగులను మోసం చేయడమే తప్ప మరొకటి కాదన్నారు. పెరిగిన పెన్షన్ కోసం వికలాంగులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి వికలాంగులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి, లేనిఎడల రాష్ట్ర వ్యాపితంగా ఉద్యమం చేస్తామని, ఎన్పిఆర్డీ తెలంగాణ రాష్ట్ర కమిటీ హెచ్చరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట సురేందర్, జిల్లా కమిటీ సభ్యులు కొత్తపల్లి రమేష్, పిట్టల కుమార్, బండవరం శ్రీదేవి, మామిడాల రాజేశ్వరి, నామాల రాజు, ఇట్టబోయిన మధు, మోతె వెంకటమ్మ, ఎడ్ల రమాదేవి, ఆకారపు కుమార్, మాలోత్ రాజ్ కుమార్, రావుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సమస్యలపై రాత పూర్వకంగా నివేదిక ఇవ్వాలి

ఎమ్మెల్యే రెడ్యానాయక్

నవతెలంగాణ-నర్సింహులపేట



కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను తిప్పి కొట్టడానికి బిఆర్ఎస్ కార్యకర్తలు రోషంతోనే ఉండాలని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ టేకుల సుశీల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా వ్యవసాయ శాఖ అధికారులు జావేద్,రామకృష్ణ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట రైతులకు లాబసాటిగా ఉంటుందని ప్రభుత్వం 90శాతం సబ్సిడీ అందిస్తుందని తెలిపారు.పండ్ల తోటల పెంపకానికి ఉపాధి హామీ పథకంలో పలు పండ్లతోటలను సాగు చేసుకోవడానికి ఎస్సీ,ఎస్టీ రైతులకు రెండు సంవత్సరాలు మెయింటెనెన్స్ ఇస్తుందని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు చైతన్య మాట్లాడుతూ కంటి వెలుగులో అందరికీ పరీక్షలు జరిపామని, మండలంలో 54 మంది ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయ్యారని 12 మందికి కేసీఆర్ కిట్టు అందిందన్నారు. మిషన్ భగీరథ అధికారి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పడమటి గూడెం గ్రామానికి ఓవర్ హెడ్ ట్యాంకుకు నీళ్లు ఎక్కడం లేదని ప్రస్తుతానికి పైపు ద్వారానే నీరు అందిస్తున్నామని రిపేరు తర్వాత ఓవర్ ట్యాంక్ ద్వారా నీళ్లు అందిస్తామన్నారు. పంచాయతీరాజ్ డిఈ నర్సింగ్ నాయక్ మాట్లాడుతూ వంతడపల గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం మంజూరు అయిందని త్వరలోనే టెండర్లు పిలిచి పని మొదలు పెడతామన్నారు.

ఐకేపీ శాఖ నుండి భీముడు మాట్లాడుతుండగా సభ మధ్యలో పెద్దనాగారం సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి రైతులకు రవాణా చార్జీలు ప్రభుత్వం ఇప్పటివరకు ఇవ్వలేదని ఇస్తే వాటి మీద ఎలాంటి ఆధారాలు ఉన్నా చూపెట్టాలని నిలదీశారు. దీంతో ఎవరికి అందలేదని వచ్చేటప్పుడు అందరికీ అందుతాయని ఎమ్మెల్యే తెలిపారు. సభ మధ్యలోనే సోమిరెడ్డి నల్ల బ్యాడ్జితో నిరసన తెలిపారు.

స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి శిరీష మాట్లాడుతూ పిల్లలందరికీ పోషకాహారం అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. విద్యాశాఖ అధికారి రాము నాయక్ మాట్లాడుతూ మన ఊరు-మనబడి ద్వారా పాఠశాలలను పనులు పూర్తికావచ్చాయని సెప్టెంబర్ నాటికి పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం పెద్దనాగారం గిరిజనులకు సర్వే నెంబర్574/2లో 36మందికి 75 గజాల చొప్పున ఇళ్ల స్థలాల పట్టాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు భూక్య సంగీత,వైస్ ఎంపీపీ దేవేందర్,అధికారులు సత్యనారాయణ రెడ్డి,తహసిల్దార్ వివేక్,మండల రైతు కోఆర్డినేటర్ మధుసూదన్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు అధికారులు తదితరులు ఉన్నారు.



రాహుల్ గాంధీ నాయకత్వంలోనే రైతుకు భరోసా

మహబూబాద్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళి నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు

భారతదేశంలో రాహుల్ గాంధీ నాయకత్వంలోనే రైతుకు భరోసా ఉంటుందని మహబూబాబాద్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళి నాయక్ అన్నారు. మండలంలోని మేచరాజుపల్లి, పెద్దతండా గ్రామలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను గడపగడపకు చేర్చే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఒకేదాఫాలో రుణమాఫీ చేసిందన్నారు. లక్షల ఇండ్లు నిర్మించి పేదలకు అండగా నిలిచింది అని చెప్పారు. అంతేకాకుండా సబ్సిడీపై యంత్ర పరికరాలు కూడా ఇచ్చేదని నాణ్యమైన విత్తనాలు కూడా అందించిందని తెలిపారు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను పక్క అమలు చేసి ప్రజల పక్షాన నిలబడుతుందన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రజలకు భరోసా కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానేప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షల ఇచ్చి పేదవాడి సొంత ఇల్లుకల నెరవేర్చేందుకు తోడు ఉంటుందని,రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ నిరుద్యోగులకు నిరుద్యోగ భతి అందిస్తుందని,పేదల పక్షాన నిలిచేది కాంగ్రెస్ పార్టీనేనని ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి తోడుగా ఉండిగెలిపించుకోవాలని, వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వారి బాధ్యత తాను తీసుకుంటానని ప్రజలకు భరోసా కల్పిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో మేచరాజుపల్లి గ్రామ సర్పంచ్ వెలిశాల లక్ష్మీదేవేంద్రరావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి, కాచికల్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఇట్టి దేవేందర్ పిఎసిఎస్ డైరెక్టర్ బాలాజీనాయక్, మల్లేశం, మాజీ ఎంపీటీసీ కోరే శ్రీను, బండారి మల్లయ్య,యూత్ మండల పార్టీ అధ్యక్షులు గోగుల అశోక్, గోట్టిముక్కుల నరేందర్ రెడ్డి, శివ, సుమన్, మద్ది రాజేష్, శ్రీనివాస్, వెంకటేష్, రాజేందర్,శ్రీనివాస్, వాసు,మోహన్, తదితరులు పాల్గొన్నారు.

బిఎల్ఓలకు శిక్షణ తరగతులు : తహసిల్దార్

నవతెలంగాణ-నెల్లికుదురు

బిఎల్ఓలకు,సూపర్వైజర్లకు శిక్షణ తరగతులను నిర్వహించినట్లు తహసిల్దార్ యోగేశ్వర తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో బి ఎల్ వో లకు సూపర్వైజర్లకు డిస్టిక్ మాస్టర్ ట్రైనర్ అసెంబ్లీ మాస్టర్ ట్రేనులతో కలిసి శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల దృష్ట్యా అధికారుల ఆదేశాల మేరకు బిఎల్ఓలకు తగు సూచనలు చేస్తూ ఏ ఫామ్ దేనికి వర్తిస్తుంది..? ఏం చేయాలి..? అనేదానిపై శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్లు రవీందర్ నాగ భవాని, సూపర్వైజర్లు బిఎల్‌వోలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల సాధనకై ఉద్యమించాలి

తపస్ జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని స్థానిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఉద్యమ జాగరణ కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు మాట్లాడుతూ బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని, పిఆర్‌సి కమిటీని వేయాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని, సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని,317 ఉత్తరువు ద్వారా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులకు సొంత జిల్లాలకు అవకాశం కల్పించాలని కోరారు.ప్రతి పాఠశాలకు స్కావెంజర్లను నియమించాలని, వివిధ రకాల గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇప్పించాలని, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ ఉద్యమ జాగరణలో భాగంగా ఈనెల 18 నుండి వచ్చే నెల 19 వరకు ఉద్యమ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోదంతాలపల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తెమడ హరిబాబు, మేరుగు రమేష్, తొర్రూరు మండల ప్రధాన కార్యదర్శి ఆకోజు అరుణ్ కుమార్, పెద్దవంగర ప్రధాన కార్యదర్శి కోడూరు మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యాయులు గుజరాతి శివకుమార్, చెన్నోజు కళ్యాణ్ పాల్గొన్నారు.



స్త్రీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి






నవతెలంగాణ-కాశిబుగ్గ

దేశవ్యాప్తంగా స్త్రీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని వరంగల్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం కాశిబుగ్గ జంక్షన్ లో మణిపూర్ లో మహిళలపై జరిగిన దాడిని నిరసిస్తూ వరంగల్ పాస్టర్ ఫెలోషిప్, నేషనల్ క్రిస్టియన్ బోర్డ్, నేషనల్ క్రిస్టియన్ రైట్స్ ఫెడరేషన్, తెలంగాణ ఫాస్టర్స్ ఫెడరేషన్ ల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వరంగల్ పాస్టర్స్ అధ్యక్షుడు బిషప్ డాక్టర్ ఎన్.ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ స్త్రీలను గౌరవంగా చూసే మన దేశంలో ఇలాంటి దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలన్నారు. అలాగే మణిపూర్‌లో చర్చిలపై జరిగే దాడులను నివారించే బాధ్యత భారత ప్రధాని నరేంద్ర మోడీ దేనన్నారు. తెలంగాణ ఫాస్టర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు మంద కుమార్ మాట్లాడుతూ మణిపూర్ సంఘటనపై అన్ని రాష్ట్రాలు స్పందించాలని కోరారు. ఇలాంటివి పునరువతం కాకుండా కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నేషనల్ క్రిస్టియన్ రైట్స్ ఫెడరేషన్ ప్రతినిధి పాస్టర్ ఇసంపల్లి అబ్రహం, పాస్టర్ బి ఏలియా, పాస్టర్ జేమ్స్, పోలెపాక సీతయ్య, పాస్టర్లు సుమన్, జనార్ధన్,యోబు, జూపాక యాకోబు, అబ్రహం కరుణాకర్ ప్రభాకర్, జాన్ మార్క్, ఆరోగ్యం, నవీన్, విల్సన్, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ నిందితులకు ఉరిశిక్ష విధించాలి

మణిపూర్‌లో గిరిజన మహిళలపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితులకు ఉరిశిక్ష విధించాలని బహుజన సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు మంద శ్యామ్ డిమాండ్ చేశారు. మణిపూర్ సంఘటనను నిరసిస్తూ శనివారం కాశిబుగ్గ జంక్షన్ లో బీఎస్పీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మంద శ్యామ్ మాట్లాడుతూ చట్టాన్ని కాపాడవలసిన పోలీసుల సమక్షంలోనే మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేయడం పట్ల బిజెపి నాయకులు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. అగ్రకుల స్త్రీలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు జరిగితే ఒక న్యాయం బహుజన బిడ్డలపై జరిగితే మరోన్యాయమా అని ప్రధాని మోడీని ప్రశ్నించారు. కార్యక్రమంలో అడ్లూరి పద్మ,రాజేశ్వరి, కన్నం సునీల్, జన్ను అనిల్, మాదారపు రవికుమార్, పుష్పలత, వేణుగోపాల్, జన్ను భరత్, శ్రీకాంత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ సంఘటనను నిరసిస్తూ రాస్తారోకో

నర్సంపేట : మణిపూర్ రాష్ట్రంలో కుకీ తెగకు చెందిన ఒక మహిళను వివస్త్రం చేసి ఊరేగించి అత్యాచారం, హత్య చేయడం నిరసిస్తూ విద్యార్థి సంఘాల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసిస్తూ రాస్తారోకో చేపట్టారు. శనివారం ప్రజాసంఘాల నాయకులు కళ్లెపెల్లి ప్రణయ్‌దీప్, బొట్ల నరేష్,మొగిలిచర్ల సందీప్, గడ్డమీద బాలకృష్ణ, కొమ్ముక రవి మాట్లాడుతూ మణిపూర్‌లో మైతేయి అనే హిందు మెజారిటీ ప్రజలు కుకి అనే మైనారిటీ క్రిస్టియన్ తెగకు చెందిన మహిళలపై గుంపులు గుంపులుగా వారిపై తీవ్రంగా దాడి చేసి వారిని నగ్న ప్రదర్శనతో ఊరేగింపు చేసి అత్యాచారం చేసి హత్య చేయడం తీవ్ర అమానుష సంఘటన అన్నారు. బీజేపీ ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమైందని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఒక మతోన్మాద పార్టీ అని ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ మతం పేరుతో దాడులు చేస్తుందని విమర్శించారు. మహిళలపై అత్యాచార సంఘటనలు బీజేపీ పాలనలో పెరగడమే ఇందుకు నిదర్శనమన్నారు. మణిపూర్ లో మహిళలపై దాడి చేసి నగ్న ప్రదర్శన చేయడం యావత్తు సమాజం తలదించుకునేలా చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సంఘటనపై ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా ఇప్పటి వరకు స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని ఉపయోగించుకొని పదవులను అనుభవిస్తున్న బీజేపీ ఎంపీలు పార్లమెంట్‌లో ఈ సంఘటనపై మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. వెంటనే భారత ప్రభుత్వం స్పందించి ఈ సంఘటనకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ ,భూషణ్, రవీందర్ రమ్య కావ్య, సునీత ప్రవళిక సునీత, భాగ్యశ్రీ, ప్రవళిక, అనూష,కష్ణవేణి, నాగరాణి, సుమలత, రమాదేవి, సప్న తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలి

హనుమకొండ :మణిపూర్‌లో మైతేయి తెగకు చెందిన అగ్రకుల సంఘపరివార్ సభ్యులు కుకీ తెగకు చెందిన ఇద్దరు ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి, వారిపై సామూహిక లైంగిక దాడికి పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని దాడికి పాల్పడ్డ దోషులను కఠినంగా శిక్షించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యుఎస్‌పిఎస్ రాష్ట్ర బాధ్యులు కడారి భోగేశ్వర్ డిమాండ్ చేశారు. మణిపూర్ మారణహోమంపై శనివారం హన్మకొండ ఐంబేద్కర్ జంక్షన్‌లో టిపిటిఎఫ్ యుఎస్‌పిఎస్ వరంగల్ జిల్లా ఐక్య కార్యాచరణ కార్యవర్గం సంయుక్త నిరసన ర్యాలీ నిర్వహించింది. ఈ సందర్భంగా భోగేశ్వర్ మాట్లాడుతూ మే 4 న జరిగిన ఈ దుర్మార్గమైన సంఘటన రెండు నెలల తర్వాత వెలుగు చూడడం అత్యంత దారుణమని ఇంతకాలం ఈ సంఘటన వెలుగు చూపక పోవటానికి కారణాలు బయటకి రావాలన్నారు. ఈ దారుణ సంఘటనకు స్థానిక పోలీసులు, అధికార పాలనా యంత్రాంగంహస్తం వుందని అన్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, దేశవ్యాప్తంగా తీవ్ర నిరసన, ఆగ్రహం వెల్లువెత్తకుండా నిందితులైన సంఘపరి వార కార్యకర్తలను కాపాడుకునేందుకు మోడీ సర్కార్ జాగ్రత్త పడుతున్నారని ఆయన ఆరోపించారు.. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇలాగేవుంటే ఈ ఘటనను సుమోటోగా తీసుకుంటామని సుప్రీంకోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించినా ఆదివాసీ మహిళగా రాష్ట్రపతి ఈ దంస్సంఘటన పై ఇంకా స్పందించక పోవడం దారుణమని అన్నారు.

ఈ నిరసన ర్యాలీలో యు.ఎస్.పి.ఎస్. జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు తాటికాయల కుమార్, వెంకట్ రెడ్డి, పూజారి మనోజ్, స్వామి, గోవిందరావు, నరసింహులు, ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు వి.అజయ్ బాబు, పూర్ణ చందర్, రమేష్, ఉట్కూరి అశోక్, దినేష్, కనకస్వామి, బైరి స్వామి, బిమల్ల సారయ్య, రవీందర్, రమేష్, నరసింహరావు, ఆదిరెడ్డి, సదానందం, అశోక్, అనండచారి, సుదర్శనం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద కుట్రలో భాగమే మణిపూర్‌లో హింస

మట్టెవాడ : మణిపూర్ రాష్ట్రంలో కుకీ తెగకు చెందిన మహిళలపై అత్యంత పాషవికంగా వేధించి హింసించి రేప్ చేసి ప్రజాస్వామ్యాన్ని కాలరాశారని ఇందుకు మోడీ ప్రభుత్వం నైతిక బాధ్యత వహించి తక్షణమే కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామా చేయించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. శనివారం ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో మణిపూర్ లో మహిళలపై జరిగిన అఘాయిత్యాలను హింసను నిరసిస్తూ వరంగల్ హెడ్‌పోస్ట్ ఆఫీస్ సెంటర్లో కళ్ళకు నల్లగంతలు ధరించి రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ బిజెపి సంఘ పరివార్ శక్తులు రాజకీయ లబ్ధి పొందేందుకు మతోన్మాద హింసను ప్రేరేపిస్తున్నారని ఈ క్రమంలోనే మణిపూర్లో ఆదివాసి గిరిజనులపై విచక్షణ రహితంగా అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని భారతదేశ సార్వభౌమత్వాన్ని లౌకికత్వాన్ని వంటగలిపారని ఆందోళన వ్యక్తం చేశారు. భరతమాత అంటూనే మహిళలపై అత్యంత కిరాతకంగా బట్టలు ఊడదీసి నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసి అవమానించి వారి చావులకు కారణమయ్యారని ఇంతకన్నా దౌర్భాగ్యం మరొకటి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న మోడీ మౌనం వహించడం సిగ్గుచేటు అన్నారు.

భారత ప్రజాస్వామ్యంపై మహిళలపై ఏమాత్రం గౌరవం ఉన్నా తక్షణమే మణిపూర్ ప్రభుత్వాన్ని భక్తురఫ్ చేసి రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు అలాగే నైతిక బాధ్యత వహిస్తూ హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని కోరారు. లేకపోతే ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమించి బిజెపి మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ జిల్లా కమిటీ సభ్యులు ఐతం నాగేష్ నగర నాయకులు గోరంటాల శరత్ బాబు పరిమళ గోవర్ధన్ రాజు చందా యాకమ్మ జి సురేందర్ బాలరాజు వేణు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై రాస్తారోకో

ఎల్కతుర్తి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలనీ మహాజన సోషలిస్ట్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని బట్టలను కోడలు వద్ద ధర్నా రాస్తారోకో నిర్వహించారు అనంతరం ఆయన. మాట్లాడుతూ, రెండున్నర మాసాల తర్వాత అమానవీయ ఘటన వెలుగులోకి రావడం మణిపూర్‌లో జాతుల మధ్య కొనసాగుతున్న మంటలు, మరింత ప్రజ్వరిల్లి పరాకాష్టగా గిరిజన తెగలకు చెందినటువంటి మహిళలను నిర్బంధించి చిత్ర హింసలకు గురిచేసి నగ్నంగా వీధుల్లో తిప్పి అత్యాచారం హత్యలకు పాల్పడిన సంఘటన అవమానం మానవీయమన్నారు. మే4 తేదీ ఘర్షణలు ప్రారంభమైన మూడవ తేదీ తెల్లవారినాడే ఈ సంఘటన జరిగినప్పటికీ , రెండున్నర మాసాలకు పైగా బాహ్య లోకానికి తెలియకపోవడం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, అత్యంత దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అంబాల బాబు, మేకల రవీందర్, అంబాల సంపత్, టీఏఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, మారుపాక రవి, బుగ్గ రాజేందర్, అంబాల కార్తీక్, అంబాల సుమన్, అంబాల ఆర్య, అంబాల స్వామి, అంబాల చింటూ, సిపిఐ నాయకులు శనిగరం రాజ్ కుమార్, గడ్డం సంజీవ్, గోపాల్పూర్ మాజీ సర్పంచ్ రాజేశ్వరరావు, ఎల్తూరి స్వామి, మాటూరు మల్లేశం, చింతలపల్లి మాజీ సర్పంచ్ సుకినే సుధాకర్ రావు, అంబాల ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి





నవతెలంగాణ-నల్లబెల్లి

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని రాష్ట్రీయ ప్రజాపక్షం రాష్ట్ర అధ్యక్షుడు కొనకటి రమేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని జీపీఆవరణంలో శనివారం మండల గ్రామ పంచాయతీ సిబ్బంది తమ న్యాయమైన కోరికలను ప్రభుత్వం తీర్చాలని రిలే నిరాహార దీక్షలు గత 16 రోజుల నుండి చేపడుతుండగా నేటి వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. అనంతరం మోకాళ్లపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ ప్రజాపక్షం రాష్ట్ర అధ్య క్షుడు కొనుకటి రమేష్ పంచాయతీ కార్మికులకు సంఘీభావం తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల గ్రామ పంచాయతీ అధ్యక్షుడు ఎండి.యాకుబ్ పాషా, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి పడాల రాజు, సభ్యులు రాజకుమార్, కిషన్, తరుణ్, రాజు, స్వప్న, రమ, రాజేందర్, లింగయ్య, రవి,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జీపీ కార్మికుల రాస్తారోకో

ఐనవోలు : తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల సంఘం జేఏసీ ఐనవోలు మండల అధ్యక్షులు కొత్తూరి బాబు, గ్రామ శాఖ అధ్యక్షులు కొండేటి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బెట యాకయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమ్మె 17వరోజుకు చేరుకుంది. శనివారం తహసిల్దార్ కార్యాలయం వద్ద రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏఐటీసీ జిల్లా అధ్యక్షులు బొక్క రాజుగౌడ్ పాల్గొని కార్మికుల సమస్యలువెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాసి సంజీవ్, బొక్కల సుఖేందర్, అల్లం దాసు రంజిత, కొత్తూరి ఎల్లమ్మ, కొత్తూరు మణెమ్మ పాల్గొన్నారు.

బిక్షాటనతో పంచాయతీ కార్మికుల నిరసన

ఖానాపురం : గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పంచాయతీ సిబ్బంది బిక్షాటన చేసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులు మండల ప్రజా పరిషత్ ఆవరణలో చేస్తున్న సమ్మె శనివారం నాటికి 17వరోజుకు చేరింది. అనంతరం వారు మాట్లాడుతూ రెక్క ఆడితే కాని డొక్కాడని పరిస్థితి కార్మికులదని అన్నారు. గత 16రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం కార్మికులపై వి వక్షత చూపడం బాధాకరమన్నారు. పంచాయతీ కార్మికుల కుటుంబ పరిస్థితులు దయనీయంగా మారాయి అన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా, పచ్చదనంగా తీర్చిదిద్దడంలో కార్మికుల పాత్ర కీలకమైందన్నారు. కార్మికులు చేసిన వెట్టి చాకిరితోనే జాతీయ అవార్డులలో గ్రామపంచాయతీలు అవార్డులు పొందాయని ఈ సందర్భంగా వారు గుర్తుచేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. అనంతరం పాటలు, డాన్సులతో నిరసన తెలుపుతూ సీఎం కేసీఆర్ చిత్రపటానికి వినతి పత్రం అందించారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల డిమాండ్లను పరిష్కరించి విధులలోకి తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమనవాణి, పర్యవేక్షకులు వెంకటేశ్వర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పథ్వీరాజ్, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్,కార్యదర్శులు అబేద బేగం, బత్తిని ఉష, ఆఫీస్ సబర్డినేట్స్ సుజాత, చంద్రమోహన్, రమేష్, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-ములుగు

ములుగు సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ కార్యాలయాన్ని (పునరుద్ధరించబడిన) నూతన హంగులతో నిర్మించగా జిల్లా ఎస్పీ గౌష్ ఆలం శనివారం ప్రారంభించారు. ఫిర్యాదు దారుల సౌకర్యార్థం కనీస వసతులతో కార్యాలయాన్ని నిర్మించడం జరిగిందని కార్యాలయానికి వచ్చే ఫిర్యాదుదారుల ఫిర్యాదులను క్రమబద్ధకంగా భద్రపరుచుటకు సరిపడ కబోర్డ్స్, కంప్యూటర్ రూమ్, వెయిటింగ్ హాల్ నిర్మించడం జరిగిందని ములుగు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రవీందర్ ఎస్పీకి తెలిపారు.జిల్లా ఎస్పీ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రవీందర్‌ని మర్యాదపూర్వకంగా తన యొక్క కుర్చీలో కూర్చుండబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ డిఎస్పి, సిఐ ములుగు పస్రా కార్యాలయ పరిసరాల్లో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం,సిఐ ములుగు రంజిత్ కుమార్, సిఐ పస్రా శంకర్ ఎస్ఐ ములుగు వెంకటేశ్వర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బోయినపల్లికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఎమ్మెల్యే రాజయ్య శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కలిసి నియోజక వర్గ కేంద్రంలో ఉన్నతశ్రేణి ఆసుపత్రి, జాఫర్ ఘడ్ మండల సామాజిక ఆరోగ్య కేంద్రంలో పలు విభాగాల వైద్యులను నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలోని ఉన్నతశ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఆసుపత్రి, చిల్పూర్ మండల కేంద్రంలో, తమ్మడపల్లి(జి)-జాఫర్గడ్ మండలం, మల్లికుదుర్ల-వేలేరు మండలాలల్లో మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మంజూరు చేయాలని మంత్రితో విన్నవించగా సానుకూలంగా స్పందించారని అన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా సహకారం అందించాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

తెలుగు ఉపన్యాసకులుగా కోమ్మాల సంధ్య

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



తెలుగు ఉపన్యాసకురాలు సంధ్య కే చంద్రమండలం కలవల గ్రామానికి చెందిన తెలుగు ఉపాధ్యాయురాలుగా జిల్లా కార్యదర్శిగా తెలుగు ఉపన్యాసారాలుగా నియమాకం కావడం గ్రామ ప్రజలందరూ హర్షం వ్యక్తం చేశారు. శ్రీ శ్రీ కళావేదిక హన్మకొండ జిల్లా కార్యదర్శిగా తెలుగు ఉపన్యాసకులు కొమ్మాల సంధ్య నియామక ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక హన్మకొండ జిల్లా కార్యదర్శిగా కొమ్మాల సంధ్య నియమితులయ్యారు. ఈ మేరకు శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్‌ఆదేశాలపై శ్రీశ్రీ కళావేదిక తెలంగాణా రాష్ట్ర అధ్యక్షురాలు కట్ల భాగ్యలక్ష్మి నుండి నియామకం చేశారు. హన్మకొండ జిల్లా గౌరవ అధ్యక్షురాలు, మాజీ లేడీ జాయింట్ సెక్రటరీ మామిడాల శశిరేఖ అభినందనలు తెలుపుతూ నిరంతర సాహితీ కార్యక్రమాల విస్తరణలో ఈ కమిటీ నియామకం జరిగినట్లు కొమ్మాల సంధ్య నియామకం పట్ల కేసముద్రం కల్వల గగ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్, శ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, శ్రీ కళా వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు కట్ల భాగ్యలక్ష్మి, శ్రీ కళా వేదిక జాతీయ, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు,అభినందనలు తెలిపారు.

ఓటు హక్కు బదిలీ చేసుకున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి 119 - భద్రాద్రి కొత్తగూడెం నియోజక వర్గం నుండి ఫారం 8 ద్వారా తమ ఓటును 109 - ములుగు నియోజకవర్గానికి ఓటు హక్కును మార్చుకోవడానికి దరఖాస్తు చేసుకొనగా 136వ పోలింగ్ స్టేషన్ బూత్ లెవల్ అధికారిని లత శనివారం కలెక్టర్ గృహానికి వెళ్లి విచారణ చేసి ఓటు హక్కు కొరకు సిఫారసు చేశారు.

భాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోనిక్లెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ లీడర్ పబ్బోజు కష్ణమూర్తి సంవత్సరీకం సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ పిఈసిస్ డైరెక్టరు ఏలే మూర్తి 25 కిలోల బియ్యం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ ముమ్మడి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రమేష్, వార్డు మెంబర్ శేఖర్, సీనియర్ నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు.

బొంతల వేణు యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-ములుగు

ములుగు పట్టణానికి చెందిన బిఆర్ఎస్‌సీనియర్ నాయకులు బొంతల వేణు యాదవ్‌ని ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే దనసరి సీతక్క శనివారం కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, ములుగు మండల అధ్యక్షులు ఎండి.చాంద్ పాషా, ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, బీసీ సెల్ మండల అధ్యక్షులు పొడాల ఓంప్రకాష్, బోడ రఘు, ములుగు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు గుండెబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ముందే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

టీఆర్టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీరా రాజు నాయక్ డిమాండ్

నవతెలంగాణ-ములుగు

ప్రభుత్వం వెంటనే బదిలీలు, పదోన్నతులు షెడ్యూల్ విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర రాజు నాయక్ డిమాండ్ చేశారు.శనివారం జిల్లా గట్టమ్మ వద్ద సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్‌తో చేపట్టిన ర్యాలీలో శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూఎన్నికలకు ముందే బదిలీలు పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్వీస్ కాలంలో ఒక్క పదోన్నతి కూడా పొందకుండా ఉపాధ్యాయులు పదవీ విరమణ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుస్థితి ఒక్క పాఠశాల విద్యా శాఖలోనే ఉందని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే పదోన్నతుల షెడ్యూలు ప్రకటించకపోతే తిరిగి మళ్లీ ఎన్నికల షెడ్యూల్‌తో మళ్ళీ సంవత్సరం గ్యాప్ ఏర్పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎస్ఐ వెంకటేశ్వర్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ-ములుగు

జిల్లా కేంద్రంలోని ములుగు పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చిన నూతన ఎస్సై అప్పాల వెంకటేశ్వర్‌ను శనివారం ములుగు పోలీస్ స్టేషన్లో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం భద్రయ్య ఆధ్వర్యంలో నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉట్ల మోహన్, జిల్లా ఇంచార్జ్ యాకయ్య, జిల్లా నాయకులు కలవల సంజీవ, జేరి పోతుల పైడి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైని కలిసిన ప్రెస్ క్లబ్ ప్రతినిధులు

నవతెలంగాణ-తాడ్వాయి



తాడ్వాయి పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బి.ఓంకార్ యాదవ్‌ను తాడ్వాయి ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో మండల భౌగోళిక పరిస్థితులు, శాంతి భద్రతలపై అడిగి తెలుసుకున్నారు. కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తిరువాయిముడి పురుషోత్తం, మాజీ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు తమ్మల సమ్మయ్య గౌడ్, కోగిల సారయ్య, చింతల సంపత్, చింతల దేవేందర్, బండారి లక్ష్మయ్య, కోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు కూలీ 600 రూపాయలు ఇవ్వాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుర్ర మహేష్ డిమాండ్

నవతెలంగాణ-మహబూబాబాద్



వ్యవసాయ కూలీల కనీస వేతనాలు జీవో ప్రకారం రోజుకూలి 600 రూపాయలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుర్ర మహేష్ డిమాండ్ చేశారు. శనివారం మహబూబాబాద్ పట్టణ కమిటీ సమావేశం సంఘం సీనియర్ నాయకులు చింతల బిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కుర్ర మహేష్ మాట్లాడుతూ గత 2016 నుండి రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతన జీవో సమరించకుండా కూలీల నోట్లో మన్ను కొడుతున్నారన్నారు. మహబూబాబాద్ పట్టణంలో విలీన గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కేరళ లాంటి రాష్ట్రాల్లో మున్సిపాలిటీలు ఉపాధిహామీ పనులు అమలు చేస్తున్నారన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి నిధులతోనైనా ఉపాధిపనులు చూపెట్టాలన్నారు. తొడిమలు తీసే మహిళలకు కనీస ఆరోగ్య రక్షణ సౌకర్యాలు లేవన్నారు. ధరలు విపరీతంగా పెరిగినా కూలీలు ఏమీ కొనలేని స్థితిలో ఉన్నారని.తక్షణమే రెవిన్యూ లేబర్ డిపార్ట్మెంట్ గ్రామ సదస్సులు పెట్టి రోజు కూలి 600 రూపాయలు ఇప్పించాలన్నారు లేకుంటే కూలీలను సమీకరించి లేబర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తేలూరి వీరభద్రం,చారి, చంద్రకళ వీరన్న భద్రాసి పుష్ప, సావిత్ర అరుణ,ఉప్పలమ్మ రేణుక మనీ,బొజ్జ వెంకన్నవీరేష్, సురేష్ పాల్గొన్నారు.

కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసిన ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-ములుగు



జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఇలా త్రిపాఠిని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి బోకే అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్,బీసీ సెల్ మండల అధ్యక్షులు పొడాల ఓం ప్రకాష్, ములుగు ఎంపీటీసీమవురపు తిరుపతి రెడ్డి, పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్ష పతి,బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు గుండ బోయిన రమేష్,సహకార సంఘం డైరెక్టర్ బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు బొయిని రాజు, యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వంశీ కృష్ణ,చందు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమ్మెపై ప్రభుత్వం స్పందించాలి









నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

జీపీ కార్మికులు తమ సమస్యలకు న్యాయమైన పరిష్కారం కోరుతూ గత 17రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాక పోవడంతో శనివారం మండల కేంద్రంలో పంచాయితీ కార్మికులు మోకాళ్ళపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కందాలోజు రాజు, రావుల జగన్నాథం, చిరంజీవి, కాసాని పెద్దులు, రాజశేఖర్, కుంభం రాజు, దామెర రవి, అనిల్, నాగరాజు, శ్రీను, బాలనర్సు, సలీం, తదితరులు పాల్గొన్నారు.

మంగపేట : బీఆర్ఎస్ ప్రభుత్వం జీపీ కార్మికులతో వెట్టిచాకిరీ చేయిస్తున్నదని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు లోడె శ్రీనివాస్ గౌడు అన్నారు. శనివారం 17 రోజుకు చేరిన గ్రామపంచాయతీ కార్మికుల నిరసన దీక్షలకు బీజేపీ నాయకులు మద్దతు తెలిపి శిబిరంలో బైఠాయించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అల్లే జనార్దన్, జిల్లా కార్యవర్గ సభ్యులు రామిడి సురేష్, జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు జాడి రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి లొంక రాజు, మండల దళిత మోర్చా అధ్యక్షుడు రామటెంకి సమ్మయ్య, మండల సోషల్ మీడియా కన్వీనర్ కొత్తపల్లి కుమారస్వామిలు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : జీపీ కార్మికులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శనివారం మండల కేంద్రంలో తమ డిమాండ్ల సాధన కోసం పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సీతక్క సంఘీభావం తెలిపారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ ఇప్పటికైనా కళ్లు తెరిచి పంచాయతీ కార్మికుల సమస్యలపై రాష్ట్ర నాయకత్వంతో చర్చించి సమ్మెను విరమింపజేసి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,సుధాకర్, శ్రీకాంత్, జంపాల శేకర్,ఏడుకొండలు,శ్రీనివాస్ రెడ్డి, జెట్టి సోమయ్య, మహిళా నాయకులు,నాగమణి,సూది రెడ్డి జయలక్ష్మి, లక్ష్మి, మండలంలోని సీనియర్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం మండలంలో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

బచ్చన్నపేట : తమ న్యాయమైన కోరికలు ప్రభుత్వం తీర్చే వరకు సమ్మె కొనసాగుతుందని గ్రామపంచాయతీ ఉద్యోగులు స్పష్టం చేశారు. శనివారం నాటికి సమ్మె 17వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, బీఎస్పీ మండల నేతలు నాగిళ్ల కిష్టయ్య,కన్వీనర్ టేకులపల్లి రవి, గడిపే ప్రకాష్‌లు సమ్మెకు సంఘీభావం తెలిపారు.జేఏసీ నాయకుడు శ్రీనివాస్, కారోబార్లు ప్రభాకర్, రాజు, నాగయ్య, బాబుగౌడ్,శ్రీనివాస్, చంద్రశేఖర్,నరసయ్యలలిత,అంజి,లచ్చమ్మ, అశోక్, దయాకర్, కృష్ణయ్య, దేవయ్య,కర్ణాకర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-తాడ్వాయి

బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, ఆత్మ చైర్మన్ రమణయ్య, టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు మండలంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై బి ఓంకార్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీసిసి డైరెక్టర్ పులుసం పురుషోత్తం, మాజీ మండల అధ్యక్షులు బండారు చంద్రయ్య, తెలంగాణ ఉద్యమ కారుల సంఘం మండల అధ్యక్షుడు డేగల సలేందర్, జిల్లా అధ్యక్షుడు పత్తి గోపాల్ రెడ్డి, సర్పంచ్ గుర్రం రమ సమ్మి రెడ్డి, జైపాల్ రెడ్డి,ఉప సర్పంచ్ ఆలేటి ఇంద్రారెడ్డి, తాటి రాంచందర్, రఫీక్, లింగా చారి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీలను వైద్యాశాలకు తరలింపు

నవతెలంగాణ-వాజేడు



గోదావరి వరద ముంపు గ్రామాలు ధర్మారం, టేకులగూడెం వున్న గర్భిణీ స్త్రీలకు వైద్య, రెవిన్యూ అధికారులు ఆధ్వర్యంలో వరద ముంపు వలన ఏర్పడే ఇబ్బందుల గురించి అవగాహన కల్పించి ముందస్తుగా ఏటూరునాగారం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బిఆర్ చంద్ర వర్మ, ఆర్ఐ రాజు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో సూడిగేదె మృతి

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని కోమటిపల్లి బూర్గుల నాగయ్యకు చెందిన సూడి గేదె గ్రామంలోని ఎస్ఎస్1 ట్రాన్స్ ఫారం ఫీజు స్తంభం ఎర్త్ వైరుకు తాకి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఉదయం గ్రామం సమీపంలోని అడవికి మేకు వెళ్లిన సూడిగేదె సాయంత్రం ఇంటికి వచ్చే క్రమంలో గ్రామం ప్రవేశంలోని ఎస్ఎస్1 ట్రాన్స్ ఫారం చుట్టూ ఎలాంటి రక్షణ లేకపోవడంతో గడ్డిమేస్తు విద్యుద్ఘాతానికి గురై మతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన సూడి గేదే విలువ సుమారు 70 వేల వరకు ఉంటుందని పాలు అమ్ముకుని కుటుంబాన్ని పోషించుకనే తాము గేదె మృతితో తీవ్రంగా నష్టపోయినట్లు బాదితుడు నాగయ్య తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే సూడి గేదె మృతి చెందిందని నష్టపరిహారం ఇప్పించాలని బాదితుడు డిమాండ్ చేశారు.

కరోబార్ల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

వివిధ గ్రామాల్లో గ్రామాభివృద్ధిలో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా ప్రభుత్వం చేపట్టాలని నెల్లికుదురు మండల సంఘం కరోబార్ల నాయకుడు రవి శ్రీనివాస్ వెంకన్న ప్రభుత్వం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో శనివారం నాటికి కారోబార్ల సమ్మె 17వ రోజు చేరుకున్న సందర్భంగా వారు మాట్లాడారు. వెంటనే ప్రభుత్వం అధికారులు స్పందించి మా కారోబార్ల సఫారీ వాటర్ మెన్ బిల్ కలెక్టర్ పంప్ ఆపరేటర్ సిబ్బంది సమస్యలను గుర్తించి ప్రభుత్వం చర్చలు జరిపి మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది వెంకన్న, శ్రీను, ఉప్పలయ్య, ఉపేందర్, కృష్ణ, చాంద్పాషా, ధనమ్మ, వెంకటమ్మ, రాము పాల్గొన్నారు.

ఉద్యమకారులను మరిచిన ప్రభుత్వం

నవతెలంగాణ-తాడ్వాయి

ఉద్యమకారులను ప్రభుత్వం మరిచినదని తెలంగాణ ఉద్యమకారుల ములుగు జిల్లా అధ్యక్షులు పత్తి గోపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఉద్యమకారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ఉద్యమకారుల సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షునిగా డేగల సలేందర్‌ను ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పత్తి గోపాల్ రెడ్డి అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా చల్ల రజనీకర్ రెడ్డి, సల్లూరి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా పిన్నింటి సంజీవరెడ్డి, సహాయ కార్యదర్శిలుగా రంగు సత్యనారాయణ, పీరీల చలమయ్య, ప్రచార కార్యదర్శిగా ముద్దంగుల విజయ్, కోశాధికారిగా లోడారి మల్లెల రావు, కార్యవర్గ సభ్యులుగా చిరంజీవి, నాగేష్, ఈక రామయ్య, పల్నాటి కృష్ణ, పల్లెర్ల మహేశ్వర చారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పత్తి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని రాష్ట్ర సాధనలో పాల్పంచుకున్న ఉద్యమకారులను గుర్తించి వారికి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వంతో పోరాడుతామన్నారు. నూతనంగా ఎన్నికైన ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులు డేగల సలేందర్ మాట్లాడుతూ మండల అధ్యక్ష పదవి ఇచ్చినందుకు నిరంతరం ఉద్యమకారులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బండారు చంద్రయ్య, ఉద్యమ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేటలో...

ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఉద్యమకారుల సంఘం మండల నూతన అధ్యక్షులు సురేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఉద్యమకారుల సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అజ్మీరా సురేష్, ఉపాధ్యక్షులుగా దర్శనాల సంజీవ,వంక లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శిగా మెడిదెల వెంకన్న, కార్యదర్శిగా పెరబోయిన రమేష్, కోశాధికారిగా రేండ్ల శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షులు అజ్మీర సురేష్ మీడియాతో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కూడా ఉద్యమకారుల సమస్యలపై మంత్రి కేటీఆర్‌ను కలిసి వివరించడం విన్నవించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెండెం హేమాద్రి, తలశిల ప్రసాద్, నిమ్మగడ్డ నరేందర్,అక్కినపెల్లి రమేష్,సూరినేని శ్రీనివాస్ రావు,లకావత్ చందూలాల్, నామాల మురళి, బత్తుల రాణి మరియు ఉద్యమకారులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ రైతులకు సన్మానం

నవతెలంగాణ-గూడూరు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అపరాజుపల్లి ఐదుగురు ఆదర్శ రైతులను ఘనంగా సన్మానించారు రైతులు వెంకట్ రెడ్డి, సిహెచ్ వెంకన్న, పాండ్యా, కె వెంకన, రాజు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మీ నారాయణ, గూడూరు తహసిల్దార్ అశోక్, గూడూరు మండల వ్యవసాయ అధికారి అల్లే రాకేష్, బొద్దుగొండ క్లస్టర్ ఏఈఓ పున్నం చందర్, గ్రామంలోని మహిళా రైతులు, రైతులు పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని చర్లపల్లి, ఇర్సులపురం, మొట్లతిమ్మాపురం గ్రామ పంచాయతీలలో శనివారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్.జి.రవి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామ పంచాయతీలలో ప్రతి గడపకు తిరుగుతూ ప్రజలతో మమేకమై వారికి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క 2023లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు ప్రకటించిన మేలును గురించిన (డిక్లరేషన్)సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ 2023లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతన్నలకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం, ధరణి పోర్టల్ రద్దుచేసి పోడు భూములకు పట్టాల పంపిణీ, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, మహిళలకు పావలా వడ్డీ రుణాలు, చేయూత పథకం కింద వద్దులు వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు చేనేత కార్మికులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు, డయాలసిస్ రోగులకు నెలకు 4000 రూపాయల పెన్షన్, తెల్ల కార్డున్న ప్రతి కుటుంబానికి 5 లక్షల వరకు అన్ని జబ్బులకు ఆరోగ్య శ్రీ పథకం కింద ఉచిత వైద్యం, ఇల్లు లేని ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం, ఇందిరమ్మ ఇల్లుల మంజూరు, ప్రతి పేద కుటుంబానికి 9 రకాల నిత్యావసర సరుకుల (రేషన్) పంపిణీ, నిరుద్యోగులకు నెలకు 4000 రూపాయల నిరుద్యోగ భృతి, ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులందరికీ ఫీజు రియంబర్స్మెంట్, తెలంగాణ అమరవీరుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, నెలకు 25 వేల గౌరవ పెన్షన్, 18 సంవత్సరాలు పైబడి చదువుకునే ప్రతి యువతీకి ఎలక్ట్రిక్ స్కూటర్ అందజేత, కేజీ టు పీజీ ఉచిత విద్య, తదితర సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని వారు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇస్లాపురం సర్పంచ్ యాప రామకృష్ణ, బాలకృష్ణ, మహేష్, నిరంజన్, బానోత్ కృష్ణ, శ్రీ రాములు, మహేష్, శ్రీకాంత్, విద్యాసాగర్, చంద్రశేఖర్, మంగిలాల్, వెంకన్న, హతిరాం, హరిలాల్, భద్రు, చందర్, ఇల్లందు పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసిక తిరుమల్, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కమిటీ బీసీ సెల్ అధ్యక్షులు ఆనంద్, రవి తదితరులు పాల్గొన్నారు.

దళిత బంధు పారదర్శకంగా అమలు చేయాలి

దళిత సంఘాల నేతల డిమాండ్

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన దళిత బంధు పథకాన్ని పారదర్శకంగా అమలు చేసి నిజమైన అర్హులకు దళిత బంధు అందేలా చూడాలని దళిత సంఘాల నేతలు మున్సిపల్ సిపిఎం ఫ్లోర్ లీడర్ సుర్ణపు సోమయ్య, కెవిపిఎస్ నాయకులు దొడ్డేల రామ్మూర్తి డిమాండ్ చేశారు. శనివారం కుల వ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంఘం జిల్లా అధ్యక్షులు యనమల కిరణ్ అధ్యక్షతన శని వారం స్థానిక సంఘం కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ కౌన్సిలర్ లిమునిసిపల్ ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య, దుడ్డెల రామ్మూర్తిలి మాట్లాడుతూ, దళిత బంధు పథకం మొదటి విడతలో అనేక అవకతవకలు జరిగిన సందర్భంగా లబ్దిదారులు ఆర్థికంగా నష్టపోయారనిఅన్నారు. రెండో విడత పంపిణీ కార్యక్రమంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా వ్యవహరించి నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఎలాంటి అవినీతి అక్రమాలు జరగకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల ప్రజా సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుపెల్లి అనిల్ మాదిగ, ప్రముఖ న్యాయవాది దర్శనం రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు తిప్పర్తి శ్రీధర్,అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామెల్, టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు సోమవరపు వీరస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర మహేష్, అలువాల వీరయ్య,డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి వంకాయలపాటి చిరంజీవి మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు హెచ్ వెంకటేష్, అంబేద్కర్ ఆశయ సాధన పోరాట సమితి కొత్తపల్లి కిషోర్ కుమార్, నాయకులు మందుల మహేందర్, చీపిరి యాకయ్య, చింత ఎల్లయ్య, నిడుగొండ చంటి, ఎంపిక వెంకట్ రాములు, మచ్చ వెంకన్న, అలువాల ఆనంద్, కొమ్ము శ్రీను, నాతరి పరమేష, పాల్గొన్నారు.

జీపీ సమ్మెకు సంఘీభావం తెలిపిన మాజీ కేంద్ర మంత్రి

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న గ్రామ పంచాయితీ వర్కర్స్, అయిన కారోబార్స్, బిల్ కలెక్టర్స్, స్వీపర్స్, ఎలక్ట్రిషియన్స్, వాటర్మెన్, డ్రైవర్స్ తదితరులు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎంపిడివో కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ సిబ్బంది చేపడుతున్న సమ్మెకు మద్దతు తెలుపుతూ వారికి సంఘీభావంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కేంద్రమంత్రి,మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పోరిక బలరాం నాయక్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనవత్ రాధ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎదళ్ల యాదవ్ రెడ్డి,టీపీసీసీ సభ్యులు గూగులోత్ దస్రు నాయక్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు తోట వెంకన్న,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ నాయక్,నెల్లికుదురు మాజీ జడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లు,మహబూబాబాద్ అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య,నెల్లికుదురు మాజీ మండల అధ్యక్షుడు అశోక్ గౌడ్, మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్,ఇనుగుర్తి మండల అధ్యక్షుడు కురెల్లి సతీష్,నెల్లికుదురు మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు పూర్ణచందర్,మండల అధికార ప్రతినిధి మౌనెందర్,మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు స్వర్ణలత, నాయకురాలు విజయ లక్ష్మి,విజయ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అండ

నవతెలంగాణ-గోవిందరావుపేట

నిరుపేద కుటుంబాలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎప్పుడు అండగా ఉంటుందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు కొత్తపల్లి ప్రసాదరావు అన్నారు. శనివారం మండలంలోని పసర గ్రామంలో వర్ధమ్ ఆదిలక్ష్మి నివాస గహం పై వర్షం కురవకుండా కప్పుకోవడానికి టార్పాలిన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరపున అందించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ పేదలను ఆదుకునేందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని, ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ అందించే సదుపాయాలను సౌకర్యాలను వినియోగదారులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని మార్గదర్శకంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జీవితకాల సభ్యులు కొత్తూరు వెంకటరామయ్య పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశంలో గళం విప్పిన ప్రతిపక్ష పార్టీల ఎంపీటీసీ, సర్పంచ్

నవతెలంగాణ-నరసింహులపేట

మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ టేకుల సుశీల అధ్యక్షతన నిర్వహించగా స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నర్సింహులపేట మండల స్థానిక ఎంపిటీసీ అనురాధ పెద్ద నాగారం సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి అందరితో పాటుగానే వారు హాజరయ్యారు. సమావేశం ప్రారంభం కాగానే సమస్యలు ఏమి లేవని అధికార పార్టీ నేతలు చెప్పడంతో మీరు మండల వ్యాప్తంగా సమస్యలు ఉన్నాయని తెలిపారు. దాంతో ఒక్కసారిగా అధికార పార్టీ ఎంపీటీసీలు సర్పంచులు ప్రతిపక్ష ఎంపీటీసీ సర్పంచ్ పై మాటలతో ఎదురు దాడికి దిగారు. మేము కూడా తగ్గేదే లేదని సాక్షాత్తు ఎమ్మెల్యే ముందు సర్పంచ్ సోమిరెడ్డి స్థానిక నాయకులు అవినీతికి పాల్పడుతున్నారని ఐకెపి సెంటర్లలో వడ్ల కొనుగోలు తరుగు పేరుతో అనేక అవినీతి జరిగిందని దాంతోపాటు ప్రభుత్వ ఉద్యోగి అయిన సత్యనారాయణ రెడ్డి ఎంపీడీవో అధికార పార్టీ నేతల కనుసన్నంలో ఉన్నారని, ఎస్సీ ఎస్టీ బీసీ సబ్ ప్లాన్ సంబంధించిన రుణాలు కూడా ఇంతవరకు ఏమీ బయటకు చెప్పకుండా వారికి దగ్గర వారికి ఇస్తున్నారని సోమిరెడ్డి సమస్యలు లేవనెత్తారు. ఈ లోపు పెద్దనాగారం పరిధిలోని వంతడుపుల ఎంపిటిసి నాయకి సర్పంచ్ పై విరుచుకుపడ్డారు. ఈ లోపు ఇక్కడ ఎవరు ఈ సభకు అధ్యక్షత వహిస్తున్నారు ఎంపీపీ సుశీలన ఎంపీటీసీ నాయకి వ్యవహరిస్తుందని సోమిరెడ్డి అన్నారు. దీంతో ఒక్కసారిగా ఆందోళన మొదలైంది. ఎంపీటీసీ, సర్పంచ్ ఇద్దరు కలిసి నల్ల బ్యాడ్జీలతో కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుకుంటూ ఎమ్మెల్యే ముందు నుంచి బయటికి నడిచి వచ్చి స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొన్నది. దీంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా ఈ సర్వసభ్య సమావేశం ఉందని మండలంలో ఎక్కడ వేసిన సమస్యలు అక్కడే ఉన్నాయని నర్సింహులపేట మండల కేంద్రాన్ని ఎమ్మెల్యే దత్తత తీసుకున్నారని ఇంతవరకు ఏమీ చేయలేదని వారు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ ఎంపీటీసీ మిగతా గ్రామాల వారిలాగానే ప్రజాప్రతినిధుల కాబట్టి గౌరవించాలని నర్సింహులపేట లోకంలో మరి మేము కూడా మా పార్టీ కూడా తిరగబడితే వేరే విధంగా ఉంటుందని ఒక్కరు కూడా మండల కేంద్రానికి రారని వారు సవాల్ చేశారు. నాయకుల మెప్పుకోసం ఇవన్నీ చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్యవద్ధంగా వ్యవహరించవలసిన ధోరణి కాదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిర్ర సతీష్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపా తండా ఉపసర్పంచ్ రాజేందర్ నాయక్, గుండాల బిక్షం, కౌసల్య దేవి, పెళ్లి గ్రామం కాంగ్రెస్ బాధ్యులు చల్ల మధుకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యాకన్న, అనిల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నేతలు అనిల్, సోమేష్ యాదగిరి గౌడ్, రాజు, ఉపేందర్ గౌడ్, సతీష్, శేఖర్, ఉప్పలయ్య, మల్లయ్య, లింగన్న, మధు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని నేలపోగుల గ్రామానికి చెందిన కొలనకొండ సోమక్క ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా వారి కుమారులైన యాదయ్య, మల్లేష్, బాలయ్య, సతీష్‌ను శనివారం నేలపోగుల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేరబుడ్డి ఆగారెడ్డి, ఎంపీటీసీ గుగ్గిల్ల నర్సయ్య పరామర్శించారు. వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థికసాయంగా అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరితోపాటు యూత్ నాయకులు గొలనకొండ నాగరాజు, గొలనకొండ యాకస్వామి, సీనియర్ నాయ కులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా దరఖాస్తు తప్పనిసరి చేసుకోవాలి

నవతెలంగాణ-గూడూరు

రైతు బీమా దరఖాస్తు తప్పనిసరి చేసుకోవాలని రైతులకు మహబూబాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకు లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని ఆగబోయిన రాములు తండా గ్రామంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా పట్టా పొందిన రైతులు తప్పకుండా ఆగస్టు 5, 2023 కంటే ముందు తమ తమ వ్యవసాయ విస్తరణ అధికారులకు రైతుబీమా పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ చివరి తేదీ ముగిసిన తర్వాత రైతు బీమా పథకంలో దరఖాస్తుకు అవకాశం ఉండదు అని రైతులకు తెలియజేశారు. తమ తమ స్వగ్రామంలో నివసించకుండా ఇతర ప్రాంతాలకు వెళ్లి జీవనం సాగిస్తున్న రైతులకు ఇక్కడ ఉన్నటువంటి రైతులు ఈ యొక్క సమాచారాన్ని తెలియజేసి వారు కూడా రైతు బీమా పథకంలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాకేష్, ఏఈఓ చందర్, రైతులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-చిన్నగూడూరు

డోర్నకల్ మండలం పెరుమాండ్ల సంకీస గ్రామానికి చెందిన కాంగ్రెస్, వివిధ పార్టీల నుండి 20 మంది వైస్ ఎంపీపీ తుమ్మ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉగ్గంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ సమక్షంలో చేరారు. చేరిన వారికి బీఆర్ఎస్ కండవగప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతోనే ఎన్నికల్లో మూడవసారి గెలువ బోతున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు.

వ్యవసాయ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చత్రు నాయక్

నవతెలంగాణ-గూడూరు

రైతులు వ్యవసాయ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి చత్రు నాయక్ అన్నారు. శనివారం అప్పరాజుపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు రెయిన్ కోట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు రైతులకు రైన్ కోట్ల పంపిణీ చేసి కార్యక్రమం చాలా శుభ పరిణామం అన్నారు. ముఖ్యంగా నూతనంగా పోడు పట్టాలు పొందిన రైతులు మరియు నూతనంగా రెవెన్యూ పట్టాలు పొందిన రైతులు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు గలవారు రైతు బీమా దరఖాస్తు ఫారం నింపి రైతుల, వారి నామినీల ఆధార్ కార్డు జత చేసి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించి రైతు బీమా పథకంలో తమ పేర్లను ఎన్రోల్ చేసుకోవాలని సూచించారు ఆగస్టు 5వ తారీఖులోపు దరఖాస్తు చేసుకున్న రైతులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. అర్హులైన రైతులు దురదృష్టవశాత్తు ఏ కారణం చేతనైనా మరణిస్తే వారికి ఐదు లక్షల రూపాయల బీమా మొత్తం అందుతుందని తెలిపారు తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఆయిల్ ఫామ్ పంట పండించడానికి చాలా రకాల సబ్సిడీలు అందజేస్తుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మాధవ పెద్ది వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ మాధవ పెద్ది విజయశ్రీ, లయన్స్ క్లబ్ సెక్రటరీ వాసుదేవ్ రెడ్డి ట్రెజరర్ కాలినాద్, వెంకటేశ్వర్లు,నాగేశ్వరరావు, శ్రీదేవి అరుంధతి, మంజుల పాల్గొన్నారు.

పెండెన్సీ లేకుండా స్పష్టమైన ఎలక్టోరల్ రోల్‌ను సిద్ధం చేయాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-ములుగు

రానున్న ఎన్నికలను దష్టిలో పెట్టుకొని పెండెన్సీ లేకుండా స్పష్టమైన ఎలక్టోరల్ రోల్‌ను తయారు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. శనివారం కలెక్టర్ ఇలా త్రిపాఠి ములుగు తహసిల్దార్ కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఠృంగా కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శకమైన ఎన్నికల జాబితా తయారు చేయాలని, ఓటర్ల జాబితాలో మార్పులు చేయడంలో జాగ్రత్తవహించాలని సూచించారు. గరుడ (బిఎల్ఓ) యాప్‌లో వివరాల నమోదు సక్రమంగా జరిగేలా చూడాలని, పోలింగ్ స్టేషన్లను సందర్శించి అన్ని సౌకర్యాలు ఉన్నాయా చూసుకోవాలని, ఇంకా ఎవైన అవసరమైతే సమకూర్చాలని తెలిపారు. పొలిటికల్ పార్టీ కార్యాలయాలకు 2 కిలోమీటర్లు దూరంలో, ఓటర్లకు సమీపంగా పోలింగ్ కేంద్రాలు ఉండేలా జాగ్రత్త వహించాలన్నా రు. చనిపోయిన ఓటర్ల విషయంలో ఖచ్చితంగా మరణ దవీకరణ పత్రాన్ని పొంది, కుటుంబ సభ్యుల ద్వారా వాకబు చేసిన తరువాతే ఓటరు జాబితా నుండి వివరాలను తొలగించాలన్నారు.అనాథాలు, ఒంటరి, కూలీ కొసం ఊరురూ తిరిగే వారి వివరాలను కూడా సేకరించి వారి స్థిర చిరునామా ఆధారంగా ఓటరుగా నమోదు చేయాలన్నారు.ఓటరుగా ఉన్న ప్రతిఒక్కరి ఫోటో, వివరాలు సరిగా ఉండాలన్నారు. ఓటరు యొక్క వివరాల్లో మార్పులు, చేర్పులు ఉన్నట్లయితే సవరణలు చేయడంతో పాటు, కొత్త ప్రదేశంలో నమోదు చేయించడం జరగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ పరిపాలన అధికారి విజయ భాస్కర్, తాహసిల్దార్ ఎం. సత్యనారాయణ స్వామి, డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్లు, ఆర్ఐ పాల్గొన్నారు.

బిజినెస్

మెఘా - బివైడి డీల్‌కు కేంద్రం షాక్

- పెట్టుబడుల అనుమతికి నిరాకరణ
- రూ.8వేల కోట్ల ఒప్పందానికి నీళ్లు..!



హైదరాబాద్ : నగర కేంద్రంగా పని చేస్తోన్న మెఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఇఐఎల్), చైనీస్ ఆటోమేకర్ బివైడి మోటార్స్‌తో కలిసి ఏర్పాటు చేయాలనకున్న తయారీ ప్లాంట్‌కు కేంద్రం ఎర్ర జెండా చూపింది. బివైడి సంస్థ ఒక్క బిలియన్ డాలర్లు (దాదాపు రూ.8వేల కోట్ల పైనా) పెట్టుబడులతో హైదరాబాద్‌లో విద్యుత్ కార్లు, బ్యాటరీల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని భావించింది. ఇందుకోసం ఎంఇఐఎల్‌తో కలిసి డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డిపిఐఐటి)కి ప్రతిపాదిత దరఖాస్తును సమర్పించాయి. దీని అనుమతులకు కేంద్రం నిరాకరించిందని ఇటి ఓ కథనంలో వెల్లడించింది. భారత్‌లో చైనా పెట్టుబడుల గురించి భద్రతా పరమైన ఆందోళన కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. భారత్‌లో మూడు విద్యుత్ ఎస్‌యువి, ఇ6 విద్యుత్ వాహనాల విక్రయాలను బివైడి కలిగి ఉంది. ఈ ఏడాదిలోనే తన మొదటి ఎలక్ట్రిక్ వాహనాన్ని కూడా విడుదల చేసింది. భారత్‌తో సరిహద్దు పంచుకుంటున్న దేశాల నుంచి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు ప్రభుత్వ ముందస్తు అనుమతి తప్పనిసరి చేస్తూ 2020లో కేంద్ర ప్రభుత్వం నిబంధనలు తీసుకొచ్చింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద తయారీ ప్లాంట్‌ను భారత్‌లో ఏర్పాటు చేయనున్నామని బివైడి ఇంతక్రితం ప్రకటించింది. ఈ ప్రతిపాదనతో దిగ్గజ టెస్లాతో పోటీ పడాలని భావించింది. భారత్‌తో ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా ఏడాదికి 10,000-15వేల యూనిట్ల అమ్మకాలు చేపట్టాలని భావించింది. కానీ.. తాజా కేంద్ర ప్రభుత్వ నిర్ణయం బివైడి, ఎంఇఐఎల్ సంస్థలను తీవ్ర నిరాశకు గురి చేసిందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

ఐసిఐసిఐ బ్యాంక్‌కు రూ.9,648 కోట్ల లాభాలు

ముంబయి : ప్రయివేటు రంగంలోని ఐసిఐసిఐ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 39.7 శాతం వృద్ధితో రూ.9,648 కోట్ల నికర లాభాలు సాధించింది. బ్యాంక్ నికర వడ్డీపై ఆదాయం 38 శాతం పెరిగి రూ.18,227 కోట్లుగా నమోదయ్యింది. మొండి బాకీల కోసం రూ.1,292 కోట్ల కేటాయింపులు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో ఇందుకోసం రూ.1,144 కోట్ల కేటాయింపులు జరిగాయి. 2023 జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 2.76 శాతానికి తగ్గాయి. ఇంతక్రితం త్రైమాసికంలో జిఎన్‌పిఎ 2.81 శాతంగా ఉంది. నికర నిరర్థక ఆస్తులు 0.70 శాతం నుంచి 0.48 శాతానికి తగ్గాయి. గడిచిన త్రైమాసికంలో రూ.1,169 కోట్ల జిఎన్‌పిఎలను రద్దు చేసింది. గడిచిన త్రైమాసికంలో ఐసిఐసిఐ బ్యాంక్ మొత్తం డిపాజిట్లు 17.9 శాతం పెరిగి రూ.12,38,737 కోట్లకు చేరగా.. దేశీయ రుణల జారీ పోర్టుపోలియో 20.6 శాతం వృద్ధితో రూ.10,25,310 కోట్లకు చేరాయి.

పిఎస్‌బిలకు రికార్డ్ లాభాలు

- ప్రధాని మోడీ వెల్లడి

ముంబయి : ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు (పిఎస్‌బి) ఒకప్పుడు భారీ నష్టాలు, ఎన్‌పిఎల్లో ఉండగా.. ప్రస్తుతం రికార్డ్ లాభాలను నమోదు చేస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. యుపిఎ హయంలో స్కామ్‌లతో బ్యాంకింగ్ రంగాన్ని నాశనం చేశారన్నారు. ప్రస్తుతం బ్యాంక్‌లు ఆరోగ్యకరంగా మారాయన్నారు. వర్చువల్‌గా 70,000 మందికి పైగా నియామకాల లేఖలను అందించిన తర్వాత రోజ్‌గార్ మేళాను ఉద్దేశించి మోడీ మాట్లాడారు. తమ హయంలో పెద్ద సంఖ్యలో బ్యాంకింగ్ రంగంలో ఉపాధి పొందారన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థ వెన్ను విరిచేలా గత ప్రభుత్వ హయాంలో బ్యాంకింగ్ కుంభకోణాలు జరిగాయన్నారు. కొంతమంది శక్తివంతమైన నాయకులు, కుటుంబాలకు ఇష్టమైన వారికి వేల కోట్ల రూపాయల రుణాలు ఇచ్చారన్నారు. ఆ రుణాలు ఎప్పటికీ తిరిగి చెల్లించబడవని అన్నారు. తమ ప్రభుత్వం, బ్యాంకుల నిర్వహణను బలోపేతం చేయడం, చిన్న బ్యాంకులను విలీనం చేయడం తదితర చర్యలు చేపట్టిందన్నారు. ముద్ర పథకం కింద పేదలు, అసంఘటిత రంగాలకు రుణాల ద్వారా సహాయం చేయడానికి, మహిళా స్వయం సహాయక బృందాలకు మద్దతు ఇవ్వడానికి బ్యాంకింగ్ రంగ ఉద్యోగులు కష్టపడి, ప్రజలకు సేవ చేయడంలో నిబద్ధతతో పని చేస్తున్నారని అన్నారు.

యెస్ బ్యాంక్ ఎన్ఐఐలో 8% వృద్ధి

న్యూఢిల్లీ : ప్రయివేటు రంగంలోని యెస్ బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) పెరిగడంతో ఆ బ్యాంక్ లాభాల్లోనూ వృద్ధి చోటు చేసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 10.3 శాతం వృద్ధితో రూ.343 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.311 కోట్ల లాభాలు ప్రకటించింది. క్రితం క్యూ1లో బ్యాంక్ మొత్తం ఆదాయం రూ.7,584 కోట్లకు చేరింది. గతేడాది ఇదే క్యూ1లో రూ.5,876 కోట్ల ఆదాయం చోటు చేసుకుంది. ఇదే సమయంలో బ్యాంక్ వడ్డీపై ఆదాయం రూ.5,135 కోట్లుగా ఉండగా.. గడిచిన క్యూ1లో 6,443 కోట్లుగా చోటు చేసుకుంది. నికర నిరర్థక ఆస్తులు 1 శాతానికి తగ్గాయి. 2022 ఇదే జూన్ త్రైమాసికంలో నికర ఎన్‌పిఎలు 4.2 శాతంగా ఉన్నాయి.

తెలంగాణలో ఉనికి బలోపేతంపై దృష్టి

- కామధేను ఉత్పత్తి సామర్థ్యం పెంపు..!

హైదరాబాద్ : తెలంగాణలో తమ మార్కెట్ వాటాను పెంచుకోవడంపై కామధేను దృష్టి సారించింది. ఇందుకోసం ఆ కంపెనీ తయారు చేసి విక్రయించే టిఎంటి బార్స్ ఉత్పత్తిని పెంచుకోవాలని నిర్దేశించుకున్నట్లు ఆ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. కంపెనీ తన ప్రీమియం బ్రాండ్ 'కామధేను ఎస్‌ఎక్స్‌టి' ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని యోచిస్తోన్నట్లు పేర్కొంది. తదుపరి తరం హైఎండ్ ఇంటర్‌లాక్ స్టీల్ టిఎంటి బార్ 3.0 లక్షల మెట్రిక్ టన్నుల ప్రీమియం బార్‌లను 3.6 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచుకోనున్నట్లు పేర్కొంది. అమ్మకాలను బలోపేతం చేసుకోవడానికి ఏడాదిలో మరో 100 మంది డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లను జోడించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కామధేను లిమిటెడ్ డైరెక్టర్ సునీల్ అగర్వాల్ తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 350 మంది డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారని పేర్కొన్నారు.

మిర్చి కోసం గోద్రెజ్ గ్రేసియాను ఉపయోగించడం కొనసాగిస్తామని వెల్లడించిన 74% రైతులు

నవతెలంగాణ-వరంగల్ : గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ ఈరోజు 74% ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రైతులు మిర్చి కోసం గోద్రెజ్ గ్రేసియాను వచ్చే సీజన్‌లో కూడా ఉపయోగించాలనే తమ ఆసక్తి ని వెల్లడించారు. మిరప పంట దిగుబడిని సగటున 30%-35% వరకు ప్రభావితం చేసే తెగుళ్లతో, గోద్రెజ్ గ్రేసియా పొలాల్లో ఆకు తినడం మరియు రసం పీల్చడం వంటి లార్వా, గొంగళి పురుగులు మరియు త్రిప్స్ (తామర పురుగు) వంటి చీడపీడల పై అద్భుతమైన నియంత్రణను ప్రదర్శిస్తుంది. 2022లో విడుదల చేసిన, గోద్రెజ్ గ్రేసియా అనేది జపాన్‌కు చెందిన నిసాన్ కెమికల్ కార్పొరేషన్ ద్వారా కనుగొనబడిన మరియు అభివృద్ధి చేయబడిన పేటెంట్ రసాయనం GAVL సహకారంతో భారతదేశంలో పరిచయం చేసింది.

సమస్యలు పరిష్కరించేవరకు వెనక్కి తగ్గం

గ్రామ పంచాయతీ కార్మికులు కొనసాగుతున్న సమ్మె

నవతెలంగాణ- విలేకరులు

తమ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని గ్రామ పంచాయతీ కార్మికులు స్పష్టం చేశారు. వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మల్టీపర్పస్ విధానాన్ని ఎత్తేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె రాష్ట్ర వ్యాప్తంగా శనివారం కూడా కొనసాగింది. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీకార్మికులు చేపట్టిన సమ్మెకు మాజీ ఎమ్మెల్యే, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడారు. గ్రామపంచాయతీ రాష్ట్ర స్థాయి జేఏసీ నాయకులతో కలిసి గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో జాయింట్ చర్చలు జరిపామన్నారు. త్వరలో సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి జీపీ వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారన్నారు. గరిడేపల్లి మండలంలో జీపీ కార్మికులు గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.

యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట కార్మికులు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. భువనగిరి మండల కేంద్రంలో రాస్తారోకో చేశారు. నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలంలో సమ్మెకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మద్దతు తెలిపి మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండల కేంద్రంలో చేపట్టిన సమ్మెకు సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపి మాట్లాడారు. కార్మిక సంఘాల జేఏసీ నాయకులను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చర్చలకు పిలిచినట్టే పిలిచి సీఎస్ అమెరికాకు వెళ్లారని, ఆమె వచ్చాక చర్చలు జరుపుతామని, సమ్మె మాత్రం విరమించాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తమతో చర్చలు



జరిగే వరకూ సమ్మె కొనసాగుతుందని తెలిపారు. ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట జీపీ కార్మికుల సమ్మెకు ఐకేపీ ఏపీఎం వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపారు. ముదిగొండలో నిరసన వ్యక్త చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాకలో జీపీ కార్మికులు బిక్షాటన చేసిన నిరసన తెలిపారు. అశ్వారావుపేటలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి రూ.5000 అందజేశారు. ఇల్లందులో ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు సంఘీభావం తెలిపారు.

నాలాల ఆక్రమణలపై కఠిన చర్యలు

- వర్షాల నేపథ్యంలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదు
- హుస్సేన్‌సాగర్‌ను పరిశీలించిన మంత్రి తలసాని
- జీహెచ్ఎంసీ మాన్సూన్ ఎమర్జెన్సీ, డీఆర్ఎఫ్ బృందాలకు అభినందన



నవతెలంగాణ-సిటీబ్యూరో

వర్షాలు తగ్గాక నాలాల ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకుంటామనిపశుసంవర్థక, మత్స్య, సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఐదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు హైదరాబాద్‌లో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదని చెప్పారు. నిండు కుండలా ఉన్న హుస్సేన్‌సాగర్‌ను శనివారం మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నగర వాసులకు వర్షాల నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండేందుకు 428 ఎమర్జెన్సీ బృందాలు 24 గంటలు పని చేస్తున్నాయన్నారు. జీహెచ్ఎంసీ, పోలీస్, డీఆర్ఎఫ్ మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలు సమన్వయంతో పని చేయడంతో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తలేదన్నారు. చిన్న చిన్న సమస్యలు ఎదురైనా తక్షణమే పరిష్కరిస్తున్నట్టు చెప్పారు. 24 గంటలపాటు పని చేసే విధంగా జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం, ఈవీడీఎం బుద్ధభవన్‌లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేశామన్నారు. వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఎప్పటికప్పుడూ సమీక్ష చేస్తున్నారన్నారు. కొన్ని ప్రాంతాల్లో నాలాపై అక్రమ నిర్మాణాలు ఉండటం మూలంగా ముంపు ఏర్పడిందని చెప్పారు. ఆ ప్రాంతంలో కూడా ఎలాంటి సమస్యలూ తలెత్తకుండా ఎమర్జెన్సీ బృందాలు డీఆర్ఎఫ్, పోలీస్ శాఖ అహర్నిశలూ కష్టపడ్డాయన్నారు. వారందరికీ అభినందనలు తెలిపారు. వర్షాలు తగ్గిన తర్వాత నాలాల ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రసూల్ పుర, మినిస్టర్ రోడ్, ముషీరాబాద్‌లో నిర్మించిన బ్రిడ్జిల వల్ల అనేక ప్రాంతాలు జలమయం కాలేదన్నారు. ఎస్ఎన్‌డిపి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని చెప్పారు. మరో రెండ్రోజులు వర్షాలు ఉన్నట్టు వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం హుస్సేన్‌సాగర్ కాలువ నీటి ఉధృతిని కవాడిగూడ (భాగ్య లక్ష్మి టెంపుల్) వద్ద, అశోక్ నగర్ వద్ద మంత్రి పరిశీలించారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, ఇంజినీర్ ఇన్ చీఫ్ జియా ఉద్దీన్, లేక్ సీఈ సురేష్ కుమార్, ఎస్ఈ ఆనంద్, జోనల్ కమిషనర్ రవి కిరణ్, డీసీ తిప్పర్తి యాదయ్యతో కలిసి హుసేన్‌సాగర్ ఎఫ్.టి.ఎల్ లెవెల్, విడుదల చేస్తున్న నీటిని హోటల్ మారియెట్ నుంచి మంత్రి తలసాని పరిశీలించారు.

పాముకాటుతో తండ్రీ కొడుకు మృతి



నవతెలంగాణ-రాజంపేట్

పాటుకాటు వేసిన వెంటనే ఆస్పత్రికి వెళ్లకుండా కట్టు కట్టుకుని వదిలేయడంతో తండ్రీకొడుకు మృతిచెందారు. ఈ విషాదకర ఘటన కామారెడ్డి జిల్లా రాజంపేట్ మండలంలోని షేర్‌శంకర్ తండాలో శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. ముద్రిచ రవి(40) వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. శుక్రవారం వ్యవసాయ పనులు చేసి వచ్చి రాత్రి భోజనం చేసి పడుకున్నారు. రాత్రి 11:30 సమయంలో రవికి పాము కాటు వేయడంతో మెలకువ వచ్చింది. పామును చంపేసి.. దేవుడు పేరు మీద కట్టు కట్టుకున్నాడు. ఆ తర్వాత వారి కొడుకు వినోద్(11) చాతిలో నొప్పిగా ఉందని తల్లిదండ్రులకు చెప్పాడు. కొద్దిసేపట్లోనే బాలుడు మృతిచెందాడు. తదనంతరం తనకు కండ్లు తిరుగుతున్నాయని రవి చెప్పడంతో వెంటనే అంబులెన్స్ ద్వారా కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలిం చారు. అప్పటికే పరిస్థితి విషమించి మృతిచెందాడు. పాము కాటు వేసినట్టు తెలియగానే.. ఆస్పత్రికి వెళ్తే ప్రాణాపాయం తప్పేదని స్థానికులు అన్నారు. రైతు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ రాజు తెలిపారు.

గ్రాండ్ కాన్వొకేషన్‌ను నిర్వహించిన ఐఎంటి హైదరాబాద్

నవతెలంగాణ-హైదరాబాద్ : ప్రీమియర్ బిజినెస్ స్కూల్, ఐఎంటి హైదరాబాద్ తమ క్యాంపస్‌లో 2021-2023 బ్యాచ్ కోసం స్నాతకోత్సవ (కాన్వొకేషన్) వేడుకను నిర్వహించటం ద్వారా మరో విద్యా సంవత్సరం విజయవంతంగా ముగించింది. ఐఎంటి హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్. కె. శ్రీహర్ష రెడ్డి నేతృత్వంలో ముఖ్య అతిథి డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ చైర్మన్ శ్రీ సతీష్ రెడ్డి సమక్షంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. డైరెక్టర్ మరియు ముఖ్య అతిథితో పాటు, కాన్వొకేషన్ లో గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ మరియు అధ్యాపకులు సైతం పాల్గొన్నారు. ముఖ్య అతిథి మరియు డైరెక్టర్ లు జ్యోతి ప్రకాశనం చేయటంతో వేడుక ప్రారంభమైంది. అనంతరం డైరెక్టర్ అధికారికంగా కాన్వొకేషన్‌ను ప్రారంభించినట్లు ప్రకటించారు.

'అన్‌లాక్', 'డౌన్‌లోడ్' బటన్‌లు కనిపించటం వెనుక రహస్యం తెలిసింది

నవతెలంగాణ-హైదరాబాద్ : దేశవ్యాప్తంగా చెత్త కుండీల్లో 'అన్‌లాక్, డౌన్‌లోడ్', 'సెర్చ్' అని లేబుల్‌తో ఉన్న జెయింట్ బటన్‌ల మిస్టరీ మరింత విస్తృతమవుతుండగా, స్మార్ట్ లాక్ స్క్రీన్ ప్లాట్‌ఫాం గ్లాన్స్ సోషల్ మీడియా ఛానెల్‌లలో పోస్ట్ చేసిన వీడియో ఎట్టకేలకు ఈ సస్పెన్స్ కు తెరదించింది. బుధవారం సోషల్ మీడియా ఛానెల్‌లలో పోస్ట్ చేసిన ఈ వీడియోలో, ఈ జెయింట్ సింబాలిక్ బటన్‌లను డంప్ చేస్తున్న వ్యక్తుల ఫోటోగ్రాఫ్‌లు మరియు వీడియోలను గ్లాన్స్ తన స్మార్ట్ లాక్ స్క్రీన్ కోసం చూపింది, స్మార్ట్ లాక్ స్క్రీన్ కోసం వినియోగదారులు తమ ఫోన్‌లను ' అన్‌లాక్' చేయడం, ' డౌన్‌లోడ్' చేయడం మరియు విభిన్న కంటెంట్‌ను యాక్సెస్ చేయడానికి అంతర్జాలం శోధించడం అవసరం లేదు. "మీ గ్లాన్స్ స్మార్ట్ లాక్ స్క్రీన్‌లో తాజా ట్రెండ్‌ల నుండి స్పోర్ట్స్ అప్‌డేట్‌ల వరకు, 500ం గేమ్‌ల నుండి ఫ్యాషన్ కోసం షాపింగ్ చేయడం వరకు మీరు ఇష్టపడే ప్రతిదాన్ని పొందండి. 'అన్‌లాక్', 'సెర్చ్ ' లేదా 'డౌన్‌లోడ్' చేయవలసిన అవసరం లేదు. చజస్ట్ గ్లాన్స్.ఈజ్ సింప్లీ స్మార్ట్ (చకేవలం గ్లాన్స్, ఇది చాలా స్మార్ట్ కాదా?) అని బెంగళూరుకు చెందిన యునికార్న్ స్టార్టప్ కంపెనీ వీడియోతో పాటు ట్విట్టర్ పోస్ట్‌లో పేర్కొంది.

కొత్త సెల్టోస్ ప్రీ-బుక్కింగ్స్ ఆరంభం

నవతెలంగాణ-హైదరాబాద్ : కియా, భారతదేశంలో సాధారణ ప్రజల ప్రీమియం ప్రముఖ కారు తయారీదారు, 14 జులై 2023 నుండి కొత్త సెల్టోస్ కోసం బుక్కింగ్స్ ఆరంభిస్తున్నట్లు ప్రకటించింది. కొత్త సెల్టోస్ భారతదేశంలో అత్యంతగా ఊహించబడిన ఎస్ యువీ, 4 జులై'23న విడుదలైంది. 'కే-కోడ్' ప్రోగ్రాం ద్వారా కియా అత్యధిక ప్రాధాన్యత గల బుక్కింగ్స్ ను కూడా ప్రకటించింది. ఇది కే-కోడ్ తో చేసిన అన్ని బుక్కింగ్స్ కి తక్కువ సమయంలోనే డెలివరీ అందచేయడాన్ని నిర్ధారిస్తుంది. కియా ఇండియా వెబ్ సైట్ నుండి ఇప్పటికే ఉన్న సెల్టోస్ యజమానులు కే-కోడ్ తయారు చేయవచ్చు మరియు మై కియాయాప్ నుండి తమ సెల్టోస్ అప్ గ్రేడ్ చేయవచ్చు లేదా తమ కే-కోడ్ ను ఇతర కాబోయే కస్టమర్స్ కు బహుమతిగా ఇవ్వవచ్చు. ముఖ్యంగా, ప్రత్యేకమైన కే-కోడ్ కియా ఇండియా వెబ్ సైట్ www.kia.com/in ద్వారా చేసిన బుక్కింగ్స్ కి మాత్రమే వర్తిస్తుంది కేవలం 14 జులై నాడు మాత్రమే వర్తిస్తుంది. దేశంలోని అధీకృత కియా డీలర్ షిప్స్ లో 14 జులై' 23 ఉదయం 12కి ఆరంభమయ్యే కొత్త సెల్టోస్ కోసం బుక్కింగ్స్ ను చేయవచ్చు.

ప్రధాని వ్యాఖ్యలపై రాజస్థాన్ సీఎం గరంగరం

జైపూర్ : మణిపూర్‌లో మాత్రమే కాదు.. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోనూ శాంతిభద్రతలు ఘోరంగా దెబ్బతింటున్నాయని గురువారం పార్లమెంటు సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై రాజస్థాన్ సీఎం అశోక్‌గెహ్లాట్ మోడీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం జైపూర్‌లో అశోక్‌గెహ్లాట్ తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 'మొట్టమొదటిసారిగా నేను చెప్పదలచుకున్నది.. ఎన్నికల కోసం కర్నాటక, రాజస్థాన్ తదితర ప్రాంతాల్లో ప్రధాని మోడీ పర్యటించడం చూశాను. కానీ మణిపూర్‌లో పర్యటించడం చూడలేదు. మణిపూర్‌లో ఉన్నది ఆయన ప్రభుత్వమే. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్నట్లయితే ఆయన ఏం మాట్లాడతారో ఒక్కసారి ఊహించుకోండి. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌ల సీఎంలు తమ రాష్ట్రంలో శాంతి భద్రతలు పరిస్థితి చూసుకోవాలని ప్రధాని నరేంద్రమోడీ గురువారం చెప్పిన తీరు రాజస్థాన్ ప్రజల మనోభావాలను దెబ్బతీసింది.' అని ఆయన అన్నారు. ఈసందర్భంగా ప్రధాని మోడీ మణిపూర్‌లో పర్యటించలేకపోతే ఆ రాష్ట్ర పరిస్థితిని సమీక్షించి సమావేశం ఏర్పాటు చేసి ఉండాల్సిందని గెహ్లాట్ సూచించారు.

ప్రభుత్వంపై విమర్శలు.. రాజస్థాన్‌లో మంత్రిపై వేటు

సొంత ప్రభుత్వంపైనే విమర్శలు చేసిన మంత్రికి రాజస్థాన్ సర్కారు షాక్ ఇచ్చింది. పదవి నుంచి తప్పిస్తూ శనివారం ఆదేశాలు జారీ చేసింది. దీంతో మంత్రిగా పలు శాఖల బాధ్యతలు చూస్తున్న రాజేంద్ర గుధా తన పదవిని కోల్పోయారు.

ఊరేగింపు సందర్భంగా ఉమ్మి వేశారని..!

ఉజ్జయినిలో ముగ్గురు ముస్లిం యువకుల అరెస్టు...వారి ఇండ్లు కూల్చివేత

ఉజ్జయిని : 'మహాకాల్ కీ సవారీ' ఊరేగింపు వెళుతుండగా ఉమ్మి వేసినట్లు ఆరోపించి ముగ్గురు ముస్లిం యువకులను అరెస్టు చేసిన సంఘటన మధ్య ప్రదేశ్‌లోని ఉజ్జయిని నగరంలో జరిగింది. అనంతరం ఆ ముగ్గురి ఇళ్లను ధ్వంసం చేసి కూల్చివేశారు. ఇందుకు సంబంధించి జులై 17న ఉజ్జయిని నగరంలోని ఛాత్రి చౌక్ ఏరియాలో తీసిన రెండు వేర్వేరు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఆ ముస్లిం యువకుల అరెస్టుకు దారి తీశాయి. ఊరేగింపులో పాల్గొన్న యువకులే ఈ వీడియోలు తీశారు. నిందితుల్లో ఇద్దరు మైనర్లు కాగా, మూడో వ్యక్తికి 18ఏళ్లు. ఆ వ్యక్తుల ఇళ్ల కూల్చివేత సందర్భంగా డ్రమ్ములు, డిజె మ్యూజిక్‌లతో హోరెత్తించారు. 'బుల్డోజర్ న్యాయం' పేరుతో జరుగుతున్న సంఘటనల జాబితాలో ఇదొక కొత్త చేరిక. ఆ ముగ్గురు గుర్తు తెలియని నిందితులపై ఐపిసిలోని వివిధ విభాగాల కింద ఖరకువా పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. మత భావాలను దెబ్బతీసేందుకు ఉద్దేశ్యపూర్వకంగా చర్యలు చేపట్టడం, ఆరాధనా స్థలంలో నేరాలు, మత పరమైన సమావేశాలను కల్లోలపరచడం వంటి అభియోగాలను మోపారు. ఇండోర్ వాసి మసూమ్ జైస్వాల్ తన ఫోన్‌లో ఈ మొత్తం సంఘటనను రికార్డు చేశాడని ఫిర్యాదీదారుడు సావన్ లాట్ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నాడు. వారిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. నిందితుల్లో ఇద్దరి అంకుల్ అయిన అక్బర్ హుస్సేన్‌తో ది వైర్ మాట్లాడింది. కూల్చివేసిన ఆ ఇంట్లోనే వీరి కుటుంబం కూడా నివసిస్తోంది. తమ పిల్లలు ఉమ్మి వేశారని అనడాన్ని ఆయన తోసిపుచ్చారు. ప్రతి ఏటా ఊరేగింపులు జరుగుతాయని, వాటిని తాము ఆనందంగా స్వాగతిస్తామని చెప్పారు. అసలు ఊరేగింపుపై ఉమ్మి వేస్తున్నట్టు వీడియోలో స్పష్టంగా కనిపించడం లేదని చెప్పారు. పిల్లలు చాలా చిన్నవారని, వారికేమీ తెలియదని అన్నారు. ఊరేగింపు సందర్భంగా అన్ని దుకాణాలను మూసివేయాలని అధికారులు ఆదేశించారని, తాము లోపల విశ్రాంతి తీసుకుంటుండగా పిల్లలు పక్క భవనంపై టెర్రస్‌మీద ఆడుకుంటున్నారని చెప్పారు. ఊరేగింపులోని కొంతమంది పోలీసు స్టేషన్ వద్ద నిరసన చేయడం చూశామని కానీ అవేమీ పట్టించుకోకుండా ఊరేగింపు అయిన తర్వాత సాధారణంగానే తమ దుకాణాలు తెరిచామని చెప్పారు. తమ ఇంటికి దగ్గర్లోనే పోలీసు స్టేషన్ వుందని, అక్కడి వారంతా తెలుసునని, అక్కడ నినాదాలు, నిరసనలు జరగడం కూడా సాధారణమేనని చెప్పారు. అయితే తమ పిల్లలను పోలీసు అధికారి పిలిచారని చెప్పగానే ఏదో చిన్నగా మందలించి పంపేస్తారనే భావనతో వెనక ఎవరూ లేకుండానే పిల్లలను స్టేషన్‌కు పంపామని హుస్సేన్ చెప్పారు. అయితే పోలీసు స్టేషన్‌లో పరిస్థితి భయంకరంగా వుందన్నారు. తమ పిల్లలను కస్టడీలోకి తీసుకున్నారని తెలియగానే దుకాణాలు మూసివేసి వెళ్లామని చెప్పారు. వారికి బెయిల్ కూడా ఇవ్వలేదన్నారు. ఘటన జరిగిన రెండు రోజుల తర్వాత 19న హుస్సేన్ ఇంటిని జిల్లా పాలనా యంత్రాంగం కూల్చివేసింది. ఆ ఇల్లు అక్రమ నిర్మాణమని అందుకే కూల్చివేస్తున్నామని 18న నోటీసు ఇచ్చారు. ఆ నోటీసులో 'అక్రమ నిర్మాణం' అని రాసిన చోట 'ప్రమాదకరమైన భవనం' అని మార్చారు. కేవలం అరగంట వ్యవధి ఇచ్చి కూల్చివేశారని, ఇంట్లో సామాను తీసుకోవడానికి ఆ సమయం సరిపోతుందా అని ఆయన ప్రశ్నించారు. అయినా తమదిచట్టబద్ధంగానే కట్టిన ఇల్లంటూ అన్ని అవసరమైన పత్రాలు, అనుమతులు చూపించామన్నారు.

మహారాష్ట్రలో వర్షాలు, వరదలకు 72 మంది మృతి..

ముంబయి: మహారాష్ట్రలో కొన్ని రోజులుగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ తరుణంలో జనజీవనానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఇప్పటివరకు 72 మంది మరణించారు. భారత వాతావరణ శాఖ జూలై 21న థానే, రాయ్‌గఢ్, పూణే, పాల్ఘర్‌లకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. ముంబై, రత్నగిరికి కూడా అధికారులు 'ఆరెంజ్' అలర్ట్ ప్రకటించారు. కొల్హాపూర్ జిల్లాకు కూడా రాబోయే 5 రోజుల పాటు ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. థానే, పాల్ఘర్, రాయ్‌ఘడ్, రత్నగిరి, కొల్హాపూర్, సాంగ్లీలలో కుండపోత వర్షాలను ఎదుర్కోవడానికి యన్ డీ ఆర్ ఎఫ్ బందాలు ఇప్పటికే మోహరించాయి.

రాయ్‌గఢ్‌లో ఇంకా దొరకని 86 మంది ఆచూకీ

మహారాష్ట్ర రాజధాని ముంబయిని భారీ వర్షాలు ముంచెత్తాయి. శుక్రవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి నగరంలోని అనేక లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కొన్ని చోట్ల రహదారులు నదులను తలపించాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అటు రాయ్‌గఢ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య 22కు చేరింది. ఇంకా 86 మంది ఆచూకీ తెలియరాలేదు. వారి కోసం ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

వ్యవస్థీకృత నేరాల నిరోధంపై దృష్టిని కేంద్రీకరించండి

- అన్ని జిల్లాల ఎస్పీలు, సీపీలకు డీజీపీ ఆదేశాలు
- పోలీసున్నతాధికారులతో అర్ధ సంవత్సర క్రైమ్ రివ్యూను నిర్వహించిన అంజనీకుమార్



నవతెలంగాణ- ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో పెరుగుతున్న వ్యవస్థీకృత నేరాల నిరోధంపై ప్రధానంగా దృష్టిని సారించాలని అన్ని జిల్లాల ఎస్పీలు, నగర పోలీసు కమిషనర్లను రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్ ఆదేశించారు. రాష్ట్రంలో ఈ అర్ధ సంవత్సరంలో చోటు చేసుకున్న నేరాలపై ఆయన పోలీసున్నతాధికారులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతేడాదితో పోలిస్తే ఈ అర్ధ సంవత్సరం రాష్ట్రంలో నేరాల సంఖ్య కొంతమేరకు తగ్గిందని అన్నారు. అయితే, సైబర్ నేరాలతో పాటు ఇతర వ్యవస్థీకృత నేరాల నిరోధం పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ చూపించాల్సినవసరం ఉన్నదని ఆయన తెలిపారు. ముఖ్యంగా, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నమోదు చేసిన కేసుల దర్యాప్తును సాగించాలని ఆయన సూచించారు. నమోదైన కేసులలో నిందితులకు కోర్టులలో కచ్చితంగా శిక్షలు పడేలా చేసినపుడే దర్యాప్తు సాకారమైనట్టుగా భావించాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో గతేడాది 55 కేసులలో నేరస్థులకు యావజ్జీవ శిక్షలు పడేలా చూశామనీ, ఈ ఏడాది ఇప్పటి వరకు 85 మంది నేరస్థులకు యావజ్జీవ శిక్షలు పడేలా దర్యాప్తులు సాగటం మంచి ఫలితాన్ని చేకూర్చినట్టయిందన్నారు. కేసుల దర్యాప్తులలో అవసరమైన సహాయ, సహకారాలందించటానికి ఇన్వెస్టిగేషన్, ప్రాసిక్యూషన్ సలహా బృందాన్ని రాష్ట్ర స్థాయిలో నియమించటం జరిగిందనీ, దాని సహకారాన్ని తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. రాష్ట్ర మహిళా భద్రతా విభాగం అదనపు డీజీ షికా గోయెల్ మాట్లాడుతూ.. ఈ జనవరి నెలలోనే ఆపరేషన్ ముస్కాన్ ద్వారా తప్పిపోయిన 1700 మంది పిల్లలను గుర్తించటం జరిగిందనీ, ఇందులో పిల్లలకు సంబంధించి నేరాలకు పాల్పడ్డవారిపై 310 ఎఫ్ఐఆర్‌లను కూడా దాఖలు చేయటం జరిగిందన్నారు. ఈ సమావేశంలో సీఐడీ అదనపు డీజీ మహేశ్ భగవత్, సీనియర్ అధికారులు సంజయ్ కుమార్ జైన్, ఐజీ షానావాజ్ ఖాసీం, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.